RNI.No.TELTEL/2013/52694

Estd.: 2000

www.voodayam.com /voodayam /Voodayam




# వుదయం




Simultaneously published from Adilabad, Hyderabad, Khammam, Karimnagar,Guntur & Warangal

సంపుటి : 13 | సంచిక : 14 | ఆదిలాబాద్ | శనివారం, మే 17, 2025 | VOODAYAM Telugu Daily | వెల : రూ. 3.00 | పేజీలు : 12

# డిమాండ్‌కు అనుగుణంగా విద్యుత్‌ను సరఫరా చేయండి

- పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా ప్రణాళికలుండాలి
- పునరుత్పాదక విద్యుత్‌పై దృష్టి కేంద్రీకరించండి
- ఉన్నతస్థాయి సమీక్షలో సీఎం రేవంత్ ఆదేశాలు



హైదరాబాద్ : గతంలో ఎన్నడూ లేనంతగా రాష్ట్రంలో విద్యుత్తు డిమాండ్ పెరిగిందని, రాబోయే భవిష్యత్తు అంచనాలు, అవసరాలకు తగినట్లుగా విద్యుత్తు సరఫరా చేసేందుకు సిద్ధంగా ఉండాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. మునుపెన్నడూ లేని విధంగా రాష్ట్రానికి వెల్లువెత్తిన పెట్టుబడులు, రాబోయే రోజుల్లో తెలంగాణలో జరగబోయే పారిశ్రామిక అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని భవిష్యత్తు ప్రణాళిక తయారు చేసుకోవాలని దిశా నిర్దేశం చేశారు. పరిశ్రమలతో పాటు గ్లోబల్ కెపాబులిటీ సెంటర్లు, డేటా సెంటర్లు, మాస్ ట్రాన్స్‌పోర్టేషన్ (మెట్రో, ఎలక్ట్రికల్ వెహికిల్స్) దృష్టిలో ఉంచుకొని పునరుత్పాదక విద్యుత్‌పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని సూచించారు. భవిష్యత్తు విద్యుత్ అవసరాలను ముందస్తుగా అంచనా వేసి రోడ్ మ్యాప్ సిద్ధం చేసుకోవాలని అధికారులకు సూచించారు. రాష్ట్రంలో ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులు, ప్రతిష్టాత్మక ప్రాజెక్టుల వల్ల వచ్చే మూడేండ్లలో విద్యుత్ డిమాండ్ పెరుగుతుందని ముఖ్యమంత్రి అధికారులను అప్రమత్తం చేశారు. భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా మూడేండ్ల విద్యుత్తు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని ముఖ్యమంత్రి దిశా నిర్దేశం చేశారు. గత ఏడాదితో పోలిస్తే విద్యుత్ డిమాండ్ 9.8శాతం పెరిగింది. గతంలో ఎన్నడూ లేని విధంగా రికార్డు స్థాయిలో ఈ సంవత్సరం విద్యుత్ డిమాండ్ పెరిగింది. ఇది ఒక గొప్ప విజయం. అయినప్పటికీ అంతరాయం లేకుండా నాణ్యమైన విద్యుత్‌ను అందించడంలో రాష్ట్ర ప్రభుత్వం ఆదర్శంగా నిలిచిందని అన్నారు. ఈ ఏడాది అత్యధికంగా 17,162 మెగావాట్లకు విద్యుత్ డిమాండ్ చేరుకుంది. 2025 26 లో 18,138 మెగావాట్లు, 2034.35 నాటికి 31,808 మెగావాట్లకు విద్యుత్ డిమాండ్ పెరుగుతుందని భవిష్యత్తు అవసరాలు, అంచనాలను అధికారులు ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి నివేదించారు. జూబ్లీహిల్స్ లోని సీఎం నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, ఇంధన శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియా, సీఎంవో ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, ట్రాన్స్కో సీఎండీ కృష్ణ భాస్కర్, ఎస్పీడీసీఎల్ సీఎండీ ముషారఫ్ అలీ, టీజీ రెడ్కో ఎండీ అనిల ఈ సమావేశంలో పాల్గొన్నారు. పెరుగుతున్నవిద్యుత్తు అంచనాలకు సరిపడేలా విద్యుత్తు ఉత్పత్తిని పెంచుకోవాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. ప్రధానంగా క్లీన్ ఎనర్జీ, పంప్డ్ స్టోరేజ్ పైన దృష్టి సారించాలని అన్నారు. ఫ్లోటింగ్ సోలార్ విద్యుత్ ఉత్పత్తికి ఉన్న అన్ని అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని, కొత్తగా అమల్లోకి తెచ్చిన క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీపైన దృష్టి సారించాలని చెప్పారు. విద్యుత్ ఉత్పత్తి లో ప్రఖ్యాతిగాంచిన ప్రపంచ దిగ్గజ సంస్థలకు అవకాశం ఇవ్వాలని అన్నారు. రాష్ట్రంలో నిర్మించే నీటిపారుదల ప్రాజెక్టుల విద్యుత్ అవసరాలను దృష్టి లో ఉంచుకోవాలని, మెట్రో విస్తరణ, రైల్వే లైన్లు, ఇతర మాస్ ట్రాన్స్ పోర్ట్ ల విద్యుత్ అవసరాలను పరిగణనలోకి తీసుకోవాలని చెప్పారు. గ్రేటర్ హైదరాబాద్ తో పాటు ఇతర కార్పొరేషన్ల విద్యుత్ అవసరాల ను పరిగణనలోకి తీసుకోవాలని, కొత్తగా ఏర్పాటు చేయబోయే డేటా సెంటర్లు, పారిశ్రామిక వాడలకు కావాల్సిన విద్యుత్ అవసరాలను దృష్టి లో ఉంచుకోవాలని చెప్పారు.

గ్లోబల్ కెపాబులిటీ సెంటర్ల హబ్?గా హైదరాబాద్ దేశంలో అందరి దృష్టిని ఆకర్షిస్తోందని అన్నారు. భవిష్యత్తు లో డేటా సెంటర్ల హబ్ గా మారబోతుందని, హైదరాబాద్ లో డేటా సిటీ ఏర్పాటు చేయబోతున్నామని ముఖ్యమంత్రి అన్నారు. అవుటర్ రింగ్ రోడ్డు నుంచి రీజనల్ రింగ్ రోడ్డు వరకు రేడియల్ రోడ్లు, శాటిలైట్ టౌన్ షిప్ లకు కావాల్సిన విద్యుత్ అవసరాలపైన హెచ్ఎండీఏ తో సమన్వయం చేసుకోవాలని విద్యుత్తు శాఖ అధికారులకు సూచించారు. క్షేత్రస్థాయిలో విద్యుత్ డిమాండ్ కు అనుగుణంగా సబ్ స్టేషన్లను అప్ గ్రేడ్ చేసుకోవాలి. విద్యుత్ లైన్ల ఆధునీకరణ పైన దృష్టి సారించాలని.. ఫ్యూచర్ సిటీ లో పూర్తి భూగర్భ విద్యుత్ లైన్లు ఏర్పాటు చేయాలని చెప్పారు. ఫ్యూచర్ సిటీలో విద్యుత్ టవర్లు, పోల్స్, లైన్స్ బహిరంగంగా కనిపించడానికి వీల్లేదని, హై టెన్షన్ లైన్ల ను కూడా అక్కడి నుంచి తరలించాల్సి ఉంటుందని గుర్తు చేశారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో స్మార్ట్ పోల్స్ ను ప్రయోగాత్మకంగా ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. సెక్రెటేరియట్, నక్లెస్ రోడ్, కేబీఆర్ పార్కు వంటి ప్రాంతాల్లో ముందుగా ప్రయత్నించాలన్నారు. 160 కిలో మీటర్ల అవుటర్ రింగ్ రోడ్ పొడవునా సోలార్ విద్యుత్ వినియోగించుకునే ప్రణాళిక ఉండాలని, జీహెచ్ఎంసీ పరిధిలోని ఫుట్ పాత్ లు, నాలా ల్లో సోలార్ విద్యుత్ ఉత్పత్తికి ఉన్న అవకాశాలను పరిశీలించాలన్నారు.

# ధరణి వల్ల రైతులు నిద్రలేని రాత్రులు గడిపారు



- భూ భారతి ట్రిబ్యునల్ ఏర్పాటు చేస్తాం
- పట్టాదారు పాసు పుస్తకంలో భూకమతాల మ్యాపుల ముద్రణ
- నిర్మల్ , ఆసిఫాబాద్ జిల్లాల భూభారతి సదస్సుల్లో
- రాష్ట్ర రెవెన్యూ హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

హైదరాబాద్ / నిర్మల్ / ఆసిఫాబాద్ :- ధరణి పోర్టల్ వల్ల రైతులు నిద్రలేని రాత్రులు గడిపారని, గత ప్రభుత్వం చేసిన నిర్వాకం వల్ల తొందరపాటు వల్ల వారి ప్రమేయం లేకుండానే రైతులు శిక్షను అనుభవించారని రాష్ట్ర రెవెన్యూ హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. శుక్రవారం నాడు నిర్మల్ ఆసిఫాబాద్ జిల్లాల్లో గిరిజన సంక్షేమ శాఖ మంత్రి శ్రీమతి సీతక్క తో కలిసి భూభారతి అవగాహన సదస్సుల్లో మంత్రి గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి గారు మాట్లాడుతూ భూభారతి చట్టం అమలులో భాగంగా ట్రిబ్యునల్స్ ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. భూభారతి నాలుగు పైలట్ మండలాల్లో 13వేల దరఖాస్తులు వచ్చాయని వీలైనంతవరకూ ఈనెల 30వ తేదీలోగా పరిష్కరించవలసిన ప్రతి సమస్యను పరిష్కరిస్తామని వెల్లడించారు. తహసిల్దార్, ఆర్డీఓ, అదనపు కలెక్టర్, కలెక్టర్, సీసీఎల్ఏ, ఆపై ట్రిబ్యునల్ స్థాయిలలో అప్పీల్ వ్యవస్థను ఈ చట్టం అనుసరించి రూపొందించినట్లు తెలిపారు. ప్రజలకు రెవెన్యూశాఖ సేవలు సులభంగా, పారదర్శకంగా అందుబాటులోకి తేవడమే లక్ష్యంగా ప్రభుత్వం కార్యాచరణను అమలు చేస్తుందని పేర్కొన్నారు. భూభారతి కార్యక్రమం ద్వారా భూ సంబంధిత సమస్యల పరిష్కారం వేగవంతంగా జరగడమే కాకుండా, రైతులకు నమ్మకమైన భూ సమాచారం అందుతోందని మంత్రి తెలిపారు. వాస్తవిక డేటాతో భూ పత్రాలను సమర్పించడం వల్ల భవిష్యత్తులో హక్కులపై ఆందోళనలు తలెత్తవని స్పష్టం చేశారు. ఉద్దేశ్యపూర్వకంగా భూ సమస్యలను అ పరిష్కృతంగా ఉంచుతే సంబంధిత అధికారులపై చర్యలు ఉంటాయన్నారు. భూ యజమానుల భూ కమతాలకు మ్యాపులను పట్టాదారు పాసుపుస్తకంలో ముద్రించి ఇస్తామని తెలిపారు. ఆరువేల మంది లైసెన్సు కలిగి ఉన్న సర్వేయర్లను అధికారికంగా నియమిస్తున్నామని చెప్పారు. దీంతో భూముల హద్దుల గుర్తింపు ప్రక్రియ సులభతరం అవుతుందని అన్నారు. అలాగే త్వరలోనే గ్రామ రెవెన్యూ అధికారులను నియమిస్తున్నామని అన్నారు. భూములు ఉన్న ప్రతి ఒక్కరికి భూ భారతి చట్టం ద్వారా రక్షణ ఏర్పడుతుందని అన్నారు. పట్టా లేని భూములను సాగు చేసుకుంటున్న అర్హులైన పోడు భూముల రైతులకు పట్టాలు అందజేస్తామని అన్నారు. ఈ సమావేశాల్లో సిసిఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్ తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇండ్లపై ఆందోళన వద్దు

అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు అందిస్తామని అన్నారు. తొలి విడతలో ఇండ్లు రానివారు ఆందోళన చెందవద్దని అన్నారు. మొదటి విడతగా ప్రతీ నియోజకవర్గానికి 3500 చొప్పున ఇందిరమ్మ ఇళ్లు కేటాయించామని, మరో నాలుగు విడతల్లో కూడా ఇందిరమ్మ ఇండ్లను అందిస్తామని మంత్రి పొంగులేటి అన్నారు.

# ఏఐజీలో సుందరీమణులు...



మిస్ వరల్డ్ ం2025 పోటీల్లో పాల్గొనేందుకు హైదరాబాద్‌కు విచ్చేసిన వివిధ దేశాల సుందరీమణులు తమ పర్యటనలో భాగంగా శుక్రవారం గచ్చిబౌలిలోని ఏషియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ గ్యాస్ట్రో ఎంట్రాలజీ (ఏఐజీ)ని సందర్శించారు. అక్కడ చికిత్స పొందుతున్న చిన్నారులను పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, పిల్లలకు బహుమతులు అందజేశారు.



# కలిసి పని చేస్తే.. మంచి ఫలితాలు వస్తాయి.



## ఉన్నతంగా ఆలోచించాలి. పని తీరు స్పీడ్ పెంచాలి..

ఎక్సైజ్, డ్రగ్ డిపార్టుమెంట్ శాఖలతో సమన్వయ సమావేశంలో డీసీపి, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్ట షానవాజ్ ఖాసీండ్రగ్ కంట్రోల్, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖలు కలిసి పని చేస్తే మంచి ఫలితాలు వస్తాయని, సమాచారాన్ని సమన్వయంతో పాలు పంచు కుంటే ఊహించిని రీతిలో ప్రగతి కనబడుతుందని డ్రగ్ కంట్రోల్, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డైరెక్టర్ ఆఫ్ ఎన్ఫోర్స్మెంట్ షానవాజ్ ఖాసీం అన్నారు. ఎక్సైజ్, డ్రగ్స్ కంట్రోల్ అధికారుల సమన్వయ సమావేశం అబ్కారీ భవన్‌లో శుక్రవారం జరిగింది. ఈ సమావేశంలో రెండు శాఖల అధికారులు పాల్గొన్నారు. ప్రాణహాని, మత్తు కలిగించే నిషేది మందుల వినియోగం, డ్రగ్స్, గంజాయి, ఇతర రకాల డ్రగ్స్ వినియోగంతో యువత ఎంతో నష్టపోతున్నారని ఈ విషయంలో ఏ శాఖ పనులు వారు చేసుకుంటే కొన్నిమార్లు రెండు శాఖలు కలిసి యువతను మత్తు లోకి దింపుతున్న వాటి పై ప్రత్యేక దాడులు నిర్వహించడంతో పాటు సమాచారాన్ని పంచుకుంటే బాగుంటుందాని, ఈ మేరకు ఈ సమావేశాన్ని నిర్వహించమని డైరెక్టర్ అభిప్రాయపడ్డారు. ప్రధానంగా రెండు శాఖలు కలిసి పని చేయడానికి ఉన్నఅవకాశాలు ఏమిటి అనే అంశంపై చర్చించు కోవాలని, కలిసి దాడులు చేయడానికి ప్రాంతాలను గుర్తించి ముందుకు సాగాలన్నారు. రెండు విభాగాల్లో సమాచార వ్యవస్థను వృద్ధి చేసుకోవడానికి నలుగురితో కూడిన కామన్ ఇంటిలీజెన్సన్ టీమ్‌ను ఏర్పాటు చేసకోవాలని. ఇండస్ట్రీయల్, ఫోరెన్సి ల్యాబ్‌లు, జాయింట్ ట్రెయినింగ్, రైడ్స్, వాట్సాప్ గ్రూప్, ఇంటర్‌నేట్‌లో జరుగుతున్న డ్రగ్, డ్రగ్స్ వ్యాపారాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ఈ కార్య చరణకు ఒక రూట్‌మ్యాప్‌ను బుక్ లేట్ రూపంలో తీసుక రావాలన్నారు. ఈ సమన్వయ సమావేశంలో ఎక్సైజ్ శాఖ జాయింట్ డైరెక్టర్ సయ్యద్ యాసిన్ ఖురేషి, డ్రగ్ కంట్రోల్ జాయింట్ డైరెక్టర్ రామ్‌ధన్, డిప్యూటి కమిషనర్లు కేఏబీ శాస్త్రీ, పి.దశరథ్, అడిషనల్ ఎప్పీ భాస్కర్, అసిసెంట్ డైరెక్టర్ డి.సరిత , అసిస్టెంట్ కమిషనర్ ప్రణవీ, ఎస్ టి ఎఫ్ టీమ్ లీడర్లు అంజి రెడ్డి, ప్రదీప్‌రావు, తుల శ్రీనివాసరావు,

తిరుపతి యాదవ్, డ్రగ్ఇన్‌స్పెక్టర్లు లక్ష్మీనారాయణ, చైతన్య, గోవింద్ సింగ్, అనిల్‌రెడ్డిలు పాల్గొన్నారు.

# చర్లపల్లి విశాఖపట్నం మధ్య రెండు ప్రత్యేక రైళ్ళు

హైదరాబాద్ మే 16 : వేసవి రద్దీని దృష్టిలో పెట్టుకుని దక్షిణ మధ్య రైల్వే ప్రత్యేక రైళ్లను నడుపుతుంది. చర్లపల్లి విశాఖపట్నం మధ్య రెండు ప్రత్యేక రైళ్లను నడపనున్నట్లు రైల్వే అధికారులు ప్రకటించారు. మే 17న మధ్యాహ్నం 2 గంటలకు చర్లపల్లి నుంచి విశాఖపట్నంకు(07441) రైలు బయల్దేరనుంది. మే 18న రాత్రి 11 గంటలకు విశాఖపట్నం నుంచి చర్లపల్లికి(07442) రైలు బయల్దేరనుంది. ఈ ప్రత్యేక రైళ్లలో 3ఏసీ, 3ఏసీ(ఎకానమీ) క్లాస్ కోచ్‌లు అందుబాటులో ఉండనున్నట్లు తెలిపారు.

# మళ్లీ కోరలు చాస్తోన్న కరోనా మహమ్మారి

## ఆయా దేశాల్లో అప్రమత్త మైన ఆరోగ్య శాఖ అధికారులు

## హాంకాంగ, సింగపూర్ దేశాల్లో గణనీయంగా పెరుగుతున్న కేసులు

న్యూ డిల్లీ మే 16 : ఐదేళ్ల క్రితం ప్రపంచాన్ని గడగడలాడించిన కరోనా మహమ్మారి ఇప్పుడు మళ్లీ కోరలు చాస్తోంది. ఆసియాలోని రెండు దేశాల్లో భారీగా కొవిడ్ కొత్త కేసులు నమోదవుతున్నాయి. దీంతో ఆయా దేశాల్లో ఆరోగ్య శాఖ అధికారులు హై అలర్ట్ అయ్యారు. ఆసియా దేశాల్లో కరోనా కేసుల్లో భారీ పెరుగుదల నమోదైనట్లు అక్కడి అధికారులు తెలిపారు. ముఖ్యంగా అధిక జనసాంద్రత కలిగిన హాంకాంగ్ , సింగపూర్ దేశాల్లో కేసులు గణనీయంగా పెరుగుతున్నట్లు వెల్లడించారు. హాంకాంగ్‌లో వైరస్ వ్యాప్తి అధికంగా ఉందని స్థానిక అధికారి ఒకరు హెచ్చరించారు. ఇటీవల శాంపిల్స్‌లో అనేకం పాజిటివ్‌గా తేలాయని తెలిపారు. ఈ ఏడాది ఈ స్థాయిలో కరోనా పాజిటివ్‌గా తేలడం ఇదే తొలిసారని అన్నారు. మే 3తో ముగిసిన వారంలో 31 కొవిడ్ మరణాలు నమోదైనట్లు చెప్పారు. ఈ ఏడాది ఇదే గరిష్ఠ సంఖ్య అని కూడా తెలిపారు. రెండేళ్ల నాటి కొవిడ్ ఇన్ఫెక్షన్ దశతో పోలిస్తే కేసుల సంఖ్య తక్కువగానే ఉన్నప్పటికీ పరీక్షల్లో వైరల్ లోడ్ పెరుగుతున్నట్లు అధికారులు గుర్తించారు. అటు సింగపూర్ కూడా కొవిడ్ కేసుల పెరుగుదలతో అలర్ట్ అయింది. దాదాపు ఏడాది తర్వాత ఈ నెలలో కొవిడ్ కేసుల సంఖ్యపై సింగపూర్ ఆరోగ్య మంత్రిత్వ శాఖ.. నివేదికను విడుదల చేసింది. మే 3వ తేదీ నాటికి అంచనా వేసిన కేసుల సంఖ్య కంటే 28 శాతం పెరిగి పాజిటివ్ కేసుల సంఖ్య 14,200కు చేరుకున్నట్లు తెలుస్తోంది. నిత్యం ఆస్పత్రిలో చేరే వారి సంఖ్య కూడా దాదాపు 30 శాతం పెరిగినట్లు సమాచారం.

# భారత రక్షణ దళాల పరాక్రమానికి సంఘీభావాన్ని తెలిపిన దక్షిణ మధ్య రైల్వే

దక్షిణ మధ్య రైల్వే సివిల్ డిఫెన్స్ నేతృత్వంలో శుక్రవారం 'ఆపరేషన్ సిందూర్' విజయానికి గుర్తుగా, సికింద్రాబాద్‌లోని దక్షిణ మధ్య రైల్వే (ఎస్.సి.ఆర్.) ప్రధాన కార్యాలయం రైల్ నిలయం నుండి సంగీత్ జంక్షన్ వరకు మరియు తిరిగి రైల్ నిలయం వరకు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడమైనది. దక్షిణ మధ్య రైల్వే సివిల్ డిఫెన్స్ కంట్రోలర్ &% డిప్యూటీ జనరల్ మేనేజర్ (జి) శ్రీ ఉదయనాథ్ కోట్ల బీ భారత్ స్కౌట్స్ & గైడ్స్ రాష్ట్ర కార్యదర్శి మరియు దక్షిణ మధ్య రైల్వే డిప్యూటీ చీఫ్ మెటీరియల్స్ మేనేజర్ శ్రీ ఎ.కె.రావత్‌బీ డిప్యూటీ చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ శ్రీ ఎస్.ఆర్. షెల్కేతో పాటు ఇతర అధికారులు, రైల్వే సిబ్బంది, దక్షిణ మధ్య రైల్వే స్కౌట్స్ & గైడ్స్ నుండి వాలంటీర్లు మరియు ఆర్. పి. ఎఫ్ సిబ్బంది ఫ్లాగ్ మార్చ్‌లో పాల్గొన్నారు. 'ఆపరేషన్ సింధూర్' విజయంపై ప్రజల్లో అవగాహన కల్పించడం మరియు ఉగ్రవాదాన్ని అణచివేయడంలో భారత సాయుధ దళాలు ప్రదర్శించిన వ్యూహాత్మక శక్తి మరియు పరాక్రమానికి సంఘీభావాన్ని తెలియజేయడం ఈ ఫ్లాగ్ మార్చ్ యొక్క లక్ష్యం. దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ మాట్లాడుతూ, ఈ ఫ్లాగ్ మార్చ్ దేశం పట్ల మన నిబద్ధతను మరియు వీర సైనికులకు మన సంఘీభావాన్ని తెలుపుతుందని అన్నారు. రక్షణ బలగాల పరాక్రమానికి దక్షిణ మధ్య రైల్వే సెల్యూట్ చేస్తూ ఉగ్రవాదంపై పోరులో వారికి అండగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు.

# సంపాదకీయం

## వర్సిటీలనూ వదలని ట్రంప్

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి పాలనాపరమైన అంశాలపై దృష్టి పెట్టడం కన్నా తన మాట వినని వారిని ఎలా లొంగదీసుకోవాలనే దానిపైనే ఎక్కువ దృష్టి పెడుతున్నట్టు కనిపిస్తోంది. ట్రేడ్ వార్ పేరుతో కెనడా, చైనా వంటి దేశాలను లొంగదీసుకోవడానికి ప్రయత్నించిన ట్రంప్ చివరికి తన మాట వినని విద్యాసంస్థలను కూడా వదలి పెట్టడంలేదు. ప్రపంచ ప్రఖ్యాతి చెందిన యూనివర్శిటీల్లో ఒకటైన హార్వర్డ్ విశ్వవిద్యాలయంపై ఆయన ప్రకటించిన యుద్ధమే దీనికి ఉదాహరణ. హార్వర్డ్ విశ్వవిద్యాలయంలో జరిగే నియామక పద్ధతుల ప్రవేశ విధానల్లో మార్పులు చేయాలని, ఫేస్‌మాస్క్‌లను నిషేధించాలని ట్రంప్ సర్కార్ గతంలో నిబంధనలు జారీ చేసింది. దీనిపై స్పందించిన హార్వర్డ్ వర్శిటీ ప్రెసిడెంట్ అలాన్ గార్బర్ ఆ డిమాండ్లను వ్యతిరేకిస్తున్నట్లు ప్రకటించారు. ఏ ప్రభుత్వమైనా విశ్వవిద్యాలయాల్లో ఏమి బోధించాలి, ఎవరిని చేర్చుకోవాలి, నియమించుకోవాలి లేదా ఏరంగాలను ఎంచుకోవాలో నిర్దేశించకూడదని స్పష్టం చేశారు. హార్వర్డ్ ధిక్కారాన్ని తీవ్రంగా పరిగణించిన ట్రంప్ సర్కార్ విశ్వవిద్యాలయానికి అందించే 2.2 బిలియన్ డాలర్ల గ్రాంట్లను గత వారం స్తంభింపజేసింది. అంతేకాకుండా వర్శిటీకి సంబంధించిన 60 మిలియన్ డాలర్ల ఫెడరల్ కాంట్రాక్ట్‌లను నిలిపివేస్తున్నట్లు ప్రకటించింది. అంతేకాకుండా వైద్య పరిశోధనల కోసం వర్శిటీకి ఇచ్చే ఫెడరల్ గ్రాంట్లు, కాంట్రాక్టులను మరో బిలియన్ డాలర్ల మేర తగ్గించాలని కూడా ట్రంప్ యంత్రాంగం యోచిస్తున్నట్లు మీడియా కథనాలు పేర్కొన్నాయి. దీనితో హార్వర్డ్ వర్శిటీ అనూహ్యంగా న్యాయస్థానాన్ని ఆశ్రయించింది. నిధులను నిలిపివేయడం ద్వారా సంస్థ విద్యాపరమైన నిర్ణయాలపై నియంత్రణ సాధించడానికి ట్రంప్ సర్కార్ యత్నిస్తోందని మసాచుసెట్స్‌లోని ఫెడరల్ కోర్టులో దావా వేసింది. అంతేకాకుండా ఇతర విశ్వవిద్యాలయాలను కూడా లక్షంగా చేసుకొంటోందని కేసులో ప్రస్తావించింది. వాస్తవానికి ట్రంప్ సర్కార్ దేశంలోని పలు విశ్వవిద్యాలయాలపైనా ఏదో ఒక కారణంపై చర్యలు తీసుకుంటూనే ఉంది. పౌర హక్కులను ఉల్లంఘించారన్న కారణంపై ఇప్పటికే కొలంబియా, పెన్సిల్వేనియా సహా కార్నెల్, నార్త్ వెస్టన్ విశ్వవిద్యాలయాలకు అందించే నిధులను నిలిపివేసింది.

నిబంధనలను అమలు చేయకపోతే కఠిన చర్యలు తీసుకుంటామంటూ మరో 60 విశ్వవిద్యాలయాలకు గత నెల విద్యా శాఖ లేఖలు రాసింది కూడా. తాజాగా జాతి వివక్ష ఘటనలు జరుగుతున్నాయన్న కారణంపై హార్వర్డ్‌కు ఇచ్చే గ్రాంట్లులో మరో 450 మిలియన్ డాలర్లు కోత విధిస్తున్నట్లు కూడా ట్రంప్ సర్కార్ ప్రకటించింది. ఇంతకీ హార్వర్డ్ వర్శిటీపై ట్రంప్‌కు ఎందుకింత ఆగ్రహం? 2023 అక్టోబర్ 7న ఇజ్రాయెల్‌పై హమాస్ దాడి నేపథ్యం ఇందుకు కారణమని చెప్పాలి. ఈ దాడి తర్వాత ఇజ్రాయెల్ పాలస్తీనాపై దాడులు తీవ్రం చేయడం గాజా ప్రాంతంలో వందలాది మంది పాలస్తీనియన్లు మృతి చేయడం తెలిసిందే. ఈ నేపథ్యంలో అమెరికాలోని పలు విశ్వవిద్యాలయాల్లో ఇజ్రాయెల్ వ్యతిరేక ఆందోళనలు చెలరేగాయి. హార్వర్డ విశ్వవిద్యాలయంలోని సంస్థ ప్రధాన పోషకుడు జాన్ హార్వర్డ్ విగ్రహంపై కొందరు పాలస్తీనా అనుకూల విద్యార్థులు పాలస్తీనా జెండా ఎగరేశారు. వాస్తవానికి ఆ విగ్రహంపై అమెరికా జెండా ఉంటుంది. లేదంటే విదేశీ ప్రముఖులు వచ్చినప్పుడు వారి దేశ జెండాలను ఉంచుతారు. ఇదంతా జో బైడెన్ హయాంలో జరిగినప్పటికీ అ తర్వాత అధికార పగ్గాలు చేపట్టిన ట్రంప్ మాత్రం ఈ ఘటనలను మర్చిపోలేదు. స్వతంత్ర వ్యవస్థలుగా వ్యవహరిస్తున్న యూనివర్శిటీలను కట్టడిచేయాలని తీర్మానించుకొన్నారు. అమెరికాలోని విశ్వ విద్యాలయాల్లో నియామకాలకు సంబంధించిన నిబంధనల్లో మార్పులు చేయాలంటూ ట్రంప్ సర్కార్ పట్టుబడుతోంది. అయితే ఇందులో యూనివర్శిటీలు మాత్రం ససేమిరా అంటున్నాయి. న్యాయ పోరాటానికి సిద్ధమవుతున్నాయి. హార్వర్డ్ విశ్వవిద్యాలయంపై ట్రంప్ సర్కార్ ప్రకటించిన యుద్ధం ప్రపంచ ప్రఖ్యాత వర్శిటీల్లో ఒకటైన దానిలో చదువుతున్న వేలాది మంది విద్యార్థులు, వందలాది మంది అధ్యాపకులపై ప్రభావం చూపించనుంది.

1636 లో స్థాపించిన ఈ విశ్వవిద్యాలయంలో సుమారు 6,800 మంది అండర్ గ్రాడ్యుయేట్లు, 14 వేల మంది పోస్టుగ్రాడ్యుయేట్ విద్యార్థులు అంటే దాదాపు 20 వేల మంది ప్రపంచం నలుమూలల నుంచి వచ్చి విద్యనభ్యసిస్తుంటారు. ఇన్ని వందల సంవత్సరాల చరిత్ర కలిగిన ఈ విద్యా సంస్థకు ఘనమైన చరిత్ర ఉంది. వర్శిటీ పూర్వ విద్యార్థుల్లో 8 మంది అమెరికా అధ్యక్షులు, 30 మందికిపైగా విదేశీ దేశాధినేతలు, నోబెల్ లాంటి అంతర్జాతీయ అవార్డులు అందుకున్న పలువురు ఉన్నారు. అంతేకాకుండా వివిధ రంగాల్లో నిష్ణాతులైన అనేక మంది ఈ వర్శిటీలో ప్రత్యేక ఆహ్వానితులుగా ప్రసంగాలు చేశారు. ఈ విధంగా అన్ని దేశాలకు చెందినవారికి ఈ వర్శిటీతో అనుబంధం ఉంది. ఇన్ని వందల సంవత్సరాలు ఓ వెలుగు వెలిగిన విశ్వవిద్యాలయం ఇప్పటి ట్రంప్ సర్కార్ నిర్ణయంలో వివాదాల్లో చిక్కుకోవడం విచారకరం. ఇది విద్యా రంగానికి చెందిన నిపుణులందరికీ బాధాకరమే. విద్యా సంస్థలకు రాజకీయాల మురికి అంటడం ఎంతమాత్రం మంచిదికాదు. న్యాయస్థానాల జోక్యంతోనైనా ట్రంప్ కళ్లు తెరుస్తారేమో చూడాలి.

# అసిస్టెంట్ ప్రొఫెసర్ల నియామకాల్లో అన్యాయం

తెలంగాణలోని విశ్వవిద్యాలయాల్లో డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ పద్ధతిలో అసిస్టెంట్ ప్రొఫెసర్ల నియామకానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపడం అభినందించ దగ్గ విషయం. గత దశాబ్ది తెలంగాణలో విద్యావ్యవస్థ అభివృద్ధికి అనేక పరిమి తులు ఏర్పడ్డాయి. ప్రాథ మిక విద్య మొదలు ఉన్నత విద్యవరకు గత ప్రభుత్వం సరైన దృష్టి సారించలేదన్న విషయాన్ని గత ప్రభుత్వాన్ని గద్దె దించి తెలంగాణ సమాజం అర్థం చేయించింది. ఏ సమాజంలో నైనా విద్య మొదటి ప్రాధాన్యత అవ్వాలి. కానీ, మన రాష్ట్రంలో ఆ పరిస్థితి లేదు. కర్ణుని చావుకి సవాలక్ష కారణాలంటూ దీనికి అనేక కారణాలు న్నాయి. కానీ, వర్తమాన సమాజం ఈ పరిస్థితి మారాలని కోరుకుం టున్నది. ప్రపంచీకరణ ప్రభావం, పెట్టుబడి ప్రవాహం వల్ల విద్య ప్రాథమిక హక్కుగా, నైతిక బాధ్యతగా గుర్తించ బడటం లేదు. కేవలం ఒక పారిశ్రామిక రంగంగా తయారైంది. తెలంగాణ రాజధానిగా, మిని ఇండియాగా పిలవబడుతున్న హైదరాబాద్‌లో ఉన్నత విద్య ముఖ్యంగా ప్రయివేటు రంగం చేతుల్లోకి వెళ్లిపోయింది. ప్రభుత్వాలు ప్రభుత్వ విద్యపై దృష్టిని కేంద్రీకరించడం లేదు. గత మూడు దశాబ్దాలుగా నెలకొన్న రాజకీయ, ఆర్థిక కారణాల వల్ల దేశవ్యాప్తంగా ఒక అసమ సమాజం ఏర్పడింది. దీనివల్ల పేద, మధ్య తరగతి వర్గాలకు నాణ్యమైన విద్య దూరమైంది, ఈ పరిస్థితి మారాలి. రాష్ట్రంలో ఉన్నత విద్యాశాఖ పరిధిలోని పన్నెండు విశ్వవిద్యాలయాల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్ల భర్తీకి తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి విధి, విధానాలను 4ఏప్రిల్ 2025 జీవో నెంబర్21 ద్వారా ఖరారు చేసింది. ఇది నియ మించిన ఉన్నతస్థాయి కమిటీ ఈ సిఫారసులను చేసినట్లు, వాటిని ఆమోదించినట్లు ప్రకటిం చింది. నిజానికి ఈ విశ్వవిద్యాలయాల్లో గత ఇరవైయేండ్లుగా పనిచేస్తున్న కాంట్రాక్ట్, పార్ట్ టైమ్ అధ్యాపకుల స్థానాన్ని నిర్ధారించకుండా రిక్రూట్‌మెంట్ ప్రస్తావన తీసుకురావడం ద్వారా గత నెలరోజులుగా వివిధ రూపాల్లో నిరసన వ్యక్తమ వుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. ఇక జీవో 21ని క్షుణ్ణంగా పరిశీలిస్తే గనుక గతంలో ఉన్న నిబంధనల స్థానంలో మూడు దశల స్క్రూటినీ విధానాన్ని అనుసరిస్తూ విశ్వవిద్యాల యాలు ఖాళీలను భర్తీ చేయాలని ప్రతిపాదించింది. ఈ విధా నాలను ప్రతీ విశ్వవిద్యాలయం తమ పాలకమండలిలో ప్రవేశపెట్టి, ఆమోదించుకోవాల్సి ఉంటు ందని ఉ న్నత విద్యామండలి సూచించింది. జీవో నెం. 21 అనుబంధం 1లో ఎ,బి,సి అనే విభజనల్లో స్క్రూటినీ విధా నాలను సూచించింది. ఈ మూడు దశల్లో అభ్యర్థి విషయ పరి జ్ఞానం, సబ్జెక్ట్ ప్రెజెంటేషన్, రీసెర్చ్ ఆప్టిట్యూడ్, వ్యక్తిత్వాల ఆధా రంగా మార్కులు కేటాయిస్తుంది. ఇది మా ర్కుల విభజన, స్క్రూటినీ విధా నం. ఇది సహజ న్యాయానికి, యూజీసి నిబంధనలకు పూర్తి విరుద్ధంఉన్నత విద్యామండలి ప్రతిపాదించిన స్క్రూటినింగ్ విధా నాలను లోతుగా గమనిస్తే అనేక లోటు పాట్లు ఉ న్నాయనే విషయం అర్థమవు తున్నది. అసిస్టెంట్ ప్రొఫెసర్ల భర్తీకి సంబం ధించి ఇప్పటివరకు రెండు దశల స్క్రూటినీ పద్ధతినే పాటిస్తున్నారు. మొదటి దశలో ఎపిఐ స్కోర్ వంద మార్కులు, ఇంటర్వ్యూ, ప్రజం టేషన్‌కి యాభై మార్కులను కేటాయి స్తారు. ఈ పద్ధతినే చాలా వరకు కేంద్రీయ విశ్వ విద్యాల యాలు అనుసరిస్తున్నాయి. కానీ, తెలంగాణ ఉన్నత విద్యామండలి ప్రతిపాదిత కమిటీ రూపొం దించిన ఈ జీవోలో ఈ పద్ధతిని మార్చారు. స్క్రూటినింగ్ విధానాన్ని మూడు దశలకు పెంచి, ఎ– 50, బి – 30, సి – 20 అని మార్కులకు పరిమితం చేస్తూ, మిగతా వాటితో కలపకుండా వాటిని కట్టడి చేశారు. ఇది అనాలోచిత నిర్ణయం. ఇక ప్రతిపాదిత 'ఎ' దశలో పీహెచ్‌డీకి పది మార్కులు మాత్రమే కేటాయిం చారు. నిజానికి దేశవ్యాప్తంగా చాలా రాష్ట్రాలు, కేంద్రీయ విశ్వవిద్యాలయాలు అసిస్టెంట్ ప్రొఫె సర్ల నియామకాల్లో 25 నుండి 30 మార్కులను కేటాయిస్తున్నాయి. ఇక్కడ గమనించాల్సిన విషయమేమిటంటే అత్యున్నత డిగ్రీగా పేరు ఉన్న పీహెచ్‌డీ కన్నా, పీజీకి మార్కులు అధికంగా కేటాయించారు. ఇదెక్కడి విధానమో జీవో రూపకర్తలకే తెలియాలి. అలాగే బోధనాను భవానికి ఏడాదికి ఒక మార్కు చొప్పున గరిష్టంగా పది మార్కులిస్తున్నారు. అలాగేపోస్ట్ డాక్టోరల్, రీసెర్చ్ అసోసియేట్ షిప్‌లకి సంబంధించి ఐదు మార్కులు వేస్తున్నారు. ఇందులో అభ్యర్థి ముప్తై మార్కుల్లో సాధిం చిన మార్కుల ఆధారంగానే ప్రతి పాదిత సి దశలోకి 1:5 పద్ధతిలో ఎంపిక చేస్తామని ప్రకటించారు.

దీనివల్ల నూత నంగా పీహెచ్‌డీ పూర్తి చేసుకున్న అభ్యర్థులు బోధన, పరిశోధా నుభవం విష యంలో తీవ్రంగా నష్ట పోతున్నారు. స్క్రూటినీ అనేది అభ్యర్థి మెరిట్ ఆధారంగా జర గాలి కానీ, ఇందులో అనుభవం పేరుతో స్క్రూటినీ జరుగుతుంది. ఇది సహజ న్యాయ సూత్రానికి వ్యతిరేకం. అలాగే ఎటువంటి వివక్షత చూపకుండా సమాన అవకాశాలు కల్పించే భారత రాజ్యాంగం ఆర్టికల్ 16కి ఈజీవో పూర్తి విరుద్ధం. ముప్తై మార్కుల్లో నూత నంగా పీహెచ్‌డీ పూర్తి చేసు కున్న అభ్యర్థి సహజంగానే పదిహేను మార్కులు కోల్పో తాడు. సగం మార్కులు కోల్పోయిన తర్వాత మిగతా పదిహేను మార్కులకు పోటీ పడి తర్వాతి దశలోకి ఎలా వెళ్లగలరు? ఇంత స్పష్టంగా సమస్య అర్థమవు తుంది. అభ్యర్థి మెరిట్‌ను ప్రతి పాదిత స్థానానికి సూచించిన అర్హతల్లో చూడాలి కానీ, అనుభవం ఏనాటికీ మెరిట్ కాజాలదు. ఈ అభ్యంతరం పట్ల ఈ జీవో రూపకర్తలు ప్రత్యేకంగా దృష్టి సారించాల్సిన అవ సరం ఉంది. అయినా విశ్వ విద్యాలయ స్థాయి అధ్యాపక స్థితికి మొదటి అడుగు (డోర్‌స్టెప్) అయిన అసిస్టెంట్ ప్రొఫెసర్ స్థానా నికి ఎక్స్‌పీరియన్స్‌ని ప్రధానం చేసి, ఈ మార్కుల తోనే స్క్రూటినీ చేస్తామని చెప్పడం అప్రజాస్వామికం. 'బి' దశలోకి వచ్చిన అభ్యర్థి మెరిట్‌ని పరిగణలోకి తీసుకోకుండా "బోధనానుభవం, పరిశోధానుభవం" పేరుతో మార్కులను కేటా యించి, ఇంటర్వ్యూ దశలోకి పంపుతున్నారు. దీనివల్ల బోధన, పరిశోధనలపై మక్కువతో ఉన్న నూతన అభ్యర్థులకు ఉన్నత విద్యామండలి ప్రతిపాదించిన విధి, విధానాలే అడ్డంకిగా మారు తున్నాయి. వీరు అసిస్టెంట్ ప్రొఫెసర్‌షిప్‌కి అనర్హులని నూటికి నూరు శాతం ప్రకటిస్తు న్నాయి. యూనివర్సిటీల్లో పనిచేస్తున్న పార్ట్ టైం అధ్యాపకుల బోధనానుభవాన్ని పరిగణలోకి తీసుకోవడం లేదు. విచిత్రమేమిటంటే యూని వర్సిటీ పరిధిలోని ప్రయివేటు కళాశాలల్లో పని చేస్తున్న వారికి సర్వీసును అంగీకరిస్తూ, మాతృ విశ్వవిద్యాలయాల్లో బోధన చేస్తున్నవారికి సర్వీసును పరిగణలోకి తీసుకోకపోవడం. వర్సిటీ పరీక్ష పెట్టి, ఇంటర్వ్యూ చేసి పార్ట్ టైమ్ బోధకులను ఎంపిక చేసింది. యూని వర్సిటీలు అధ్యాపకులను ఎంపిక చేసిన ఈ విధానం మంచిది కాదా? తనని తానే దోషి అని పిలుచు కుంటుందా? అనే విషయాలను తేల్చాల్సిన అవసరం ఉంది. అలాగే ఈ జీవోలో ప్రస్తావిం చిన 'ఎ' దశ స్క్రూటినీ విధానం ఆబ్జెక్టివిటీకి దగ్గరగా ఉంది. కానీ, బి, సి దశల్లో కేటాయించిన మార్కుల విషయంలో సబ్జెక్టివిటీ చోటుచేసుకునే అవకాశం ఎక్కువగా ఉంది. ఉ న్నత విద్యా సంస్థల్లో బాధ్యతాయుతమైన అసిస్టెంట్ ప్రొఫె సర్ల నియామకం పారదర్శకంగా, న్యాయంగా జరగాలంటే ఈ జీవోలోని అంశాలను మరింత పారదర్శకంగా తయారు చేయాల్సిన అవసరం ఉంది. అప్పుడు మాత్రమే సమాజం కోరుకుం టున్న బాధ్యతాయుతమైన, సుశిక్షిత, ప్రతిభా వంతమైన అభ్యర్థులు బోధకులుగా మారే అవ కాశం ఉంటుంది. కనుక ఇలాంటి అప్రజాస్వామిక, సహజ న్యాయ సూత్రాలకు వ్యతిరేకంగా ఉన్న మూడు దశల స్క్రీనింగ్ విధానాన్ని, ఇతర అభ్యంతరాలను పరిగణలోకి తీసుకుని, మెరిట్ ఆధారంగా స్క్రూటినీ విధానాలను రూపొందిం చాలి. జీవో నెంబర్ 21ని వెనక్కి తీసుకోవాలి. తెలంగాణ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని అసిస్టెంట్ ప్రొఫెసర్ల నియామకానికి ప్రాతిపదికను తయారు చేయాలి.

# నిశ్శబ్ద హంతకి పట్ల అవగాహన అవసరం




రక్తపోటు... ఇది ఒక మౌన వ్యాధి. లక్షణాల్లేకుండానే శరీరాన్ని లోపలివేపు నశింపజేసే "నిశ్శబ్ద హంతకి" అని దీనిని వైద్య నిపుణులు అభివర్ణిస్తారు. దీని ప్రభావం ప్రపంచ వ్యాప్తంగా... మన దేశంలోనూ అత్యంత తీవ్రమైన ఆరోగ్య సవాలుగా మారింది. ఈ నేపథ్యంలో ప్రతి సంవత్సరం మే 17న ప్రపంచ రక్తపోటు దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. ప్రజలలో రక్తపోటు పట్ల అవగాహన కల్పించడం, ముందస్తుగా గుర్తించి, నివారించడమే దీని ముఖ్య ఉద్దేశం. రక్తపోటు అనే పదం మన శరీరంలోని అత్యవసర ప్రక్రియకు చెందినది. మన హృదయం ప్రతి ముట్టెడు రక్తాన్ని శరీరంలోని ఇతర అవయవాలకు పంపిస్తుంది. ఈ పంపకంలో, రక్తం రక్తనాళాల్లోకి ప్రెషర్‌తో ప్రవహిస్తుంది. దీని ద్వారానే శరీరం జీవశక్తిని పొందుతుంది. ఈ ప్రెషర్, లేదా ఒత్తిడినే రక్తపోటు అంటారు. ఇది రెండు రకాలుగా కొలుస్తారు. గుండె శ్వాసించే సమయంలో వచ్చేది సిస్టాలిక్ ప్రెషర్, విశ్రాంతి సమయంలో డయాస్టాలిక్ ప్రెషర్. సాధారణంగా 120/80 mm Hg వరకు ఉండే రక్తపోటు ఆరోగ్యంగా పరిగణించ బడుతుంది. ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ (ICMR) నిర్వహించిన అధ్యయనాల ప్రకారం, దేశంలో సుమారు 31 కోట్ల మంది ప్రజలు – అంటే దాదాపు నాలుగింట ఒక వంతు జనాభా – రక్తపోటుతో బాధ పడుతున్నారు. పురుషులలో ఇది సగటున 24 శాతంగా ఉండగా, మహిళలలో 21 శాతంగా నమోదు అయింది. జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే ప్రకారం, గ్రామీణ ప్రాంతాల్లోకంటే పట్టణాల్లో రక్తపోటు వ్యాప్తి మరింత అధికంగా ఉంది. ఇది జీవనశైలి, ఆహారపు అలవాట్లు, ఒత్తిడి, మరియు శారీరక చురుకుదనాన్ని కోల్పోవడం వంటి అంశాలకు నిదర్శనం. మహారాష్ట్ర రాష్ట్రంలో పరిస్థితి మరింత శోచనీయంగా ఉంది. ఇండియా హైపర్టెన్షన్ కంట్రోల్ ఇనిషియేటివ్ ప్రకారం, రాష్ట్రంలో సుమారు 27 లక్షల మంది నమోదైన రక్తపోటు రోగులున్నారు.

ముంబై వంటి మహా నగరాల్లో ఈ వ్యాధి వ్యాప్తి 35 శాతం దాటినట్లు గణాంకాలు చెబుతున్నాయి. కేవలం వృద్ధుల్లోనే కాక, యువతలోను, కొద్దిపాటి మానసిక ఒత్తిడికే విలవిలలాడే ఉద్యోగ జీవనశైలిలో ఉన్నవారి లోనూ హైపర్టెన్షన్ పెరుగుతోంది. రక్తపోటుకు ముఖ్య కారణాలు అనేకం – అధిక బరువు, అధిక ఉప్పు వాడకం, ధూమపానం, మద్యం, ఆందోళన, కుటుంబ వారసత్వం, వ్యాయామాభావం మొదలైనవి. చాలా సందర్భాల్లో ఇది లక్షణాల్లేకుండా వస్తుంది. కానీ దీర్ఘకాలంగా అది గుండెపోటు, స్ట్రోక్, కిడ్నీ సమస్యలు, కనురెప్పల నష్టం వంటి తీవ్రమైన పరిణామాలకు దారి తీస్తుంది. అందుకే దీన్ని "నిశ్శబ్ద హంతకి" అంటారు. ఈ పరిస్థితుల్లో ముందస్తు జాగ్రత్తలు అత్యంత అవసరం. ప్రతి ఒక్కరూ తమ రక్తపోటును క్రమం తప్పకుండా కొలవడం మొదలు పెట్టాలి. ఆహార నియమాలు పాటించాలి – తక్కువ ఉప్పు, ఎక్కువ పండ్లు, కూరగాయలు, తృణధాన్యాలు తీసుకోవాలి. రోజూ కనీసం 30 నిమిషాలు శారీరక శ్రమ చేయడం, మద్యం, ధూమపానం మానేయడం, యోగా, ధ్యానం వంటి పద్ధతులతో ఒత్తిడిని తగ్గించుకోవడం కూడా ఎంతో ఉపకరిస్తుంది. మునుపు నుంచి రక్తపోటుతో బాధపడేవారు వైద్యుల సలహా మేరకు మందులు నిర్లక్ష్యం చేయకుండా వాడాలి. 2025లో ప్రపంచ రక్తపోటు దినోత్సవం థీమ్ ः Measure Your Blood Pressure Accurately, Control It, Live Longer అంటే "మీ రక్తపోటును ఖచ్చితంగా కొలవండి, అదుపులో పెట్టుకోండి, ఆయుష్షు పెంచుకోండి". ఈ సందేశం మన ఆరోగ్యంపై మేల్కొలుపుగా నిలవాలి. మన ఆరోగ్యాన్ని మనమే పట్టించుకోవాలన్న సంకల్పానికి ఇది ఒక గొప్ప అవకాశం. ఆరోగ్యకరమైన జీవనశైలి ద్వారా మాత్రమే మనం ఈ మౌన వ్యాధిని ఎదుర్కొన గలుగుతాం.


రామ కిష్టయ్య సంగన భట్ల...

# టీకా సృష్టికర్త ఎడ్వర్ట్ జెన్నర్

వివిధ వ్యాధులు సోకకుండా కాపాడు కోవడానికి, రోగ నివారణ కోసం వ్యాక్సిన్లు తీసుకోవడం సర్వ సాధారణ మై పోయింది. కుక్కకాటు, క్షయ, కలరా, కామెర్లు, మలేరియా, కేన్సర్ల వంటి వ్యాధులకు పూర్వం సరైన మందులు లేవు. ప్రధానంగా మానవాళి మనుగడకు పెను సవాలుగా నిలిచిన మశూచి వ్యాధి ప్రపంచ మంతా భయంకరంగా వ్యాపించి ఉండేది. ఇంగ్లండ్‌కు చెందిన ఎడ్వర్డ్ జెన్నర్ మహనీయుడు స్మాల్‌ఫాక్స్ వ్యాధి సోకకుండా ఉండటానికి వ్యాధి నిరోధక 'వాక్సినేషన్' మందు కనిపెట్టి మానవాళికి ఎంతో మేలు చేశాడు. వ్యాక్సిన్ అనే పదం 'వాకా' నుంచి వచ్చింది. వాకా అంటే ఆవు అని అర్థం. స్మాల్‌పాక్స్ (మశూచి) క్రీ.పూ 3వ శతాబ్దం నుంచి మానవ చరిత్రలో ఈ వ్యాధి ప్రస్తావన కనిపిస్తుంది. 18వ శతాబ్ది నాటికి కాలనైజేషన్ కారణంగా ప్రపంచమంతా విస్తరించింది. దీనివల్ల కలిగే మరణాలు భారీగా ఉండేవి. మశూచి అంటువ్యాధి. అయితే, దీనికి వ్యాక్సిన్ కనిపెట్టింది మాత్రం 1796వ సంవత్సరంలోనే బ్రిటన్ కు చెందిన డాక్టర్ ఎడ్వర్డ్ జెన్నర్ మశూచికి వ్యాక్సిన్ కనిపెట్టారు. ఒక వ్యాధికి అడ్డుకట్ట వేయడానికి తయారు చేసిన తొలి వ్యాక్సిన్ ఇదే. దీని వల్లే మశూచి మరణాల సంఖ్య గణనీయంగా తగ్గాయి. ప్రపంచ వ్యాప్తంగా ఈ వ్యాక్సిన్ అందుబాటు లోకి రావడంతో 1980 నాటికి మశూచి అంతమైనట్లు అప్పటి వరల్డ్ హెల్త్ అసెంబ్లీ ప్రకటించింది.

జెన్నర్ ఒక ఆంగ్ల వైద్యుడు, మశూచి వ్యాక్సినేషన్ మార్గదర్శకుడు, రోగనిరోధక శాస్త్ర పితామహుడు. ఎడ్వర్డ్ జెన్నర్ 1749 మే 17న గ్లౌసెస్టర్‌షైర్ లోని బర్క్లీలో జన్మించాడు. 14 సంవత్సరాల వయస్సులో, స్థానిక సర్జన్ వద్ద, తరువాత లండన్‌లో శిక్షణ పొందాడు. 1772లో, అతను బర్క్లీకి తిరిగి వచ్చాడు. అతని కెరీర్‌లో ఎక్కువ భాగం తన స్థానిక పట్టణంలో వైద్యుడిగా గడిపాడు. 1796లో, అతను ఎనిమిదేళ్ల జేమ్స్ ఫిప్స్‌పై ఇప్పుడు ప్రసిద్ధి చెందిన ప్రయోగాన్ని చేశాడు. జెన్నర్ కౌపాక్స్ స్ఫోటము నుండి తీసిన చీమును బాలుడి చేతిపై ఒక కోతలోకి చొప్పిం చాడు. తన ప్రయోగాన్ని వివరిస్తూ 1797లో రాయల్ సొసైటీకి ఒక పత్రాన్ని సమర్పిం చాడు, జెన్నర్ తన స్వంత 11నెలల కొడుకుతో సహా ఇతర పిల్లలపై ప్రయోగాలు చేశాడు. 1798లో, ఫలితాలు చివరకు ప్రచురించ బడ్డాయి. మశూచి 16, 17 శతాబ్దంలో కొన్ని లక్షల మంది చావుకు కారణం అయిన వ్యాధి. ఎడ్వర్డ్ జెన్నర్ డాక్టర్ అయ్యాక గ్రామీణ ప్రాంతాల్లో వైద్యం చేయడం ప్రారంభించాడు. మశూచి బాగా ప్రభలుతున్న కాలంలో డైరీ ఫారం లో పనిచేస్తూ కౌ ఫాక్స్ వ్యాధి వచ్చిన రైతులకు మశూచి సోకడంలేదని ఆయన గమనించాడు. పశువుల నుంచి మనుషులకు సంక్రమించే కౌఫాక్స్‌తో బాధపడుతున్న ఒక వ్యక్తి అతను పనిచేసే డాక్టర్ దగ్గరకు వచ్చాడు. కౌఫాక్స్ సోకిన వ్యక్తులు స్మాల్‌ఫాక్స్ బారిన పడక పోవడాన్ని ఎడ్వర్డ్ గమనించాడు. ఈ పరిశీలనే స్మాల్‌ఫాక్స్‌కు వ్యాక్సిన్ తయారుచేసేలా తోడ్పడింది. మొట్టమొదట వ్యాక్సిన్ తయారుచేసిన పరిశోధకుడిగా చరిత్రలో నిలిచిపోయేలా చేసింది. ఎడ్వర్ట్ జెన్నర్‌కు ఫాదర్ ఆఫ్ ఇమ్యునాలజీ అని పేరుంది. తన ఫ్రెండ్ అనుమతితో ఆయన కొడుకు అయిన జేమ్స్ మీద 1796 మే 14 న ఒక ప్రయోగం చేసాడు. కౌ ఫాక్స్ సోకిన వ్యక్తి శరీరం మీద వచ్చే బొబ్బ నుంచి వచ్చే స్రావాన్ని జేమ్స్ కి రాసేసి కౌ ఫాక్స్ వచ్చేలా చేశాడు.

6వారాల తర్వాత జేమ్స్‌ని మశూచికి గురిచేయగా, ఎటువంటి మసూచి లక్షణాలు కనిపించలేదు. ఇదే మశూచి వాక్సిన్ కనుగొనడానికి జరిగిన ప్రయత్నం. వ్యాక్సిన్‌లోని పరిణామాలపై పరిశోధన, సలహాలు ఇవ్వడంలో ఎక్కువ సమయం గడిపాడు. జెన్నర్ అనేక ఇతర రంగాలలో పరిశోధన చేసాడు. శిలాజ సేకరణ, ఉద్యాన వనాలపై కూడా ఆసక్తిని పెంచు కున్నాడు. వ్యాధి నివారణలో మానవాళికి మహోపకారం చేసిన జెన్నర్ 1823 జనవరి 26న మరణించాడు.

# డిజిటల్ రంగంలో లింగ సమానత్వం అసాధ్యమా !

ఇంటర్నెట్, ఐసిటి (ఇన్ఫర్‌మేషన్ కమ్యూనికేషన్ టెక్నాలజీ)ల ప్రాధాన్యాలను గుర్తించిన ఐరాస 2006లో తీసుకున్న తీర్మానం ప్రకారం ప్రతి ఏట 17 మే రోజున "ప్రపంచ టెలికమ్యూనికేషన్ అండ్ సమాచార సమాజ దినోత్సవం (వరల్డ్ టెలికమ్యూనికేషన్ అండ్ ఇన్ఫర్‌మేషన్ సొసైటీ డే)" పాటించడం ఆనవాయితీగా మారింది. ప్రపంచవ్యాప్తంగా 70 శాతం మంది పురుషులు, 65 శాతం మంది మహిళలు ఇంటర్నెట్ వాడుతున్నారు. అల్పాదాయ దేశాదిలో 29 శాతం మహిళలు మాత్రవే అంతర్జాలాన్ని వినియోగించుకోవడణ విచారకరం. సాధారణంగా మహిళా సమాజం అంతర్జాలానికి దూరంగా ఉండడం, అంతర్జాలాన్ని ఖరీదు చేసుకోవడంలో విఫలం కావడం, వారికి అందుబాటులో లేక పోవడం, డిజిటల్ అక్షరాస్యత లోపించడంతో, టెక్నాలజీ రంగాల్లో మహిళా నాయకత్వం తక్కువగా ఉ ండడం గమనిస్తున్నాం. 2025 ప్రపంచ టెలికమ్యూనికేషన్ అండ్ సమాచార సమాజ దినోత్సవం ఇతివృత్తంగా "డిజిటల్ పరివర్తన కాలంలో లింగ సమానత్వ సాధన" అనబడే అంశాన్ని తీసుకొని ప్రచారం నిర్వహిస్తున్నారు. 160వ ఐటియు (ఇంటర్నేషనల్ టెలికమ్యూనికేషన్ యూనియన్) వ్యవస్థాపక దినం జరుపుకుంటున్న వేళ నేటి ప్రపంచ టెలికమ్యూనికేషన్ అండ్ సమాచార సమాజ దినోత్సవానికి ప్రత్యేకత సంతరించుకున్నది. ఈ రోజును ఆసరాగా చేసుకొని ఐటిసీని సుస్థిరాభివృద్ధికి వాడుకోవడం, డిజిటల్ రంగంలో లింగ అసమానతలు తగ్గించేలా విధంగా చర్యలు తీసుకోవడం, టెలికమ్యూనికేషన్ రంగంతో ఆధునిక టెక్నాలజీని అనుసంధానం చేయడం లాంటి అంశాలను చర్చించాలి.

1851లో తొలి సారి బ్రిటీష్ ప్రభుత్వం కలకత్తా సమీపాన ల్యాండ్‌లైన్ సేవలను ప్రారంభించింది. 1881లో టెలిఫోన్ సేవలు, 1883 తర్వాత టెలికమ్యూనికేషన్స్ విభాగాన్ని పోస్టల్ శాఖలో కలపడం జరిగింది. 1994లో నేషనల్ టెలికమ్ పాలసీ రావడం, 1995లో సెల్‌ఫోన్ సేవలు ప్రారంభం కావడం, 1997లో టెలికమ్ రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా (ట్రాయ్) ఏర్పడడం, 2000లో వివాదాల పరిష్కార టిజిఎస్‌ఏటి ఏర్పడడం జరిగింది. 2005లో 2జీ సేవలు, 2008–12 మధ్య 3జీ – 4జీ సేవలు అందుబాటులోకి రావడం, 2022–25 మధ్య సేవలు అందుబాటులోకి రావడం జరిగింది. నేడు టెలికమ్ సేవలు 1.17 బిలియన్ భారతీయ ప్రజలు పొందడం, దాదాపు 4.5 మిలియన్ల ఉద్యోగాల కల్పన జరగడం సుసాధ్యం అయ్యింది. నేటి డిజిటల్ యుగంలో పురుషులతో పోల్చితే స్త్రీలు అంతర్జాల ప్రయోజనాలకు దూరంగా ఉండడం గమనిస్తున్నాం. డిజిటల్ రంగంలో లింగ సమానత్వ సాధనకు గ్రామీణ ప్రాంతాలకు ఇంటర్నెట్ సేవల విస్తరణ, అంతర్జాల సేవలు ఉచితంగా లేదా తక్కువ ధరలకు అందుబాటులో ఉండే విధంగా చూడడం, డిజిటల్ లిటరసీ పెంచడం, డిజిటల్ నైపుణ్యాలను పెంచడం, మహిళలను సైన్స్–టెక్నాలజీ–ఇంజనీరింగ్–మ్యాథమాటిక్స్ (స్టెమ్) వైపుకు ఆకర్షించడం నిరంతరం కొనసాగాలి. సమ్మిళిత, సుస్థిర, సమానత్వ సాధనకు టెలికమ్యూనికేషన్స్ – డిజిటల్ రంగమే వేదిక కావాలి. నేటి అత్యాధునిక పౌర సమాజంలో పురుషులతో ధీటుగా స్త్రీల కూడా సమానంగా డిజిటల్ ప్రయోజనాలను పొందాలి, రేపటి పౌర సమాజంలో డిజిటల్ రంగంలో లింగ సమానత్వ సాధన సుసాధ్యం కావాలి.

# విక్రమరావు మరణం జర్నలిస్టుల ఉద్యమానికి తీరని లోటు

-ఆయన జీవితం ఈ తరం పాత్రికేయులకు ఆదర్శం
-సంతాపసభలో పలువురు వక్తలు
-విక్రమ రావుకు ఘనంగా నివాళులర్పించిన జర్నలిస్టు నేతలు



హైదరాబాద్ మే16(వుదయం ప్రతినిధి): జాతీయ జర్నలిస్టుల ఉద్యమ నాయకుడు,సీనియర్ పాత్రికేయుడు దివంగత కోటంరాజు విక్రమరావు అకాల మరణం జర్నలిస్టుల ఉద్యమానికి తీరని లోటని పలువురు వక్తలు పేర్కొన్నారు. సామాజిక స్పృహ, ప్రజాస్వామ్య నైతిక విలువలతో యాభై ఏండ్లు జర్నలిస్టుగా పని చేసి దేశవ్యాప్తంగా జర్నలిస్టుల హక్కుల సాధనకై అనేక పోరాటాలు చేసిన విక్రమ్ రావు జీవితం పాత్రికేయులకు ఆదర్శమని అన్నారు. విక్రమ్ రావు ఆశయాలను ముందుకు తీసుకువెళ్లేందుకు పాత్రికేయులు కృషి చేయాలని కోరారు. ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్(ఐఎఫ్ డబ్ల్యూజే), తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజే ఎఫ్) ఆధ్వర్యంలో శుక్రవారం హైదరాబాద్ చిక్కడపల్లి లోని త్యాగరాయగాన సభలో దివంగత కె.విక్రమ్ రావు సంతాపసభ జరిగింది. ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య అధ్యక్షతన జరిగిన ఈ సంతాపసభలో ప్రెస్ అకాడమీ మాజీ చైర్మన్,తెలంగాణ బీసీ కమిషన్ సభ్యులు తిరుమలగిరి సురేందర్, ఐఎఫ్ డబ్ల్యూజే కార్యదర్శి పులిపలుపుల ఆనందం, సీనియర్ పాత్రికేయుడు గౌరీశంకర్, ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పిల్లి రాంచందర్, బండి విజయ్ కుమార్, గుడిగె రఘు, కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్ తదితరులు పాల్గొని విక్రమ్ రావు చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ..జర్నలిస్టుల ఉద్యమానికి అంకితమై గత 60 సంవత్సరాలుగా పాత్రికేయ సమాజానికి సేవలందించిన మహోన్నతమైన వ్యక్తి విక్రమ్ రావు అని కొనియాడారు. తెలుగువాడైన విక్రమ్ రావు జాతీయ అంతర్జాతీయ స్థాయి పాత్రికేయుడుగానే కాకుండా ఆ స్థాయి యూనియన్ లీడర్ గా ఎదిగిన గొప్ప నాయకుడని అన్నారు. జర్నలిస్టుల ఉద్యమాన్ని నిరంతర ప్రక్రియగా కొనసాగించారని వారు పేర్కొన్నారు. 1950లో ఢిల్లీలో ఏర్పడిన ఐఎఫ్ డబ్ల్యూజే వ్యవస్థాపకుల్లో విక్రమ్ రావు కీలకపాత్ర పోషించారని, దేశవ్యాప్తంగా 29 రాష్ట్రాలలో యూనియన్ విస్తరించి జర్నలిస్టుల సమస్యలపై అనేక ఉద్యమాలు నడిపించారని అన్నారు. సభకు అధ్యక్షత వహించిన ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య మాట్లాడుతూ..జర్నలిజం వృత్తికే వన్నె తెచ్చిన విక్రమ రావు.. ఈ తరం జర్నలిస్టులకు మార్గదర్శకులని అన్నారు. విక్రమ రావు మరణించే వరకు ఆయన కలం,గళం ఆగలేదని, సమాజం కోసం కలం, జర్నలిస్టుల హక్కుల కోసం గళం కొనసాగించారని అన్నారు. ఐఎఫ్ డబ్ల్యూజే నుంచి అనేక జర్నలిస్టు సంఘాలు పుట్టుకొచ్చినా, ఈ సంఘాన్ని చీల్చాలనే కుట్రలు ఎందరు చేసినా విక్రమ్ రావు నేతృత్వంలో చెక్కుచెదరకుండా దేశవ్యాప్తంగా బలపడిందని అన్నారు. జర్నలిస్టుల హక్కుల పై నలభై ఏళ్లు పోరాటాలు చేసి అనేక విజయాలు సాధించిన ఘనత విక్రమరావుదే అని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ నాయకులు, జర్నలిస్టు సంఘాల నాయకులు కె.పాండురంగారావు, పద్మనాభరావు, యర్రమిల్లి రామారావు, దామెర జగదీశ్వర్, బొల్లం శ్రీనివాస్, తూము వెంకటరామకృష్ణ,యార్వ. నరేష్,జె.ఉదయ్ భాస్కర్ రెడ్డి,అశోక్ గౌడ్, పర్వతాలు,గడ్డమీది అశోక్ తదితరులు పాల్గొని విక్రమ రావుకు నివాళులర్పించారు.

# నూతన వ్యవసాయ మార్కెట్ విధాన బిల్లును రద్దు చేయాలి

## ఏఐయుకేఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి యాదగిరి



నారాయణపేట టౌన్ మే16(వుదయం ప్రతినిధి) దేశంలో కేంద్రప్రభుత్వం తీసుకవస్తున్న రైతు వ్యతిరేకమైన నూతన జాతీయ వ్యవసాయ మార్కెట్ విధాన బిల్లును రద్దు చేయాలని రైతులు పండించిన పంటలకు మద్దతు ధరల గ్యారెంటీ చట్టం చేయాలని ఏఐయుకేఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి యాదగిరి పిలుపునిచ్చారు. ఈనెల 20న జరుగు దేశ వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలను ఏర్పాటు చేయనున్నట్లు అఖిలభారత ఐక్య రైతు సంఘం (ఏఐయుకేఎస్) నారాయణపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కొత్తపల్లి మండలంలోని భూనీడ్, గొర్లోనిబావి, దుప్పటి గట్టు, గోకుల్ నగర్, తిమ్మారెడ్డి పల్లి, ఎక్కమేడ్, మన్నపూర్, కొత్త పల్లి, నిడ్చింత గ్రామాలలో కరపత్రాలు ప్రచారం చేశారు.

ఈ సందర్భంగా అఖిల భారత ఐక్య రైతు సంఘం (ఏఐయుకేఎస్) జిల్లా ప్రధాన కార్యదర్శి బి యాదగిరి, సహాయ కార్యదర్శి కొండ నర్సిములు పాల్గొని మాట్లాడుతూ దేశంలో అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం రైతు, కార్మిక వ్యతిరేక విధానాలైన కార్పొరేట్ వ్యవసాయ నల్ల చట్టాలు, నూతన జాతీయ మార్కెట్ విధాన బిల్లు, కార్మిక చట్టాల రద్దు చేసి, 4 లేబర్ కోడ్స్ ను తీసుకురావడాన్ని నిరసిస్తూ వాటి రద్దుకై రైతు,కార్మిక సంఘాల జాతీయస్థాయి పిలుపులో భాగంగా మే 20న జరిగే నిరసన కార్యక్రమాలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. 2014 లో బిజెపిపార్టీ తాము అధికారంలోకి వస్తే స్వామినాథ సిఫారసులకు అనుగుణంగా రైతులు పండిస్తున్న పంటలకు మద్దతు ధరలు నిర్ణయించి వాటి అమలుకై మద్దతు ధరల గ్యారెంటీ చట్టం చేస్తామని, 2022 నాటికి రైతుల ఆదాయం రెట్టింపు చేసి రైతులను ధనవంతులుగా మారుస్తానని చెప్పారు. రైతులు తమ పంటలను నిలువ చేసుకొని మార్కెట్లో తమకు గిట్టుబాటు ధరకు అమ్ముకునే వెసులుబాటు కల్పించి మార్కెట్లో దళారీ వ్యవస్థను లేకుండా చేస్తామన్నారు. అధికారంలోకి వచ్చిన కొద్ది రోజులకే కార్పొరేట్ వ్యవసాయ నల్ల చట్టాలను తీసుకువచ్చి రైతులకు గుదిబండగా మార్చారు. దేశ రైతాంగం కార్పొరేట్ వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఢిల్లీ కేంద్రంగా ఉద్యమించి సాక్షాత్తు దేశ ప్రధాని నరేంద్ర మోడీ క్షమాపణ కోరుతూ నల్ల చట్టాలను రద్దు చేస్తున్నట్లు ప్రకటించారన్నారు. వీటి స్థానంలో దొడ్డిదారిన మళ్లీ కార్పొరేట్ అనుకూలమైనటువంటి నూతన జాతీయ మార్కెట్ విధాన బిల్లును ఆమోదింప చేసుకోవడం జరిగిందన్నారు. దేశంలో దాదాపు 54 శాతం ఉపాధి కల్పిస్తున్న వ్యవసాయ రంగాన్ని మరింత సంక్షోభంలో నట్టే విధంగా నరేంద్ర మోడీ విధానాలు ఉన్నాయని వీటిని వెంటనే ఉపసంహరించుకొని దేశ రైతాంగాన్ని తాము పండించిన పంటలకు మద్దతు ధరలు నిర్ణయిస్తూ గ్యారెంటీ చట్టం చేయాలన్నారు. కార్మికులు పోరాడి సాధించుకున్న చట్టాలను నరేంద్ర మోడీ ప్రభుత్వం రద్దుచేసి కార్పొరేట్లకు, బడా పెట్టుబడిదారులకు అనుకూలమైనటువంటి 4 లేబర్ కోడ్స్ ను తీసుకురావడం కార్మికుల హక్కులను కాలరాయడమేనన్నారు. కార్మిక, కర్షక,వ్యవసాయ కూలీల, అసంఘటిత కార్మిక ల నష్టం చేసే విధానాలకు వ్యతిరేకంగా జరిగే మే 20న నిరసన కార్యక్రమంలో కార్మికులు, రైతులు, ప్రజలు,ప్రజాస్వామ్యవాదులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత ఐక్య రైతు సంఘం (ఏఐయుకేఎస్) మండల కార్యదర్శులు కొండన్న, కమిటీ సభ్యుల బోడు కిష్టప్ప ఆయా గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రస్తుతం ఉన్న టెక్నాలజీ యుగంలో విద్యాబోధన సామర్థ్యాలను పెంపొందించేందుకు వేసవి సెలవులలో కూడా ఉపాధ్యాయులకు శిక్షణా కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం హర్షణీయమని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరు గౌతం అన్నారు.





మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మే16(వుదయం ప్రతినిధి): శుక్రవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా నాచారం లోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్ లో ఉపాధ్యాయులకు నిర్వహిస్తున్న ఐదు రోజుల శిక్షణ కార్యక్రమానికి జిల్లా కలెక్టరు హాజరైనారు. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ టెక్నాలజి పరంగా విద్యాబోధన సామర్థ్యాలను పెంపొందించేందుకు విద్యారంగంలో వస్తున్న మార్పులకనుగుణంగా ఉపాధ్యాయులు తమని తాము ఎప్పుడు అప్ డేట్ చేసుకుంటూ విద్యార్థులకు బోధించాలన్నారు. తరగతి గదిలో విద్యార్థులు అందరు ఒకేలా నేర్చుకోలేరు, వారికి ఎలా అవసరమో ఆవిధానాన్ని గ్రహించి విద్యనందించడమే ఉపాధ్యాయుల గొప్పతనమన్నారు. అందుబాటులో ఉన్న టెక్నాలజీని ఇన్ స్టాల్ చేసుకొని నేర్చుకోవాలని ఉపయోగించుకోవాలన్నారు. ఈ శిక్షణలో భాగంగా ఎన్ని పద్దతులలో శిక్షణ ఇవ్వగలరో అన్ని పద్దతులు తెలుసుకొని విద్యార్థులకు అవసరమైన విధంగా భోధించాలన్నారు జిపిటియాప్ వినియోగించుకొని విద్యారంగాన్ని మరింత మెరుగుపరచాలని, అందుకనుగుణంగా ఈ టెక్నాలజీ పై పట్టు సాధించాలన్నారు.

టెక్నాలజీ ద్వారా వ్యక్తిగత సామర్థ్యాన్ని కూడా అభివృద్ధి చేసుకోవాలన్నారు. టెక్నాలజీ విషయంలో మనకంటే పిల్లలే ముందున్నారన్నారు. ఈయాప్ ద్వారా ప్యానల్ ను ఎలా ఉపయోగించాలి, కంటెంట్ ను స్పష్టంగా ఎలా తెలియజేయాలి అనే అవగాహన పెంచుకోవాలన్నారు. మన పిల్లలకు ఉత్తమ ఫలితాలు ఇవ్వడం మనందరి బాధ్యత అని కలెక్టరు అన్నారు. విద్యార్థుల్లో చదవడం, వ్రాయడం వంటి ప్రాథమిక నైపుణ్యాలను పెంచడానికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. అదేవిధంగా విద్యార్థుల పఠణస్థాయిని పెంచాలన్నారు. ఉపాధ్యాయులు ఈ శిక్షణ తరగతులను వినియోగించుకొని, వీటి పై మీ అనుభవాలు, ఆలోచనలు, సలహాలు, సూచనలు తప్పనిసరిగా ఫీడ్ బ్యాక్ ఇవ్వాలని కలెక్టరు కోరారు. అనంతరం ఈ శిక్షణ కార్యక్రమంలో ఉపాధ్యాయుల అనుభవాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.

ఈ కార్యక్రమంలో విద్యాశాఖ జాయింట్ డైరెక్టరు మదన్ మోహన్, జిల్లా విద్యాశాఖాధికారి విజయలక్ష్మి, ఉప్పల్ తహాసీల్దారు వాణి, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి మహబూబ్ నగర్ ఎస్సీ 57 ఉప కులాల జిల్లా అధ్యక్షుడు హెూలియ దాసరి ఆకుల రామచంద్రుడుకు కృతజ్ఞతలు

## తెలిపారు ధోంబర కులస్తులు



(గద్వాల మే 16 వుదయం ప్రతినిధి) జోగులాంబ గద్వాల జిల్లాలో గత 30 సంవత్సరాలుగా ధోంబర కులం వారికి ఎస్సీ కులం సర్టిఫికెట్స్ లేనందువలన, వారి పిల్లల భవిష్యత్తు ఇబ్బంది పడిన పరిస్థితులలో వారి యొక్క దొంబర రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు, ఉమ్మడి మహబూబ్ నగర్ ఎస్సీ 57 ఉప కులాల జిల్లా అధ్యక్షుడు హెూలియ దాసరి ఆకుల రామచంద్రుడు స్పందించి, వారి యొక్క సమస్యలను విని,ఎంఆర్ఓ ఆఫీస్ నందు, వారి యొక్క సమస్యలను ఎంఆర్ఓకు వినిపించి,కొన్ని నెలలపాటు నిరంతరంగా, వినతి పత్రాలు ఇస్తూ, జీవో కాపీలను ఇస్తూ, దొంబర కులస్తుల జీవన విధానమును, వారి యొక్క స్థితిగతులను వివరిస్తూ నేడు వారికి ఎస్సీ కులం సర్టిఫికెట్స్ రావటానికి కృషి చేసినటువంటి హెూలియ దాసరి ఆకుల రామచందర్,ఎస్సీ 57 ఉప కులాల ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షునికి, మేము ఎంతో రుణం పడి ఉంటామని, ధోంబర కులస్తులు కృతజ్ఞతలు తెలపడమైనది.

ఈ కార్యక్రమంలో ఎస్సి 57 ఉపకులాల రాష్ట్ర ఉపాధ్యక్షులు దొబ్బర దివాకర్ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షులు రామచందర్ గ్రామస్తులు పాల్గొనడం జరిగింది.

# కాంగ్రెస్ పార్టీ బలోపేతం కొరకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

: నాయిని రాజేందర్ రెడ్డి హనుమకొండ శాసనసభ్యులు



మధిర మే 16 (వుదయం ప్రతినిధి) మధిర పట్టణంలో రెడ్డి గార్డెన్స్ నందు మధిర నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణ ఎన్నికల సన్నాహక సమావేశం మధిర పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మిరియాల వెంకటరమణ గుప్తా అధ్యక్షతన నిర్వహించటం జరిగింది . ఈ సమావేశానికి హనుమకొండ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి,ఖమ్మం జిల్లా అధ్యక్షులు పువ్వాళ దుర్గాప్రసాద్ జిల్లా అబ్జర్వర్ బత్తిని శ్రీనివాస్, ముఖ్య అతిథులుగా పాల్గొని కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజా సంక్షేమ పథకాలు అమలు చేయడంలో ముందుందని సంక్షేమ పథకాలు ప్రజలకు అందే విధంగా గ్రామస్థాయి నుండి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ప్రజలకు తెలియజేయాలి అన్నారు. త్వరలో కాంగ్రెస్ పార్టీ సంస్థాగత ఎన్నికలు జరుగుతున్నందున గ్రామస్థాయిలో కాంగ్రెస్ పార్టీలో కష్టపడ్డ ప్రతి ఒక్కరికి పదవులు వస్తాయని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సారథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం మరిన్ని సంక్షేమ పథకాలు అమలు చేయటానికి సిద్ధంగా ఉన్నదని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అర్హులకు అందేలా కృషి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చావా వేణు,మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరం శెట్టి కిషోర్, ఎరుపాలెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి, బోనకల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గాలి దుర్గారావు, చింతకాని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంబటి వెంకటేశ్వరరావు,ముదిగొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొమ్మినేని రమేష్ బాబు వివిధ హెూదాలలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

# నేడు మండలం లో విద్యుత్ అంతరాయం

కాసిపేట మే 16 (వుదయం విలేకరి) కాసిపేట మండలంలోని అన్ని గ్రామాలకు నేడు ఉదయం 09:30 గంటల నుండి మధ్యాహ్నం 11:00 గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని డివిజనల్ ఇంజనీర్ బి.రాజన్న అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ ఎన్.రాజశేఖర్ తెలిపారు కొండాపూర్ ఫీడర్ లో 33 కెవి మరమ్మత్తు పనులు చేపట్టడం జరుగుతుందని అందుకుగాను మండలంలో విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని కావున విద్యుత్ వినియోగదారులు సహకరించాలని వారు కోరారు

# ఇందిరమ్మ ఇండ్లను అర్హులైన నిరుపేదలకు కేటాయించాలి

- సిపిఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో ప్రదర్శన, ధర్నా



కొత్తగూడ మే 16(వుదయం ప్రతినిధి ): ఇందిరమ్మ ఇండ్లను అర్హులైన నిరుపేదలకు కేటాయించాలని సిపిఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి బూర్క బుచ్చి రాములు అన్నారు. ఇందిరమ్మ ఇండ్లను నిరుపేదలకు కేటాయించాలని, ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపుల్లో అధికార పార్టీ నాయకుల జోక్యాన్ని నివారించాలని కోరుతూ సిపిఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రం లో ప్రదర్శన నిర్వహించి తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా అనంతరం మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంగా భూర్కా భూచ్చి రాములు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పారదర్శకమైన ప్రజాపాలన అందిస్తామని చెప్పి ఇందిరమ్మ ఇండ్లను నిరుపేదలకు ఇస్తామని చెప్పి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఈ పథకాన్ని కాంగ్రెస్ పథకంగా మార్చేసిందన్నారు

.గ్రామాల్లో ఇందిరమ్మ కమిటీలను వేసి వెలాంటి పద్ధతులు పాటించకుండా గ్రామపంచాయితీలలో గ్రామసభలు నిర్వహించకుండానే ఇష్టారాజ్యంగా ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపులు చేస్తున్నారన్నారు. గ్రామసభల్లో అర్హులైనా లబ్ధిదారుల పేర్లు చదివి. ఫైనల్ లిస్టుల్లో వారిపేర్లులేకుండా గుట్టు చప్పుడు కాకుండా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో పేర్లు రాయించుకుని ఎమ్మెల్యే ఇంచార్జ్ మంత్రుల సిఫారసులతో లిస్టు ఫైనల్ చేయిస్తున్నారన్నారు. ఇందిమ్మ ఇండ్ల ఎంపికలో భారీగా అవినీతి చోటు చేసుకుంటున్నాయని కావున కాంగ్రెస్ పార్టీ ఏకపక్షంగా ఎంపిక చేసిన ఇందిరమ్మా ఇండ్లను రద్దు చేసి నిరుపేదలైన ఇండ్లులేని వారికి పారదర్శకంగా ప్రమాణాలను పాటించి అర్హులైన వారికి కేటాయించాలని కోరూతున్నామని అన్నారు. ఇందిరమ్మ కమిటీలను రద్దుచేసి ఇండ్ల ఎంపిక భాద్యతను అధికారుల కు అప్పగించాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో యాదగిరి యుగేందర్, మంగన్న,ఆగబోయిన నర్సక్క,గట్టి సురేందర్,భూక్య శంకర్,పసునూరి రాజమల్లు,గుగ్గిళ్ల వెంకన్న,గజ్జి సోమన్న,బానోత్ మోహన్,జంగా సదయ్య,వెంకన్న,మాచర్ల జంపయ్య పూర్ణ చందర్ లునవత్ రాజేందర్,శ్రీను,నిర్మల అయిలబోయిన నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# వన మహోత్సవంలో భాగంగా నర్సరీ పరిశీలన...

మున్సిపల్ కమిషనర్ టీ మోహన్



మెట్ పల్లి మే 16 (వుదయం విలేఖరి) మెట్పల్లి మున్సిపల్ కమిషనర్ టీ మోహన్ రేగుంట లో ఉన్నటువంటి నర్సరీని శుక్రవారం పరిశీలించి హరితహారం సిబ్బందికి గ్రీన్ ఆ ప్రాన్ లను అందజేశారు అనంతరం కమిషనర్ మాట్లాడుతూ వచ్చే వర్షాకాలంలో మొక్కలు నాటడానికి బ్యాగ్ ఫీలింగ్స్ చేసి నారు వేయడం జరుగుతుందని తెలిపారు నర్సరీ లో ఉన్నటువంటి మొక్కలను పరిశీలించి ఎండాకాలం దృష్ట్యా మొక్కలకు నీడ ఉండేందుకు గ్రీన్ మ్యాట్ ఏర్పాటు చేశారు నర్సరీలో పని చేసే హరితహారం సిబ్బందికి గ్రీన్ ఆ ప్రాన్ లను అందజేయడం జరిగిందన్నారు హరితహారం సిబ్బంది నిర్వహించే విధులలో నిర్లక్ష్యం వహించినచో కఠిన చర్యలు తీసుకోబడునని తెలిపారు ఈ కార్యక్రమంలో మేనేజర్ వెంకటలక్ష్మి డిఈ నాగేశ్వరరావు సానిటరీ ఇన్స్పెక్టర్ రత్నాకర్ జూనియర్ అసిస్టెంట్ విజయ్ ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు మోజీబ్ అశోక్ అనిల్ హరితహారం సిబ్బంది పాల్గొన్నారు

# అదన కలెక్టర్ బి ఎస్ లతను మర్యాదపూర్వకంగా కలిసిన పద్మశాలి నేతలు...



కోరుట్ల మే 16 (వుదయం ప్రతినిధి) కోరుట్ల మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్ జగిత్యాల జిల్లా మదన కలెక్టర్ బిఎస్ లత ని శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసిన తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ రుద్ర శ్రీనివాస్ రాష్ట్ర కార్యదర్శి జిల్లా ధనుంజయ్ కోరుట్ల పద్మశాలి కులోన్నతి సంక్షేమ సంఘం అధ్యక్షులు గుంటుక ప్రసాద్ కోరుట్ల పట్టణ 32 వ వార్డు మాజీ కౌన్సిలర్ జిందం లక్ష్మీనారాయణ పద్మశాలి కులోన్నతి సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి బండ్ల రవికుమార్ కోశాధికారి అందే రాజ్ కుమార్ కొండ బత్తిని శ్రీహరి తదితరులు పాల్గొన్నారు

# మద్యం సేవించి వాహనం నడిపితే జరిమానా జైలు శిక్ష తప్పదు...

**మద్యం సేవించి వాహనం నడిపిన కేసులో ఒకరికి ఐదు రోజుల జైలు శిక్ష...**

జగిత్యాల మే 16 (వుదయం ప్రతినిధి) జిల్లా సుపరిండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు ట్రాఫిక్ ఎస్ఐ మల్లేష్ తన సిబ్బందితో కలిసి స్థానిక న్యూ బస్టాండ్ చౌరస్తాలో డ్రంక్ అండ్ పరీక్షలు నిర్వహిస్తున్న సమయంలో ఆంధ్రప్రదేశ్ భీమవరం కు చెందిన దేవాండ్ల శ్రీధర్ (27) అనే వ్యక్తి 482 ఎంజి/100 ఎంఎల్ ఆల్కహాల్ స్థాయి ద్వారా పట్టుబడగా అతనిపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసు నమోదు చేసి స్పెషల్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ సెకండ్ క్లాస్ జి కరుణాకర్ ముందు హాజరు పరచగా అతనికి ఐదు రోజుల జైలు శిక్ష విధించడం జరిగింది అనంతరం ట్రాఫిక్ ఎస్ఐ మల్లేష్ మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడపడం వలన వారు ప్రమాదాలు ఎదుర్కోవడమే కాకుండా ఇతరుల ప్రాణాలకు హాని కలగడం జరుగుతుంది కావున దీనిని తీవ్రంగా పరిగణిస్తూ అందరూ ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ వాహనాలు నడపాలని లేనియెడల కఠిన చర్యలు తప్పవని సూచించారు

# లక్ష్యాలకు అనుగుణంగా ప్రగతి సాధించాలి

**జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్**



నారాయణపేట టౌన్ మే16(వుదయం ప్రతినిధి) నిర్దేశించిన లక్ష్యాల( టార్గెట్ ల) కు అనుగుణంగా ప్రగతి సాధించాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో కలెక్టర్ వైద్య ఆరోగ్యశాఖ పై సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. జయచంద్ర మోహన్, డా. జయచంద్ర మోహన్, డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ డా. శైలజ, ప్రోగ్రాం అధికారులు, కోఆర్డినేటర్లతో ఆరోగ్య కార్యక్రమాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాబోయే వర్షాకాలంలో పరిసరాల పరిశుభ్రత, నీటి ద్వారా ప్రభలే వ్యాధుల సంక్రమణ కాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. అలాగే జాతీయ కార్యక్రమాలైన క్షయ,లెప్రసీ, మలేరియా, ఎన్.సి.డి వంటి వ్యాధులను నివారించడానికి లక్ష్యాలకు తగ్గట్టు ప్రగతి సాధించే విధంగా ప్రతి ప్రోగ్రాం అధికారి దృష్టి సారించాలని సూచించారు. హెల్త్ వెల్నెస్ సెంటర్లు ఎన్ని ఉన్నాయి?ఎన్ని నిర్మాణాలు పూర్తయ్యాయి? నిర్మాణ దశలో ఎన్ని ఉన్నాయి? మొదలైన వివరాలు అడిగి తెలుసుకున్నారు. నిర్మాణాలు మొదలు పెట్టని సెంటర్ ల పై తొందరగా ప్రణాళిక రూపొందించి నిర్మాణాలు ప్రారంభించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆమె ఆదేశించారు. శ్యామ్, మ్యామ్ పిల్లలపై దృష్టి సారించి వారి ఆరోగ్య స్థితిలో మెరుగు పరిచే విధంగా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు.
సమీక్షలో ప్రోగ్రాం అధికారులు డాక్టర్ సుధేష్ణ, డాక్టర్ అనూష, ప్రోగ్రాం కోఆర్డినేటర్లు అశోక్ కుమార్, ఎం పి హెచ్ ఈ ఓ లు విజయ్ కుమార్, గోవిందరాజు, డిపిఓ బిక్షపతి, ఎన్కోస్ క్వాలిటీ మేనేజర్ గౌతమ్, టి బి సూపర్ వైజర్ శ్రీధర్, ఎల్డీ కంప్యూటర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ఈ.ఎం.ఆర్.ఐ. గ్రీన్ హెల్త్ సర్వీస్ నూతన మేనేజర్ గా : పి శివకుమార్



అన్నపురెడ్డి పల్లి మే16(వుదయం ప్రతినిధి): ఈ.ఎం.ఆర్.ఐ. గ్రీన్ హెల్త్ సర్వీసెస్ సంస్థ ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రోగ్రాం మేనేజర్ భూమా నాగేందర్ గారు బదిలీపై వెళ్ళడం తో నూతనంగా పి శివకుమార్ ఉమ్మడి ఖమ్మం జిల్లా(ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం) ప్రోగ్రాం మేనేజర్ గా బాధ్యతలు స్వీకరించడం జరిగింది.108 (అత్యవసర సేవలు) మరియు,102 (అమ్మ ఒడి),1962 (పశు సంచార) వాహనాలు,పార్థివ వాహనాల సేవలు అన్నింటికీ గాను ప్రోగ్రాం మేనేజర్ శివకుమార్, పర్యవేక్షణలో నడపబడుతాయి. ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలు ఈ అత్యవసర సేవలను అందరూ సద్వినియోపరుచుకోగలరని తెలియజేయడం జరిగింది నూతన ప్రోగ్రాం మేనేజర్ గారికి అన్నపురెడ్డిపల్లి 108 సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేశారు....

## షిర్డీ సాయినాధుని దీవెనలతో ప్రజాసేవలో మరింత ముందుకు వెళ్తా ఎమ్మెల్యే జారె



దమ్మపేట, (వుదయం ప్రతినిధి) : భద్రాద్రి కొత్తగూడెం జిల్లాఅశ్వారావుపేట శాసనసభ్యులు జారె ఆదినారాయణ తన కుటుంబ సభ్యులతో కలిసి మహారాష్ట్రలోని షిర్డీ వెళ్లి శ్రీ సాయిబాబా దర్శనం చేసుకున్నారు. ఆలయంలో పూజలు నిర్వహించి మన నియోజకవర్గ ప్రజల ఆరోగ్యం అభివృద్ధి కోసం బాబా దీవెనలు కోరారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన ప్రాంత ప్రజలంతా సుఖంగా ఆరోగ్యంగా ఉండాలని ప్రతి ఒక్కరికీ మంచి జరగాలని ఆ సాయి నాధుడిని ప్రార్థించానన్నారు అదేవిధంగా షిరిడి సాయి నాధుని దీవెనలతో ప్రజా సేవలో మరింత ముందుకు వెళతానని ఆయన అన్నారు

# ధాన్యం కొనుగోళ్ల పురోగతిపై కలెక్టర్లతో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్




రంగారెడ్డి జిల్లా. మే16(వుదయం ప్రతినిధి): వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు, పౌర సరఫరాల శాఖ ప్రధాన కార్యదర్శి డి.ఎస్.చౌహాన్ తదితరులు పాల్గొన్నారు.యాసంగి లోనూ రికార్డ్ స్థాయిలో ధాన్యం దిగుబడి 60.14 లక్షల ఎకరాల్లో వరి ధాన్యం సాగు 129.35 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి అంచనా 70.13 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోళ్ల ప్రభుత్వ లక్ష్యం ఇప్పటికే 50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోళ్లు చేసామన్నారు.2023 రబీ సీజన్ లో మే15 నాటికి 25 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేస్తే, ఈ రబీ సీజన్ లో అదే మే 15 నాటికి 50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోళ్లు ముందెన్నడూ లేని రీతిలోపెద్ద సంఖ్యలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసామన్నారు.యాసంగి ధాన్యం కొనుగోలకు 8,348 కొనుగోలు కేంద్రాలు 2021-22 రబీ సీజన్ తో పోలిస్తే ఈ రబీ సీజన్ లో అధికంగా1,739 కేంద్రాలు ఏర్పాటు చేసామన్నారు.ధాన్యం దిగుబడి రికార్డు స్థాయిలో పెరగడంతో కొనుగోలు కేంద్రాల పెంపు చేయడం జరిగిందన్నారు.ధాన్యం కొనుగోళ్లు ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుందని, తడిసిన ధాన్యాన్ని సైతం కొనుగోలు చేస్తామన్నారు.రైతు సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని రైతుల అభీష్టానికి అనుగుణంగా ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను కలెక్టర్లు క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ పర్యవేక్షించాలని సూచించారు. రానున్న 10,12 రోజులు కొనుగోళ్ల ప్రక్రియలో అధికారులు అప్రమత్తంగా ఉంటూ, క్షేత్ర స్థాయిలో లోపాలు గుర్తించి సత్వరమే పరిష్కరించాలని సూచించారు.ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియపై జరుగుతున్న దుష్ప్రచారాన్ని తిప్పి కొట్టాలని, నిజానిజాలు ప్రజలకు బహిర్గతం చేసి రైతులకు భరోసా కల్పించడంలో కలెక్టర్లు చొరవ తీసుకోవాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్సులో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా నుండి జిల్లా కలెక్టర్ గౌతం, ఇంఛార్జ్ అదనపు కలెక్టరు హరిప్రియ, జిల్లా సివిల్ సప్లై జిఎం సుగుణబాయి, జిల్లా వ్యవసాయాధికారి చంద్రకళ, జిల్లా పౌర సరఫరాల అధికారి తదితరులు పాల్గొన్నారు.

# రోడ్లకు మహర్దశ



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వూ దయం ప్రతినిధి( బోడపాటి వరప్రసాద్ )రామచంద్రపురం నియోజకవర్గం లో రోడ్లకు మహర్దశ పట్టిందని చెప్పవచ్చు పలు రోడ్లకు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ శుక్రవారం శంకుస్థాపన చేశారు గత ప్రభుత్వంలో అస్తవస్థంగా తయారైన రోడ్లనుఒక క్రమంలో అభివృద్ధి చేస్తూరహదారుల నిర్మాణానికి మంత్రి సుభాష్ పెద్దపీట వేస్తున్నారు ఇందులో భాగంగా ప్రాధాన్యత క్రమంలో ఆయా రోడ్లను అభివృద్ధి చేస్తున్నారుగ్రామీణ ప్రాంతాల అభివృద్దే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తెలిపారు. శుక్రవారం కే గంగవరం మండలంలోని పలు గ్రామాలలో బీటీ రోడ్ల నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. కే గంగవరం మండలంలోని గంగవరం గ్రామం ఆర్ అండ్ బి రోడ్డు నుండి పెద్దింశెట్టి వారి పాలెం , కోటిపల్లి ఆర్ అండ్ బి రోడ్డు నుండి కోట , కోట గ్రామంలోని ఆర్ అండ్ బి రోడ్డు నుండి రాజువారి కోట , బట్లపాలిక గ్రామం నుండి కావూరి వారిపేట రోడ్డు , ఎర్రపోతవరం గ్రామం నుండి రాళ్లగుంట గ్రామం వరకు సుమారు 4 కోట్ల 50 లక్షల రూపాయల ఉపాధి హామీ నిధులతో నిర్మిస్తున్న బీటీ రోడ్లకు మంత్రి శంకుస్థాపన చేసి ఫైలాన్ ను ఆవిష్కరించారు.
ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల అభివృద్దే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాలలో ఉపాధి కల్పించడంతోపాటు గ్రామీణ ప్రాంతాల మధ్య కనెక్టివిటీని మెరుగుపరచడమే లక్ష్యంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పనిచేస్తున్నాయన్నారు. రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలు చేయడంతో పాటు అభివృద్ధి కూడా జరిగేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించి త్వరితగతిన పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులను మంత్రి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఏఈ యేసు రత్నం, వాసంశెట్టి సత్యం,కే గంగవరం సర్పంచ్ కోటి లక్ష్మీనరసమ్మ, , ప్రజా ప్రతినిధులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతితో భూ సమస్యల కు శాశ్వత పరిష్కారం

**-మంత్రి సభా ఏర్పాట్లను పరిశీలించిన ప్రభుత్వ విప్ అడ్లూరి**





ధర్మపురి మే 16(వుదయం విలేకరి): భూ భారతి తో భూ సమస్యలకి శాశ్వత పరిష్కారం లభిస్తుందని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. శనివారం రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి బుగ్గారం మండలంలో నిర్వహించే భూ భారతి సమావేశంలో పాల్గొన నుండగా జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్,ఎస్పీ అశోక్ కుమార్, డిఎస్పి రఘుచందర్,ఆర్డీఓ మధు సూదన్, నాయకులు, అధికారులతో కలిసి ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ధరణి పేరుతో ఒక పోర్టల్ తీసుకువవచ్చి రైతులను తీవ్రంగా ఇబ్బందులకు గురి చేశారని, కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ధరణి నీ నిలిపివేసి రైతులకు అందరికీ అందుబాటులో ఉండే విధంగా భూ భారతిని సీఎం రేవంత్ రెడ్డి అంబేద్కర్ జయంతి రోజు సందర్భంగా అమలులోకి తీసుకువచ్చారని భూ భారతి తో భూ సమస్యలకి శాశ్వత పరిష్కారం లభిస్తుందని దీనిలో భాగంగా అవగాహన కోసం ధర్మపురి నియోజకవర్గంలో బుగ్గారం మండలాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేయడం చేసినట్లు తెలిపారు.గత ప్రభుత్వంలో ధరణి కారణంగా భూమికి సంబంధించి ఏమైనా పొరపాట్లు ఉంటే వాటిని సరిచేసుకునే అవకాశం ఆర్డీవో దగ్గర గాని,ఎమ్మార్వో దగ్గర ఉండేది కాదని,కాని భూ భారతి ద్వారా అధికారులు ప్రజల ద్వారా నేరుగా అర్జిలు తీసుకొని వాటిని పరిష్కరించడం జరుగుతుందని, రైతుల నుండి మరిన్ని సూచనలు సలహాలు నేరుగా తెలుసుకోవాలనే రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ బుగ్గారం మండలానికి రావడం జరుగుతుందని ఈ కార్యక్రమానికి రైతులు, ప్రజలు హాజరు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కృష్ణ చైతన్య, బుగ్గరాం తహశీల్దార్ ఎంఎ మాజిద్, సిఐ రాం నరసింహారెడ్డి,ఎస్సై లు ఉదయ్ కుమార్,శ్రీధర్ రెడ్డి,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి తరలిస్తున్న వ్యక్తి అరెస్ట్

ఆదిలాబాద్, మే16(వుదయం ప్రతినిధి): ఆదిలాబాద్ జిల్లా భీంపూర్ మండలంలో ఎండు గంజాయి తరలిస్తున్న వ్యక్తిని ఎక్సైజ్ అధికారులు శుక్రవారం అరెస్టు చేశారు. మండలంలోని అర్లి టీ గ్రామంలో ఎక్సైజ్ పోలీసులు దాడులు నిర్వహించగా, ఆ గ్రామానికి చెందిన భణ కొండ అశోక్ వద్ద 4 కిలోల సగం ఎండు గంజాయి పట్టు బడింది. ఆయనను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించిన్నట్లు ఎక్సైజ్ సీఐ విజేందర్ తెలిపారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్, ఎచ్ సీ సుధామ్, తనజీ, కానిస్టేబుళ్లు ఉన్నారు.

### మంత్రుల కాన్వాయ్ అడ్డుకునే యత్నం

బోథ్, మే16(వుదయం ప్రతినిధి): భూ భారతి అవగాహన సదస్సులో పాల్గొనేందుకు కుంటాల మండల కేంద్రానికి వచ్చిన మంత్రులు పొంగులేటి, సీతక్క కాన్వాయ్ ను బీఆర్ఎస్ నాయకులు శుక్రవారం అడ్డుకునే ప్రయత్నం చేశారు. పోలీసులు వారిని అరెస్ట్ చేసి స్టేషన్కు తరలించారు. వడ్ల కొనుగోలులో ప్రభుత్వ జాప్యం చేస్తోందని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చాలని డిమాండ్ చేశారు.

## మామిడి మొక్కలు ధ్వంసం చేశారని ఫిర్యాదు

కరీంనగర్, మే16(వుదయం ప్రతినిధి): భీమారం శివారు సర్వేనెంబర్ 16 లోని తన రెండు ఎకరాల్లో నాటిన మామిడి మొక్కలను గ్రామానికి చెందిన తండ్రి కొడుకు కొత్తపల్లి రమేష్ రెడ్డి, మణికంఠ ధ్వంసం చేశారని రైతు బొంతల లింగయ్య పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. వ్యవసాయ భూమిని గతంలో రమేష్ రెడ్డి వద్ద కొనుగోలు చేసి సాగు చేస్తున్నాను తనకు అమ్మిన భూమికి ధరలు పెరగడంతో రమేష్ రెడ్డి అనేకసార్లు ఇబ్బందులు గురి చేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు.

## అరెస్టులు సరికాదు

సిరిసిల్ల, మే16(వుదయం ప్రతినిధి): పెండింగ్ బిల్లులు చెల్లించకుండా తమను అరెస్ట్ చేయడం సరికాదని రాజన్న సిరిసిల్ల జిల్లా మాజీ సర్పంచుల అధ్యక్షుడు దుమ్ము అంజయ్య శుక్రవారం అన్నారు. పెండింగ్ బిల్లుల కోసం యూనియన్ పిలుపు మేరకు హైదరాబాద్ వెళ్తుండగా అరెస్ట్ చేసినట్లు తెలిపారు. తమకు న్యాయంగా రావలసిన బిల్లులు చెల్లించకుండా అరెస్ట్ చేయడం ఏమిటని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.

# జర్నలిస్టుగా నిబద్ధతగా పనిచేసిన తాహెర్

**-టి యు డబ్ల్యూ జె (హెచ్ 143) నాయకులు**

**-జర్నలిస్ట్ తాహెర్ కు ఘన నివాళి**



నాగర్ కర్నూల్ మే 16 (వుదయం ప్రతినిధి) రాష్ట్రీయ సహారా ఉర్దూ దినపత్రిక నాగర్ కర్నూల్ నియోజకవర్గ ఇన్చార్జ్ మహమ్మద్ తాహిర్ నిజామీ జర్నలిస్టుగా నిబద్ధతగా వ్యవహరించే వారిని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (హెచ్ 143) నాయకులు అన్నారు. గురువారం రాత్రి మరణించిన నాగర్ కర్నూల్ నియోజకవర్గానికి చెందిన రాష్ట్రీయ సహారా ఉర్దూ దినపత్రిక రిపోర్టర్ మహమ్మద్ తాహిర్ నిజామి భౌతిక కాయానికి ఆ సంఘం తరఫున ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర నాయకులు అబ్దుల్లా ఖాన్, జాతీయ నాయకుడు ఉమా శంకర్, టి యు డబ్ల్యూ (హెచ్ 143 ) జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్ రావు, ప్రధాన కార్యదర్శి రాజేష్ గౌడ్, తెలంగాణ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్ సంఘం జిల్లా అధ్యక్షుడు ఖానాపురం ప్రదీప్ ఆధ్వర్యంలో ఘన నివాళులు అర్పించి జర్నలిస్టులుగా ఆయన అందించిన సేవలను కొని ఆడారు. వీరితోపాటు యూనియన్ నాయకులు స్థానిక జర్నలిస్టులు, ఏటిగడ్డ వెంకటేష్, మొహమ్మద్ సాదిక్,జంగిటి రాజేష్, మహమూద్, 19 టీవీ శేఖర్,మహమ్మద్ రియాజ్ తదితరులు ఉన్నారు.

# బాలరాజు గూడెంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు




దమ్మపేట, (వుదయం ప్రతినిధి): వ్యవసాయ విశ్వవిద్యాలయం వారి "రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు" కార్యక్రమం శుక్రవారం రోజు దమ్మపేట మండలం లోని బాలరాజు గూడెం లో దిగ్విజయం గా జరిగింది. ఈ కార్యక్రమానికి వ్యవసాయ కళాశాల అధ్యాపకులు డాక్టర్ పావని, డాక్టర్ కృష్ణ తేజ, అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ రవి కుమార్, వ్యవసాయ అధికారి చంద్రశేఖరరెడ్డి , పంచాయతి సెక్రటరీ - వెంకటేశ్వర రావు మరియు మాజీ సర్పంచ్ శ్రీనివాస్, ఉప సర్పంచ్, సారప్ప, హాజరు అయ్యారు. ఆర్ ఎం ఎస్ కార్యక్రమంలోని 6 ముఖ్యాంశాలను శాస్త్రవేత్తలు మరియు అధికారులు రైతులకి తెలియచేసారు. పొలం లో సాగు ఖర్చు తగ్గించుకునే మార్గాలు ఎన్నుకోవడానికి ప్రయత్నించాలని కోరారు. రైతులు సాగులో మెళుకువలను తెలుస్కోడానికి ఎల్లప్పుడూ అధికారుల మీదే ఆధారపడాల్సిన అవసరం లేదని, విశ్వ విద్యాలయం వారు ప్రచురించే "వ్యవసాయం దిక్సూచి" ని చదివినా సరిపోతుందని తెలియచేసారు. మోతాదుకు మించి వాడే రసాయనిక ఎరువులు విషం తో సమానమని అన్నారు. వర్షాధారం గా పండించే పంటలు పండించేటప్పుడు అధికారుల సలహాలు తెసుకోవాలని. జాతీయా స్థాయి లో భూగర్భ జలాలు అతి తక్కువ ఉన్న మండలంలో దమ్మపేట ఒకటని తెలియచేసారు. సబ్సిడీలు, మునగ సాగు, వివిధ పథకాల గురించి తెలియచేసారు. రైతులతో కలిసి పనిచేసి వ్యవసాయ అభివృద్ధి సహించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అని, వ్యయసాయ కళాశాల రైతులకి ఎప్పుడూ అందుబాటులో ఉంటూ రైతాంగానికి సేవ చేస్తూనే ఉంటుందని వారు తెలియజేశారు ,

## సరికొత్తగా సాగు చేసేలా ప్రతి రైతు ఆలోచించాలి

దుబ్బాక, మే16(వుదయం ప్రతినిధి): వరి, పత్తి, మొక్కజొన్న పంటల సాగు కాకుండా సరికొత్తగా సాగు చేసేలా ప్రతి రైతు ఆలోచించాలని జిల్లా కలెక్టర్ మనుచౌదరి అన్నారు.
అక్కన్నపేట మండల పరిధిలోని కుందనవానిపల్లిలో ప్రసిద్ధ రైతు ఉత్పత్తిదారుల కంపెనీ లిమిటెడ్ ఆధ్వర్యంలో సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా సుమారు 40 రైతు ఉత్పత్తిదారుల సంఘాలున్నాయన్నారు. అక్కన్నపేట మండలంలోని ప్రసిద్ధ, సహస్ర సంఘాల ద్వారా సరికొత్త వంట సాగు వైపు దృష్టిసారించామన్నారు.

# డెంగ్యూ వ్యాధి నిర్మూలించడమే వైద్య బృందం లక్ష్యం.

**జాతీయ డెంగ్యూ దినోత్సవ ర్యాలీ అవగాహన.**

**ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారిని డాక్టర్ జ్యోతి.**





ఖానాపురం మే16(వుదయం ప్రతినిధి): డెంగ్యూ వ్యాధిని నిర్మూలించడమే వైద్య బృందం లక్ష్యమని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారిని డాక్టర్ జ్యోతి మండల ప్రజలకు తెలిపారు. మండల కేంద్రంలోని జాతీయ డెంగ్యూ దినోత్సవం సందర్భంగా భారీ ర్యాలీ నిర్వహించి అనంతరం అవగాహన కల్పించినట్లు వైద్య అధికారిని తెలిపారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారిని మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మే 16వ తేదీన జాతీయ డెంగ్యూ దినోత్సవంగా పాటిస్తారని తెలుపుతూ,భారతదేశంలో ప్రతి సంవత్సరం డెంగ్యూ కేసుల సంఖ్య పెరుగుతున్నందున జాతీయ డెంగ్యూ దినోత్సవం సందర్భంగా వ్యాధి పట్ల వైద్య బృందానికి ప్రజలకు అవగాహన కల్పించడం కోసమే జాతీయ డెంగ్యూ దినోత్సవం నిర్వహిస్తున్నట్లు వైద్య అధికారిని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ రాజయ్య, లీలా, సబ్ యూనిట్ ఆఫీసర్ నంద,హెల్త్ సూపర్వైజర్స్ దామోదర్ రెడ్డి, దేవిక, నర్సింగ్ ఆఫీసర్స్ చిన్ని, సబితా, ఫార్మసిస్ట్ శ్రీనివాసచారి, హెల్త్ అసిస్టెంట్స్ గొడిశాల భాస్కర్, బద్రునాయక్, ఏఎన్ఎంలు రాగం సునీత, జ్యోతి, మేరీ, వినోద, రజిత, భార్గవి, ఆశాలు విజయ, సంధ్య, సబిత, రఫీనా, సునీత, శాంత, భవాని,శారద తదితరులు పాల్గొన్నారు.

# రజక సంఘం పట్టణ అధ్యక్షుడిని సన్మానించిన మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్



పెద్దపల్లి జిల్లా, మే 16 (వుదయం), ప్రతినిధి: రాజకీయ, సామాజిక రంగాల్లో సేవలకెప్పుడూ ప్రాధాన్యం ఇచ్చే బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత బొడ్డుపల్లి రామ్మూర్తి ఇటీవల రజక సంఘం పెద్దపల్లి పట్టణ అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయనకు పట్టణంలో ఘన సన్మానం అందించారు.మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ దాసరి మమతా ప్రశాంత్ రెడ్డి, పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉప్పు రాజ్ కుమార్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పట్టణ కుటుంబ సభ్యులు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా మమతా రెడ్డి మాట్లాడుతూ, రజక సంఘం పట్టణ అధ్యక్ష పదవికి రెండు సంవత్సరాల కాలపరిమితి ఉన్నట్లు పేర్కొన్నారు. ఈ కాలంలో సమాజంలో మంచి పేరు తెచ్చుకునేలా ముందుకెళ్లాలని ఆమె అభినందనలు తెలిపారు.కార్యక్రమంలో బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఉప్పు రాజ్ కుమార్, బహుజన రక్షణ సమితి జిల్లా అధ్యక్షుడు అల్వాల రాజేందర్, మాజీ కౌన్సిలర్లు బిక్షపతి, శ్రీధర్, వెన్నం రవీందర్, మధు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ భూ నీలా సమేత వెంకటేశ్వరస్వామి ఆలయంలో శ్రీ చక్ర లక్ష్మీదేవి హెూమం పూజలు.

**-12వ పుష్కర బ్రహ్మోత్సవాలలో భాగంగా.**



ఖానాపురం మే 16 (వుదయం ప్రతినిధి) మండలంలోని బుధరావుపేట గ్రామంలోని శ్రీ భూ నీల నవేత వెంకటేశ్వరస్వామి ఆలయంలో 12వ పుష్కర బ్రహ్మోత్సవాల్లో భాగంగా మూడవరోజు శ్రీ చక్ర లక్ష్మీదేవి హెూమ%శీ% పూజలను ఆలయ అర్చక స్వామి వేణుగోపాలస్వామి ఆధ్వర్యంలోని అర్చక బృందం శ్రీ చక్ర లక్ష్మీదేవి హెూమం పూజలను భక్తి శ్రద్ధతో అర్చక బృందం నిర్వహిస్తుండగా హెూమం పూజలో కూర్చున్న దంపతులతోపాటు శ్రీ చక్ర లక్ష్మీదేవి హెూమం పూజలను చూస్తున్న భక్తులు ప్రజలు హనుమాన్ స్వాములు ఆలయ కమిటీ పరవశించిపోయారు. హెూమం పూజల అనంతరం అర్చక బృందం హెూమ%శీ% పూజలో కూర్చున్న దంపతులతో పాటు హనుమాన్ స్వాములకు భక్తులకు ప్రజలకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. అనంతరం అన్నదానంను దేవినేని వేణుకృష్ణలక్ష్మీ దంపతులు, దేవినేని హరికృష్ణస్రవంతి దంపతులు ఆంజనేయ స్వాములకు హెూమ దంపతులకు భక్తులకు ప్రజలకు అన్నదానం నిర్వహించారు. శ్రీ చక్ర లక్ష్మీదేవి హెూమ పూజలో కూర్చున్న దంపతులు ఆలయ కమిటీ అధ్యక్షుడు మహాలక్ష్మి వెంకటనర్సయ్యసుజాత దంపతులు, ఆలయ కమిటీ సహాయ కార్యదర్శి చెడిపాక ఉపేందర్ ఉమాదేవి దంపతులు, మాజీ ఎంపీటీసీ బీక్కి లింగమ్మమురళీ దంపతులు, గట్ల సుదర్శన్ జయమ్మ దంపతులు, మహాలక్ష్మి గోవర్ధన్ శిరీష దంపతుల తోపాటు మరికొంత మంది హెూమం పూజలో పాల్గొన్నారు

## బక్రీద్ పండుగ సందర్భంగా పోలీస్ చెక్ పోస్ట్ ప్రారంభం.

**-చెక్ పోస్ట్ ను సందర్శించిన ఈస్ట్ జోన్ డిసిపి అంకిత్.**
**-ఎస్ఐ సిహెచ్ రఘుపతి.**




ఖానాపురం మే 16 (వుదయం ప్రతినిధి) జూన్ 7న బక్రీద్ పండుగను పురస్కరించుకుని పోలీస్ శాఖ ఉన్నత అధికారుల ఆదేశం మేరకు మండల కేంద్రం శివారు ఎన్ హెచ్ 365 జాతీయ రహదారి హెచ్ పి పెట్రోల్ పంప్ పక్కనే పోలీస్ చెక్ పోస్ట్ ను ఏర్పాటు చేయగా వరంగల్ ఈస్ట్ జోన్ డిసిపి చెక్ పోస్ట్ ని సందర్శించి పోలీస్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. అనంతరం పోలీస్ స్టేషన్ ని సందర్శించి స్టేషన్లోని రికార్డులను కేసులకు సంబంధించి కేసుల పురోగతిని ఎస్ఐని అడిగి తెలుసుకున్నారు. అలాగే స్టేషన్ కు వచ్చిన ఫిర్యాదు దారులతో డిసిపి మాట్లాడి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పోలీస్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. జూన్ 7న బక్రీద్ పండుగ ఉన్నందున పోలీస్ చెక్ పోస్ట్ ను ఏర్పాటు చేసినట్లు తెలుపుతూ గోమాతను రక్షించడమే ఈ చెక్ పోస్ట్ ఉద్దేశమని తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట ఏసిపి పొన్నం రవీందర్ రెడ్డి, దుగ్గొండి, నర్సంపేట సిఐలు సాయిరమణ, రఘుపతిరెడ్డి, స్థానిక ఎస్ఐ సిహెచ్ రఘుపతి, నర్సంపేట, నల్లవెల్లి, దుగ్గొండి హెడ్ కానిస్టేబుల్ పాషా, సాయిలు, స్థానిక పోలీస్ సిబ్బంది సుమన్, సీతారామరాజు, ఎర్రయ్య, సరిత తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకృష్ణ అష్టాంగ యోగ కరపత్ర ఆవిష్కరణ...

**కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు**



మెట్ పల్లి మే 16 (వుదయం విలేఖరి) మెట్పల్లి పట్టణ జువ్వాడి నర్సింగరావు స్వగృహం జువ్వాడి భవన్లో వేల్పుల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో శుక్రవారం శ్రీ కృష్ణ అష్టాంగ యోగ ఎనిమిదవ బ్యాచ్ యోగా నిష్ణాతులైన పూజ్యశ్రీ ఆచార్యులు శ్రీ పోటీ కలింగరాజు గురూజీ శిక్షణ యొక్క కరపత్రం కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు చేతుల మీదుగా ఆవిష్కరించారు అనంతరం జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ పట్టణ గ్రామీణ ప్రజలు వ్యాపారులు ఉద్యోగస్తులు ఆరోగ్య అభిమానులు ఆధ్యాత్మికత కోసం మీరందరూ కూడా విచ్చేసి 8వ బ్యాచ్లో ఉదయం ఒక బ్యాచ్ సాయంత్రం రెండో బ్యాచ్ ఉంటుంది ప్రతి ఒక్కరూ ఎస్సారెస్పీ గార్డెన్లో జరిగే శిక్షణ కేంద్రంలో పాల్గొని ఆరోగ్య వంతులుగా అవుతారని అలాగే యోగా ద్వారా మానసిక ఉల్లాసం ఉంటుందని తప్పకుండా ప్రతి ఒక్కరు ఈ శిక్షణ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకొని ఇట్టి శిక్షణ కేంద్రంలో పాల్గొనాలన్నారు ఈకార్యక్రమంలో మెట్పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జెట్టి లింగం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిప్పిరెడ్డి అంజిరెడ్డి సేవాదళ్ జిల్లా అధ్యక్షులు నాయిని సురేష్ కోరుట్ల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ముక్కెర చంద్రశేఖర్ వేల్పుల శ్రీనివాసరావు యూత్ అధ్యక్షులు జెట్టి లక్ష్మణ్ పన్నాల మాధవరెడ్డి మహేందర్ తదితరులు పాల్గొన్నారు

## పీ సీ ఆర్ పౌండేషన్ ఆధ్వర్యంలో బియ్యం అందజేత



జన్నారం, మే 16(వుదయం విలేకరి) జన్నారం మండలం కేంద్రంలో రానున్న హనుమాన్ జయంతి సందర్భంగా పోనకల్ సుందరయ్యనగర్ లో గల ఆంజనేయ స్వామి ఆలయం కు పీసీఆర్(పూర్ణచందర్ రావు) పౌండేషన్ ఆధ్వర్యంలో 50 కేజీల బియ్యాన్ని ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పూర్ణచంద్రావు పౌండేషన్ వ్యవస్థాపకులు ముడుగు ప్రవీణ్ కుమార్, పౌండేషన్ సభ్యులు, పొనకల్ మాజీ ఎంపిటిసి రాగుల శంకర్, ప్రశాంత్, కుమార్, గంగన్న, గ్రామస్తులు నిరోషా, విజయ, జయ, కవిత, తదితరులు పాల్గొన్నారు

## కొనుగోలు ప్రక్రియలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు,

**జిల్లా కలెక్టర్ సంతోష్**



నాగర్ కర్నూల్ మే 16(వుదయం ప్రతినిధి) శుక్రవారం అచ్చంపేట పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డుకు రైతులు తీసుకువచ్చిన వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. అకాల వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో మార్కెట్లో అధికారులు తీసుకుంటున్న జాగ్రత్తలను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అకాల వర్షాల ప్రభావం నుంచి ధాన్యాన్ని రక్షించేందుకు రైతులు టార్పాలిన్ కప్పి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎక్కడైనా వర్షం వల్ల తడిసిన ధాన్యాన్ని ఆరబెట్టి, పాడి క్లీనర్ ద్వారా శుభ్రపరచి కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కొనుగోలు కేంద్రాల నిర్వహణ, సిబ్బంది పనితీరు, ధాన్యం నాణ్యత, రైతుల అవసరాలు, డబ్బు చెల్లింపులు తదితర అంశాలను క్షుణ్ణంగా కలెక్టర్ పరిశీలించారు. ధాన్యాన్ని వేగవంతంగా మిల్లులకు తరలించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. హమాలీలు, లారీలను అదనంగా ఏర్పాటుచేసి ధాన్యాన్ని కొనుగోలు చేసిన వెంటనే ఎంపిక చేసిన మిల్లులకు తరలించాలని కలెక్టర్ ఆదేశించారు. వరి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అధికారులు పకడ్బందీగా చర్యలు చేపట్టాలని సూచించారు. ఇప్పటివరకు రైతులతో కొనుగోలు చేసిన ధాన్యం వివరాలు, రైతులకు డబ్బుల చెల్లింపులను కలెక్టర్ అధికారులనుఅడిగి తెలుసుకున్నారు. కొనుగోలు ప్రక్రియలో అధికారులు నిర్లక్ష్యంగా వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. కలెక్టర్ వెంకట్ అచ్చంపేట ఆర్డిఓ మాధవి, , %వీ=హా% చంద్రశేఖర్, %ఎంఎశీ% శ్రావణ్, %ఠ్% హేమ్లా నాయక్ శాఖల అధికారులు కలెక్టర్ వెంట ఉన్నారు.

## నేడు కాంగ్రెస్ పార్టీ సంస్థాగత సన్నాహక సమావేశశీ.

**నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శాఖమూరి హరిబాబు.**



ఖానాపురం మే 16 (వుదయం ప్రతినిధి) నేడు శనివారం మధ్యాహ్నం రెండు గంటలకు మండల కేంద్రంలోని నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శాఖమూరి హరిబాబు ఇంటి వద్ద మండల కాంగ్రెస్ పార్టీ సంస్థాగత సన్నాహక సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాలనుసారం రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీని సంస్థ గతంగా నిర్మాణం చేసేందుకుగాను నూతన కమిటీలను ఏర్పాటు చేసి పార్టీని బలోపేతం చేసేందుకు ఇట్టి సంస్థాగత సన్నాహక సమావేశం నిర్వహిస్తున్నట్టు ఆయన తెలుపుతూ, ఇట్టి కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ గ్రామస్థాయి నుంచి మండల స్థాయి వరకు తాజా మాజీ నాయకులందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే సంజయ్



జగిత్యాల మే 16 (వుదయం ప్రతినిధి) జగిత్యాల రూరల్ మండలం జాబితాపూర్ గ్రామానికి చెందిన నీలం నరసయ్య కుమార్తె నీలా మౌనిక చిగురుమామిడి మండలం సుందానగిరి వద్ద ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించగా శుక్రవారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపిన జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ ఈ పరామర్శలో ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ తోపాటు నాయకులు పాలెపు రాజేంద్రప్రసాద్ అంకం సతీష్ రాజా గౌడ్ ములసపు మహేష్ రాజు అంజన్న రమేష్ రాజు సంతోష్ విజయ్ మల్లారెడ్డి బక్కయ్య తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా జాతీయ డెంగి దినోత్సవం సందర్భంగా ర్యాలీ



మరికల్ మండల మే 16 (వుదయం ప్రతినిధి) కేంద్రంలోని శుక్రవారం ఘనంగా జాతీయ డెంగి దినోత్సవం సందర్భంగా ఇందిరా గాంధీ చౌరస్తా లో ర్యాలీ నిర్వహించారు ముఖ్య అతిథిగా డాక్టర్ రాఘవేందర్ రెడ్డి పాల్గొన్నారు ఆయన ఈ సమావేశంలో మాట్లాడుతూ దోమ కాటు వల్ల డెంగ్యూ వ్యాధి వస్తుందని అందుకు పరిసరాలని శుభ్రంగా ఉంచుకోవాలని దోమ కాటు వల్ల జ్వరము వస్తుందని వెంటనే డాక్టర్ దగ్గరికి వెళ్లి చికిత్స చేయించుకోవాలని ఆయన అన్నారు ముఖ్యంగా వర్షాకాలంలో ఈ వ్యాధి తీవ్రంగా ఉంటుందని అందుకు ప్రతి ఒక్కరు పరిసరాలని శుభ్రంగా ఉంచుకోవాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో డాక్టర్స్ నర్సులు పాయాలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## కాంగ్రెస్ మండల అధ్యక్ష పదవికి దరఖాస్తులు



మరికల్ ధన్వాడ మండల మే 16 (వుదయం ప్రతినిధి) కాంగ్రెస్ పదవులకు దరఖాస్తులు స్వీకరించారు మండల పదవికి కోసం పోటాపోటీలో దరఖాస్తులు చేసుకున్నారు అని డిసిసి నారాయణపేట జిల్లా అధ్యక్షులు ప్రశాంత్ కుమార్ రెడ్డి తెలిపారు ఈ దరఖాస్తులను రాష్ట్ర నాయకులు వేణు గౌడ్ సంధ్యారెడ్డి సమీక్షంలో మరికలలో నిర్వహించారు వీటిని పరిశీలించి అధ్యక్ష పదవులకు అర్హత ఉన్న వాళ్లకు కేటాయిస్తామని వారు అన్నారు ఈ కార్యక్రమానికి మాజీ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు కుంభం శివకుమార్ రెడ్డి తో పాటు అధిక సంఖ్యలో కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి



మరికల్ మండల కేంద్రంలో గురువారం రాత్రి రోడ్డు ప్రమాదంలో రంగలి శ్రీనివాసులు కు కారు బైకులు డికోడంతో తలకు తీవ్ర గాయాలు అయ్యాయి జిల్లా ప్రభుత్వ హాస్పిటల్ కు తరలించగా అర్ధరాత్రి అక్కడ మృతి చెందాడు కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు మరికల్ ఎస్సై రాము కారు డ్రైవర్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు

## జాతీయ డెంగ్యూ దినోత్సవ అవగాహన ర్యాలీ





అన్నపురెడ్డిపల్లి మే 16:( వుదయం ప్రతినిధి) అన్నపురెడ్డిపల్లి మండల పరిధిలోగల ఎర్రగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జాతీయ డెంగ్యూ దినోత్సవం సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎర్రగుంట నందు డాక్టర్ ప్రియాంక,మరియు డాక్టర్ తన్మయి,ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది ర్యాలీని నిర్వహించి.ప్రజలకు అవగాహన కల్పించారు. వైద్యురాలు డాక్టర్ ప్రియాంక మాట్లాడుతూ డెంగ్యూ వ్యాధి గుర్చి నివారణ నిర్ధారణ చికిత్స మరియు అవగాహన ముఖ్యమైన అంశాలు 2010లో ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ ద్వారా జాతీయ డెంగ్యూ దినోత్సవం ప్రారంభించబడినది ముఖ్యంగా వర్షాకాలానికి ముందు మరియు వర్షాకాలంలో డెంగ్యూ కేసులు పెరుగుతున్న నేపథ్యంలో దీనిని ప్రారంభించారు. సాధారణంగా డెంగ్యూ సంక్రమించే కాలం జూన్ నుండి సెప్టెంబర్ వరకు కనుక రాకముందే ప్రజలకు అవగాహన కల్పించడానికి నివారణ చర్యలు తీసుకోవడానికి వీలు కలుగుతుంది. 2025 డెంగ్యూ దినోత్సవం యొక్క ప్రాధాన్యత అంశం"ముందుగా చర్య తీసుకోండి డెంగ్యూను నివారించండి-పరిశుభ్రమైన పరిసరాలు ఆరోగ్యకరమైన జీవితం" ఈ సందేశం యొక్క ప్రాముఖ్యత డెంగ్యూ వ్యాధి లక్షణాలను వెంటనే గుర్తించి సకాలంలో వైద్య సహాయం తీసుకోవడం.డెంగ్యూ నివారణ కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరిని భాగస్వామ్యం చేయడం వివిధ శాఖల సిబ్బందిని కూడా ఈ కార్యక్రమంలో భాగస్వాములుగా చేయడం ముఖ్యంగా పరిసరాల పరిశుభ్రతలో నిల్వ ఉన్న ఉన్న నీటిని తొలగించడం ద్వారా దోమల సంతాన ఉత్పత్తి స్థలాలను నిర్మూలించడం ప్రతి మంగళవారం శుక్రవారం డ్రై డే పాటించడం తప్పనిసరిగా చెయ్యాలి.డెంగ్యూలో సాధారణ. లక్షణాలు అనగా అధిక జ్వరం దద్దుర్లు తీవ్రమైన తలనొప్పి మరియు కీళ్ల నొప్పులు వంటి లక్షణాలు ఉన్నప్పుడు వెంటనే వైద్య సహాయం తీసుకోవాలని తద్వారా డెంగ్యూ యొక్క తీవ్రమైన రూపాలను నివారించడానికి అవకాశం ఉంటుంది ఈ వ్యాధిలో ప్రముఖంగా దోమల నివారణే అత్యంత ప్రాధాన్యతను దోమల సంతాన ఉత్పత్తి స్థలాలను నిర్మూలించడం పూల కుండీలు కూలర్లు, టైర్లు, కొబ్బరి బొండా లు మొదలైన వాటిలో నిల్వ ఉన్న నీటిని తొలగించడం వ్యక్తిగత రక్షణ చర్యలలో దోమల నివారణ లేపనాలు వాడడం దోమతెరలు ఉపయోగించడం మరియు శరీరాన్ని పూర్తిగా కప్పి ఉంచే దుస్తులు ధరించడం వీధులలో ఫాగింగ్ చేయడం మరియు నీటి నిల్వలు తొలగించడం వంటి కార్యక్రమాలను చేపట్టడం మరియు సమీక్షించడం నిర్వహించడం చెయ్యాలి గ్రామాలలో పరిశుభ్రత గుర్చి స్పెషల్ డ్రైవ్లు మరియు యాంటీ లార్వా కార్యకలాపాలు సామాజిక మాధ్యమాల ద్వారా అవగాహన కలిగించడం గ్రామాల్లోని ముఖ్యమైన వ్యక్తులతో సమావేశాలు నిర్వహించి ప్రాధాన్యతను వివరించడం మరియు చర్చించడం వంటివి చేయాలి ముందస్తు చర్యల ద్వారా డెంగ్యూ జ్వరాన్ని నివారించడానికి మరియు నియంత్రించడానికి నిరంతర ప్రయత్నాలను కొనసాగించాలి అని వైద్యురాలు డాక్టర్ ప్రియాంక తెలియ జేసినారు ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రియాంక, డాక్టర్ తమ్మయ్య, హెల్త్ ఎడ్యుకేటర్ జయలక్ష్మి, హెల్త్ సూపర్వైజర్ ప్రకాశరావు, ఫార్మసీ ఆఫీసర్ ప్రసాద్, హెల్త్ అసిస్టెంట్ రామదాసు, కోటేశ్వరరావు, ఆరోగ్య కార్యకర్తలు ప్రేమలత, జ్యోతి, సిబ్బంది రవికుమార్, ఆశ కార్యకర్తలు నజీమా, లక్ష్మి,వెంకటలక్ష్మి, మొదలగువారు పాల్గొన్నారు..

## అహల్యాబాయ్ హెూల్కర్ జయంతి వేడుకలు...





జగిత్యాల మే 16 (వుదయం ప్రతినిధి) భారతీయ జనతా పార్టీ కార్యాలయం హైదరాబాదులో శుక్రవారం పుణ్య శ్లోక లోకమాతారని అహల్యాబాయి హెూల్కర్ 300 వ జయంతి వేడుకలు రాష్ట్ర స్థాయి కార్యశాల కార్యక్రమం నిర్వహించారు ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భారతీయ జనతా పార్టీ జాతీయ సహా సంఘటన ప్రధాన కార్యదర్శి శివప్రకాష్ జి భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కేంద్రమంత్రి జి కిషన్ రెడ్డి భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ జి అహల్యాబాయి హెూల్కర్ జయంతి ఉత్సవాల కన్వీనర్ చింతల రామచందర్ రెడ్డి భాగ్యనగర్ పార్లమెంటు కాంటెస్ట్ అభ్యర్థి మాధవీలత తో కలిసి అహల్యాభాయి హెూల్కార్ జయంతి ఉత్సవ కమిటీ మెంబర్ బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డాక్టర్ బోగ శ్రావణి లు విచ్చేశారు ఈ కార్యక్రమంలో అహన్యాబాయి హెూల్కర్ జయంతి ఉత్సవాల కమిటీ మెంబర్స్ బండారి శైలజ అజ్మీరా బాబి మహిళా మోర్చా జనరల్ సెక్రెటరీ డాక్టర్ సమత సుధా రాష్ట్ర జిల్లా పదాధికారులు నాయకులు తదితరులు పాల్గొన్నారు

## రోడ్లకు మహర్దశ




డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా మే 16 (వుదయం ప్రతినిధి) రామచంద్రపురం నియోజకవర్గం లో రోడ్లకు మహర్దశ పట్టిందని చెప్పవచ్చు పలు రోడ్లకు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ శుక్రవారం శంకుస్థాపన చేశారు గత ప్రభుత్వంలో అస్తవస్థంగా తయారైన రోడ్లను ఒక క్రమంలో అభివృద్ధి చేస్తూ రహదారుల నిర్మాణానికి మంత్రి సుభాష్ పెద్దపీట వేస్తున్నారు ఇందులో భాగంగా ప్రాధాన్యత క్రమంలో ఆయా రోడ్లను అభివృద్ధి చేస్తున్నారు గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తెలిపారు. శుక్రవారం కే గంగవరం మండలంలోని పలు గ్రామాలలో బీటీ రోడ్ల నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. కే గంగవరం మండలంలోని గంగవరం గ్రామం ఆర్ అండ్ బి రోడ్డు నుండి పెద్దింశెట్టి వారి పాలెం , కోటిపల్లి ఆర్ అండ్ బి రోడ్డు నుండి కోట , కోట గ్రామంలోని ఆర్ అండ్ బి రోడ్డు నుండి రాజువారి కోట , బట్లపాలిక గ్రామం నుండి కావూరి వారిపేట రోడ్డు , ఎర్రపోతవరం గ్రామం నుండి రాళ్లగుంట గ్రామం వరకు సుమారు 4 కోట్ల 50 లక్షల రూపాయల ఉపాధి హామీ నిధులతో నిర్మిస్తున్న బీటీ రోడ్లకు మంత్రి శంకుస్థాపన చేసి పైలాన్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల అభివృద్దే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాలలో ఉపాధి కల్పించడంతోపాటు గ్రామీణ ప్రాంతాల మధ్య కనెక్టివిటీని మెరుగుపరచడమే లక్ష్యంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పనిచేస్తున్నాయన్నారు. రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలు చేయడంతో పాటు అభివృద్ధి కూడా జరిగేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించి త్వరితగతిన పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులను మంత్రి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఏఈ యేసు రత్నం, వాసంశెట్టి సత్యం,కే గంగవరం సర్పంచ్ కోటి లక్ష్మీనరసమ్మ, , ప్రజా ప్రతినిధులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అందాల భామల పోటీలపై ఉన్న శ్రద్ధ విద్యార్థుల భవిష్యత్ పై లేని రేవంత్ రెడ్డి ప్రభుత్వం!

**దార్నా సునీల్ కుమార్**
**బిజెపి పరకాల పట్టణ నాయకులు.**

పరకాల మే 16 (వుదయం ప్రతినిధి): అందాల భామల పోటీల పై ఉన్న శ్రద్ధ తెలంగాణ రాష్ట్రంలో ఉన్న విద్యార్థుల పై మరియు అన్నదాతల పై రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని సీఎం రేవంత్ రెడ్డి ఓ వైపు తెలంగాణ రాష్ట్రంలో ఆదాయం లేదంటూనే అందాల భామల పోటీల పై మరియు వారి యొక్క విందు ఖర్చు కోసం 35 కోట్ల రూపాయలు దుబారా ఖర్చు చేశారని తెలంగాణ ఆడబిడ్డల ఆత్మగౌరవాన్ని విదేశీ మహిళల ముందు తాకట్టు పెట్టారని మిస్ వరల్డ్ పోటీలలో పాల్గొన్న విదేశీ మహిళల కాళ్లు కడగటం ఏంటి? ఇది మన ఆడబిడ్డలకు అవమానకరమని ఆవేదన చెందారు. అందాల పోటీలను మీద ఉన్న శ్రద్ధ తెలంగాణ రాష్ట్రంలో ఉన్న విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్ 8 వేలకోట్ల రూపాయల బకాయిలు చెల్లించకుండా విద్యార్థులపై కక్ష సాధింపు చర్య సాధిన్తున్నారని విద్యార్థులు ఉన్నతమైన చదువులు చదువు కోవాలంటే తక్షణమే విద్యార్థుల ఎ . ీ జు



రియంబర్స్మెంట్ ను విడుదల చేయాలని లేనిపక్షంలోభారతీయ జనత పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని తెలంగాణ ఆడబిడ్డల ఆత్మగౌరవాన్ని విదేశీయులకు తాకట్టు పెట్టే కాంగ్రెస్ ప్రభుత్వంలో తెలంగాణ బలైపోతుందని దార్నా సునీల్ కుమార్ తెలిపారు.

# ఉపాధ్యాయులు తరగతి గదికి నిత్య నూతనంగా వెళ్లాలి

## జిల్లా కలెక్టర్ శిక్త పట్నాయక్



నారాయణపేట టౌన్ మే16(వుదయం ప్రతినిధి) ఉపాధ్యాయులు తరగతి గదికి నిత్య నూతనంగా వెళ్లాలని నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. జిల్లా కేంద్రంలోని గురుకుల పాఠశాలలో శుక్రవారం ఏర్పాటుచేసిన వృత్తిత్యంతర శిక్షణ కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరు అయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రస్థాయిలో అమలు జరుగుతున్నటువంటి మౌలిక భాషా గణిత సామర్థ్యాల సాధన కార్యక్రమంలో గుర్తించిన అంతరాలను పూరించడం, అభ్యసన ఫలితాలపై పూర్తి పట్టు సాధించే విధంగా రాష్ట్రస్థాయిలో పొందిన శిక్షణను తరగతిగదికి తీసుకెళ్లాల్సిన బాధ్యత మనందరిపై ఉందనే విషయాన్ని తెలియజేశారు. ఉపాధ్యాయులంతా తరగతిగదికి నిత్య నూతనంగా వెళ్లాలని సూచించారు. నేటి శిక్షణా కార్యక్రమాలు రాబోయే విద్యా సంవత్సరంలో తరగతి గదులలో ప్రతిభంభించాలన్నారు. ఈ మార్పులతో ప్రభుత్వ పాఠశాలల్లో ఘననీయమైనటువంటి విద్యార్థుల నమోదు తో పాటు గుణాత్మక విద్య లో సమూల మార్పులు తెచ్చి నారాయణపేట జిల్లాకు మంచి పేరు తేవాలని సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉపాధ్యాయులకు నిర్వహిస్తున్నటువంటి శిక్షణ కార్యక్రమం గొప్ప అవకాశం గా భావించి మీ మీ పాఠశాలలో అమలుపరుస్తున్న బెస్ట్ ప్రాక్టీస్ ను, మీ అనుభవాలను పంచుకోవడం ద్వారా మీ నైపుణ్యాలను మరింత పెంపొందించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా అవకాశం ఉన్నప్పుడల్లా అనుభవజ్ఞులైన అతిథి సందేశాలను ఇప్పించాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా డిఎంహెచ్వో మోహన్ ఉపాధ్యాయులకు ఇచ్చిన ప్రేరణాత్మక సందేశమును అభినందించారు. తదనంతరము నారాయణపేట ఎస్సై వెంకటేశ్వర్లు శిక్షణ శిబిరంలో మానవ అక్రమ రవాణాకు సంబంధించిన పలు విషయాలను అందుకు గల కారణాలను వాటిని అరికట్టడానికి తీసుకోవాల్సిన చర్యలను సూచించారు. నారాయణపేట సిఐ శివశంకర్ ట్రాఫిక్ రూల్స్, మాదకద్రవ్యాల నివారణ పైఉన్నత పాఠశాల ఉపాధ్యాయులకు నిత్యజీవితంలో జరిగే పలు ఉదాహరణల ద్వారా వివరించారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మక్తల్ సిఐ రామ్ లాల్ శిక్షణ శిబిరాన్ని సందర్శించి నేటి సమాజంలో అత్యంత ఇబ్బందికరంగా మారిన సైబర్ క్రైమ్ గురించి పి పి టి ల ద్వారా ప్రజెంటేషన్ ఇస్తూ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి గోవిందరాజులు. కోర్సు పరిశీలకులు గద్వాల్ డీఈవో మహమ్మద్ సిరాజ్, సీఎంఓ రాజేంద్ర కుమార్, ఏ ఎం ఓ విద్యాసాగర్ , బాలాజీ,బాల కిష్టప్ప వివిధ సబ్జెక్టుల డిఆర్పీలు పాల్గొన్నారు.

# సౌకర్యాలు లేక ఇబ్బందులేదుకొంటున్న భక్తులు

## -సాధువులకు తప్పని ప్రవేశ రుసుము.?





జయశంకర్ భూపాలపల్లి మే 16(వుదయం ప్రతినిధి) జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలోని కాళేశ్వరం గురువారం సరస్వతీ పుష్కరాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. మంత్రులు శ్రీధర్ బాబు,పొన్నం ప్రభాకర్,పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పుష్కర స్నానమాచరించి ఘనంగా ప్రారంభించారు. ఇదిలా ఉంటే శుక్రవారం పుష్కరాలకు వస్తున్న భక్తులకు అరకొర సౌకర్యాలు స్వాగతం పలుకుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం సరస్వతి పుష్కరాలకు కోట్ల రూపాయలు కేటాయించి ప్రత్యేక శ్రద్ధతో నిర్వహిస్తున్న పుష్కరాలలో ఎక్కడ చూసినా అరకొర సౌకర్యాలు ఉన్నాయి అని భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇందులో భాగంగా పుష్కరాలకు వచ్చే భక్తులకు గ్రామపంచాయతీ కార్యాలయం ద్వారా ప్రవేశ రుసుము వసూలు చేస్తున్న క్రమంలో పుష్కరాలకు వచ్చిన సాధువుల వద్ద ప్రవేశ రుసుము వసూలు చేయడం చర్చనీయాంశంగా మారింది ఈ సందర్భంగా భక్తులు, సాధువులు పుష్కరాలకు భక్తుల సౌకర్యార్థం అరకురా సౌకర్యాలు ఏర్పాటు చేసి పూర్తి ఏర్పాటు చేశామని చెప్పడం సమంజసం కాదని సాధువులను కూడా వదిలిపెట్టకుండా ప్రవేశ రుసుము వసూలు చేయడం సమంజసం కాదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక సౌకర్యాలు కల్పించామని చెప్పుకుంటున్న అధికారులను వారు ప్రశ్నించారు. ఇప్పటికైనా దూర ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని భక్తులు కోరుతున్నారు.?

# కాంగ్రెస్ పార్టీలోనే దళిత నాయకులకు సముచిత స్థానం

-కాంగ్రెస్ ప్రభుత్వం లో ఉన్నత స్థానంలో దళిత నాయకులు
-దళిత మంత్రిగా కేసీఆర్ అవమానించినా ఖండించలేదు
-ధర్మపురి అభివృద్ధిని విస్మరించిన బీఆర్ఎస్ ప్రభుత్వం
-ప్రభుత్వ విప్ అడ్లూరి. లక్ష్మణ్



ధర్మపురి మే 16(వుదయం విలేకరి): కాంగ్రెస్ పార్టీలోని దళిత నాయకులకు పార్టీ అధిష్టానం సముచిత స్థానం కల్పించిందనీ, ప్రభుత్వంలో కూడా ఉన్నత పదవుల్లో దళిత నాయకులకు అవకాశం కల్పించారని, గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో దళిత మంత్రి గా వ్యవహరించిన కొప్పుల ఈశ్వర్ ను అప్పటి సీఎం కేసీఆర్ అవమానించిన ఖండించిన పాపను పోలేదని, అలాంటి మాజీ మంత్రి దళితుల పై మొసలి కన్నీరు కారుస్తున్నారని ప్రభుత్వ విప్ ఆడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఘాటుగా విమర్శించారు. శుక్రవారం ధర్మపురిలో క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అంబేద్కర్ ను అవమానించిందనీ, మల్లికార్జున ఖర్గే పేరుకే అధ్యక్షులని కాంగ్రెస్ పార్టీపై మాజీ మంత్రి అక్కసు వెలగక్కడం తమ విజ్ఞతకే వదిలేస్తున్నామని అన్నా రు. దళితులను చిన్నచూపు చూసేది బిఆర్ ఎస్ పార్టీ అని అందుకు ఉదాహరణనే మాజీ మంత్రిని కెసిఆర్ అవమానించిన తీరే నిదర్శనమని విమర్శించారు. దళితుడు స్పీకర్ గా ఉన్నందులే మాజీ సీఎం అసెంబ్లీకి రావడం లేదని విమర్శించారు. అంబేద్కర్ జయంతి రోజు సీఎం హోదాలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేయని చరిత్ర కెసిఆర్ ది అని అన్నారు. తమ్మడి హేట్టి నుండీ చేవెళ్ల వరకు వెళ్లే నీటి ప్రాజెక్టుకు అంబేద్కర్ పేరు పెడితే పేరు తొలగించి మేడిగడ్డకు తీసుకెళ్లింది మీరు కాదా అనీ ఆత్మ విమర్శ చేసుకోవాలని సూచించారు. కమిషన్ల కోసమే అన్నారం, సుందిల్ల లిఫ్టు లు ఏర్పాటు చేశారని అన్నారు. మాజీ మంత్రి అహంకార పూరిత మాటలు, ధర్మపురి అభివృద్ధి నీ విస్మరించినందున నియోజకవర్గ ప్రజలు ఓడించారని అన్నారు. అగ్రికల్చర్ కాలేజీని స్తంభ పల్లి కి తీసుకువచ్చినట్లు మాటలు చెప్పడం కాదని, దానికి సంబంధించి జీవో కాపీ చూపించాలని డిమాండ్ చేశారు. అధికారంలోకి వచ్చిన అధికారంలోనే ధర్మపురి నైట్ కాలేజిని, సీనరేజ్ ప్లాంట్ కు 17 కోట్ల రూపాయలు మంజూరు ఎల్లంపల్లి నిర్వాసితులకు 18 కోట్ల పరిహారం సిసి రోడ్ల మంజూరు బోర్వెల్స్, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని, రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన అన్ని హామీలు నెరవేరుస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు,సంగనబట్ల. దినేష్, వేముల రాజేష్ ,చిలుముల. లక్ష్మణ్, ఎండి. రఫీయొద్దీన్,జె. సుముఖ్,సిపతి. సత్యనారాయణ, అశెట్టి. శ్రీనివాస్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# భక్తుల భద్రతకు కట్టుదిట్టమైన చర్యలు

## జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే



జయశంకర్ భూపాలపల్లిమే 16(వుదయం ప్రతినిధి) సరస్వతీ పుష్కరాల నేపద్యంలో కాళేశ్వర ముక్తీశ్వర స్వామి దర్శనం కోసం భక్తులు పెద్ద ఎత్తున దర్శనానికి వస్తున్న సందర్భంగా ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. శుక్రవారం దేవాలయంలో విధులు నిర్వహించే అధికారులు, సిబ్బందికి ఎస్పీ మార్గ నిర్దేశం చేశారు. భక్తులతో మర్యాదగా వివరించాలని, ఓపిగ్గా విధులు నిర్వహించాలని, తొక్కిసలాట జరగకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

# అంతర్రాష్ట్ర చెక్ పోస్ట్ ను తనిఖీ చేసిన ఏసిపి



జన్నారం, మే 16(వుదయం విలేకరి) జన్నారం మండలంలోని ఇందనపల్లి వద్ద గల అంతరాష్ట్ర చెక్ పోస్ట్ ను ఏసిపి ఆర్. ప్రకాష్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. రానున్న బక్రీద్ పండుగ నేపథ్యంలో శుక్రవారం రోజున మంచిర్యాల ఎసీపీ ఆర్. ప్రకాష్ ,లక్షెట్టిపేట సీఐ అల్లం నరేందర్ పలు వాహనాలు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎలాంటి ధ్రువీకరణ అనుమతి,కొనుగోలు రసీదులు లేకుండా పశువులను వాహనాల్లో తరలించినట్లయితే వారిని పట్టుకుని కేసు నమోదుచేసి,వాహనాలను సీజ్ చేస్తామని,నిబంధనలను అతిక్రమించిన వారిపై కఠిన చర్యలు తీసుకొనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రాజవర్ధన్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# నిర్మల్ పట్టణ ప్రధాన కార్యదర్శి కొండాజి శ్రావణ్ గారిని సన్మానించిన

## నిర్మల్ జిల్లా అధ్యక్షులు రితేష్ రాథోడ్



నిర్మల్ జిల్లా,మే 16 (వుదయం ప్రతినిధి) నిర్మల్ పట్టణ ప్రధాన కార్యదర్శిగా కొండాజి గారిని పట్టణం అధ్యక్షులు ఆకుల కార్తీక్ గారు నియమించిన సంగతి విధితమే. అయితే శుక్రవారం బీజేపీ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు రితేష్ రాథోడ్ గారు కొండాజి శ్రావణ్ గారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిజెవైఎం జిల్లా అధ్యక్షులు ఒడిసెల అర్జున్,జిల్లాలోని మండల అధ్యక్షులు సాయినాథ్,కాశవేణి శ్రీనివాస్, నవీన్,బీజేపీ సీనియర్ నాయకులు తలోడ్ శ్రీనివాస్,యోగేష్ ,రాహుల్ , తదితరులు పాల్గొన్నారు.

# డెంగ్యూ నివారణపై అవగాహన కార్యక్రమం



పెద్దపల్లి జిల్లా: మే, 16, (వుదయం) ప్రతినిధి: జాతీయ డెంగ్యూ నివారణ దినాన్ని పురస్కరించుకుని శ్రీరాంపూర్‌లో ప్రజల్లో డెంగ్యూ వ్యాధి తీవ్రత, లక్షణాలు, నివారణ చర్యలపై అవగాహన కల్పించేందుకు ప్రత్యేక కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వ వైద్యాధికారి డి. శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ప్రజలకు డెంగ్యూ వ్యాధి వ్యాప్తి మార్గాలు, జాగ్రత్తలు, మస్కీతో నివారణ, శుభ్రత పాటించే విధానాలపై వివరంగా తెలియజేశారు. అలాగే డెంగ్యూ నిర్ధారణ పరీక్షల ప్రాముఖ్యత, శ్రద్ధ తీసుకోకపోతే తలెత్తే ప్రమాదాలను కూడా వివరించారు. వైద్య సిబ్బందితో పాటు స్థానిక ప్రజలు, విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొని ఉపయోగకరమైన సమాచారం పొందారు. ఇంకా పొడిగించాలని లేదా వివరాలు జోడించాలంటే తెలియజేయండి.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన నాగుర్ల..



పరకాల మే 16 (వుదయం ప్రతినిధి): హనుమకొండ జిల్లా పశ్చిమ నియోజకవర్గం సుబేదారి భాషిత్ నగర్ చెందిన. శ్రీమతి ఎండిగ లలిత లక్ష్మీకాంతరావు అగ్రికల్చర్ డిపార్ట్మెంట్. వారి కుమార్తె శైలజ శ్రీకాంత్ వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు మరియు బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు జెండా రాజేష్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగనివ్వద్దు

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



జయశంకర్ భూపాలపల్లి మే 16(వుదయం ప్రతినిధి) భక్తులకు ఇబ్బందులు కలగనివ్వద్దు అని అధికారులను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సూచించారు శుక్రవారం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ స్టాళ్లు, టెంట్ సిట, సరస్వతి ఘాట్ వద్ద భక్తులను పుష్కర ఏర్పాట్లు, సౌకర్యాలు, మరుగుదొడ్లు, షవర్స్, ఘాట్స్, చలి వేంద్రం పరిశీలించారు. ఈ సందర్భంగా స్టాళ్లు జైళ్ల శాఖ ఆధ్వర్యంలో ఖైదీలు తయారు చేసిన హ్యాండ్ మేడ్ వస్తువుల స్టాల్ ప్రారంభించారు. వివిధ స్టాళు పరిశీలించి వ్యాపారాలు గురించి అడిగి తెలుసుకున్నారు. చలి వేంద్రాలలో మంచినీటి సరఫరాను పరిశీలించారు. త్రివేణి సంగమం వద్ద భక్తులకు మంచినీటి సరఫరాకు చలి వేంద్రం ఏర్పాటు చేయాలని తక్షణమే వాకిటాఖీ ద్వారా ఆర్ డబ్ల్యూ ఎస్ ఈ ఈ ని ఆదేశించారు. భక్తులతో మంచినీరు అందుతున్నదా? మరుగుదొడ్లు, స్నానాల షవర్స్ ఎలా ఉన్నాయంటూ భక్తులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా భక్తుల అభిప్రాయాలను తెలుసుకొని అధికారులకు తగిన సూచనలు చేశారు. త్రివేణి సంగమంలో భక్తులు స్నానాలకు వెళ్ళడానికి వెళ్ళు మార్గంలో పింద ప్రదానం కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని దాని వల్ల భక్తులు వెళ్ళడానికి ఇబ్బందులు పడుతున్నారని భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన మార్గంలో ఎలాంటి పింద ప్రదానం కార్యక్రమాలు నిర్వహించొద్దని సూచించారు. పింద ప్రదానం కార్యక్రమాలు నిర్వాహణకు కేటాయించిన ప్రాంతంలో మాత్రమే పింద ప్రదానాలు నిర్వహించాలని సూచించారు. వ్యర్థాలు గ్రామ పంచాయతి ఏర్పాటు చేసిన డస్ట్ బిన్స్ లో వేయాలని, త్రివేణి సంగమంలో వేయొద్దని, భక్తులు నది పవిత్రను కాపాడాలని సూచించారు. అనతరం జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సరస్వతి ఘాట్ వద్ద ఏర్పాటు చేసిన సెల్ఫీ స్టాల్ లో భక్తులతో ఫోటో దిగారు ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, పరిశ్రమల శాఖ జిఎం సిద్ధార్థ, డిఆర్డిఓ నరేష్, డిటి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబనికి 10వేలు ఆర్థిక సహాయం చేసిన ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి



రాయపర్తి మే 16 (వుదయం ప్రతినిధి):మండల కేంద్రం అంబేద్కర్ కాలనీ కి చెందిన ఐత సునీల్ కుమారుడు ఐత సిద్దు కు ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి, హన్మకొండ శ్రీనివాస పినకీల్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న సందర్భంగా, వారి కుటుంబ సభ్యుల వినతి మేరకు తక్షణమే స్పందించి ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 10 వేలు రూపాయలు ఆర్థిక సహాయం ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులుపరుపటి శ్రీనివాస్ రెడ్డి అందించారు. ఈ సహాయం ను వారి కుటుంబ సభ్యులకు అందించిన ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ లేతకుల రంగా రెడ్డి, మాజీ సర్పంచ్ గారే నర్సయ్య, మాజీ ఎంపీటీసీ ఐత రామ్ చందర్,గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి చందు రామ్, పార్టీ నాయకులు ఐత రాజు, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ డెంగ్యూ అవగాహన ర్యాలీని ప్రారంభించిన జిల్లా కలెక్టర్



నారాయణపేట టౌన్ మే16(వుదయం ప్రతినిధి) జాతీయ డెంగు అవగాహన ర్యాలీని నారాయణపేట జిల్లా కలెక్టర్ ఆర్ డి ఓ కార్యాలయం ముందు శుక్రవారం జెండా ఊపి ప్రారంభించారు. ర్యాలిని నినాదాలతో సావర్కర్ చౌరస్తాకు చేరుకొని జిల్లా వైద్య అధికారి డాక్టర్ జయచంద్ర మోహన్ మాట్లాడుతూ డెంగ్యూ వ్యాధి పట్ల నివారణ చర్యలు తీసుకునే జాగ్రత్తలు, పరిసరాల శుభ్రత గురించి అవగాహన కల్పించారు. డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ ఎన్ శైలజ మాట్లాడుతూ డెంగ్యూ వ్యాధి యొక్క లక్షణాలను చికిత్సా విధానాన్ని తెలియజేశారు. డిపిఓ బిక్షపతి మాట్లాడుతూ డెంగ్యూ వ్యాధి ఏడిస్ దోమ కాటు వల్ల వ్యాప్తి చెందుతుందని, ప్రతి ఒక్కరు దోమల నివారణ చర్యలు చేపట్టాలని, ప్రతి ఒక్కరు దోమ తెరలు తప్పని సరిగా వాడాలని తెలిపారు. కోఆర్డినేటర్ ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో డెంగ్యూ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమములో డాక్టర్ నర్సింహ రావు, డాక్టర్ గగన్, ఎం పి హెచ్ ఈ ఓ గోవిందరాజు, విజయ్ కుమార్, పి హెచ్ ఎన్ జానకమ్మ, మాస్ మీడియా అధికారి శ్రీనివాస్, గోవిందరావు హెల్త్ అసిస్టెంట్, ఆర్ ఆర్ టీం శంకర్, చంద్రశేఖర్, బుగ్గేశ్వర్, బాలశేఖర్, సూపర్ వైజర్, ఏఎన్ఎంలు తబిత రాణి,శివశేశమ్మ, సరస్వతి, రామేశ్వరీ, పుష్ప, పుష్పలత, కరుణ, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ డెంగ్యూ దినోత్సవం పై అవగాహన ర్యాలీ



జయశంకర్ భూపాలపల్లి మే 16(వుదయం ప్రతినిధి) జాతీయ డెంగ్యూ దినోత్సవం పై కాలేశ్వరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో శుక్రవారం అవగాహన కార్యక్రమంతో పాటు ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ సిహెచ్ మధుసూదన్ మాట్లాడుతూ డెంగ్యూ వ్యాధి ఎడి స్ ఈజిప్ట్ ఈజిప్ట్ యా అనే దోమ ద్వారా కుట్టడం వలన వస్తుంది సరైన సమయంలో చికిత్స చేయించుకోకపోతే వ్యాధి సోకిన 50 మందిలో ఒకరు మరణించే ప్రమాదం ఉన్నదని అన్నారు ఈ వ్యాధి లక్షణాలు ఎలా ఉంటాయంటే తీవ్రమైన జ్వరం శరీరం పై ఎర్రని దద్దుర్లు చర్మం ద్వారా రక్తస్రావం తీవ్రమైన తలనొప్పి ఉంటుంది కండరాలు కీళ్ల నొప్పులు ఆకలి మందగించడం జరగవచ్చు దీంతో ఒకసారి ఒంట్లో రక్తస్రావం వలన జరిగి ప్రాణాలకు ముప్పు రావచ్చు అన్నారు డెంగ్యూ లక్షణాలు ఉన్నట్లయితే మీ దగ్గరలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి గాని దగ్గరలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రికి గాని వెళ్లి తగిన వైద్య పరీక్షలు చేయించుకోవాలి అని కోరారు ఈ వ్యాధి సోకకుండా పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని తెలియజేశారు ఈ సందర్భంగా జిల్లా మలేరియాప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ ఉమాదేవి మాట్లాడుతూ తాగిపారేసిన కొబ్బరి బొండాలను ముక్కలుగా చేసి చెత్త కుండీలో వేయాలి అని వాడిన పాత టైర్లు డబ్బాలు కొబ్బరి చిప్పలు ప్లాస్టిక్ కప్పులు కాళీ పాత్రలు ఇంటి పరిసరాలతో లేకుండా శుభ్రపరచుకోవాలన్నారు దోమలు పుట్టకుండా చూసుకోవాలి దోమతెరను వాడాలి అని వీలైతే కిటికీలు బయట తలుపుల ద్వారా దోమలు లోపలికి రాకుండా వాటికి జాలీలు ఏర్పాటు చేసుకోని డెంగ్యూ వ్యాధి సోకకుండా జాగ్రత్తలు వహించాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఎం సి హెచ్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ శ్రీదేవి కాళేశ్వరం వైద్యాధికారిణి డాక్టర్ సుష్మిత, డాక్టర్ సందీప్,తోపాటు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఈ ప్రాంత అభివృద్ధి, సంక్షేమం కోసం ప్రార్థన చేయండి.

## మాజీ డిసీసీ అధ్యక్షులు కుంభం. శివకుమార్ రెడ్డి



నారాయణపేట టౌన్ మే 16 (వుదయం ప్రతినిధి) నారాయణపేట పట్టణం నుండి పవిత్ర హజ్ యాత్ర కై మక్కాకు బయలు దేరుతున్న హజ్ యత్రికులు పవిత్ర మక్కా లో ఈ ప్రాంత అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం ప్రత్యేకంగా ప్రార్థన చేయాలని నారాయణపేట మాజీ డిసీసీ అధ్యక్షులు, నియోజకవర్గ ఇంచార్జి కుంభం. శివకుమార్ రెడ్డి హజిలను(హజ్ యత్రికులను) కోరారు. స్థానిక తకీ బాబా దర్గా లో శుక్రవారం పవిత్ర హజ్ యాత్రకు బయలు దేరుతున్న యత్రికులతో కలిసి కుంభం. శివకుమార్ రెడ్డి తకీబాబా దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం వారిని కాంగ్రెస్ పార్టీ తరపున శాలువా,పూల మాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కుంభం. శివకుమార్ రెడ్డి మాట్లాడుతూ హజ్ యత్రికుల యాత్ర విజయవంతం కావాలని ఆకాంక్షించారు. అనంతరం అడిషనల్ యాస్పీ తో కలసి జెండా ఊపి హజ్ యాత్రను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఎండి. సలీం, సీనియర్ నాయకులు నవాజ్ ముసా,కాంగ్రెస్ మైనారిటీ సెల్ జిల్లా అధ్యక్షులు మహిమూద్, యూసఫ్ తాజ్,మైనొద్దీన్,సతీష్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, ఆర్టివో బోర్డ్ సభ్యుడు పోషల్ రాజేష్,జిల్లా మైనారిటీ వెల్ఫేర్ అధికారి అబ్దుల్ రషీద్,జిల్లా హజ్ కమిటీ చైర్మన్ అమీరుద్దీన్, సభ్యులు ఏజాజ్, మూజాహిద్దీన్,రియాజ్,హసనుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్య పోరాటంతోనే మళ్లీ వెలుగులు

మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్





జయశంకర్ భూపాలపల్లి (పెద్దపల్లి)మే 16(వుదయం ప్రతినిధి) ప్రజాస్వామ్య పోరాటంతోనే మంథని నియోజకవర్గానికి మళ్లీ వెలుగులు రావాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పిలుపునిచ్చారు. శుక్రవారం కమాన్పూర్ మండలం రొంపికుంట గ్రామంలో మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పుట్టిన రోజు సందర్భంగా ప్రజాస్వామ్య పోరాటానికి శ్రీకారం చుట్టారు. ముందుగా రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి, ఆలయం లో పూజలు నిర్వహించి ,కేక్ కట్ చేసిన అనంతరం ప్రజాస్వామ్య పోరాట లోగో ను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజాస్వామ్య పోరాటానికి రొంపికుంట గ్రామం నుంచే శ్రీకారం చుట్టినట్టు ఆయన తెలిపారు. అయితే 2009లో తాను నియోజకవర్గ ప్రజలకు తెలియకపోయినా అనాడు ఎమ్మెల్యేగా పోటీ చేస్తే 52వేల ఓట్లు వచ్చాయన్నారు.నియోజకవర్గంలో చీకటి పాలనను అంతం చేయడానికి 2007లో తాను అడుగులు వేశానని, అనాడు అనేక నిర్బంధాలు, కష్టాలు ఎదురైనా అనేక మంది తన అడుగులో అడుగులు వేస్తూ ముందుకు వచ్చారన్నారు. అయితే నియోజకవర్గం గురించి పూర్తిగా తెలియదో అప్పటి వరకు ప్రజాస్వామ్యం ముందుకు సాగదని ఆయన అన్నారు. రొంపికుంట గ్రామం ఒకప్పుడు మండల హెడ్ క్వార్టర్గా ఉండేదని, కరీంనగర్, పెద్దపల్లి రైల్వే స్టేషన్, నేషనల్ హైవేకు అతి సమీపంలోనే ఉందని, ఇక్కడ ఎంతో మంది చదువుకుని చైతన్యవంతులు ఉన్నారని, ఇక్కడి నుంచే చైతన్యం మొదలు కావాలన్నారు. ప్రజాస్వామ్యాన్ని రక్షించకపోతే చీకటి పాలనను అంతం చేయలేమన్నారు. 40ఏండ్లుగా ఒకే కుటుంబానికి ఓట్ వేసి అవకాశం ఇస్తే ఏం చేశారని ఆలోచన చేయాలన్నారు. మన ఓటుతో ఆ కుటుంబానికి మేలు జరుగుతుందే తప్ప మనకు ఏమీ జరుగడం లేదన్నారు. ఇంత సమీపంలోనే ఉన్న రొంపికుంట గ్రామానికి మేలు జరుగకపోతే వందల కిలోమీటర్ల దూరంలో ఉన్న ఎస్సీ ఎస్టీ బీసీ, అగ్రవర్ణాల్లోని పేదలకు ఏ విధంగా మేలు జరుగుతుందని ఆలోచన చేయాలన్నారు. ఓటు వేసే ముందు ఆలోచన చేయాలని, ఆలోచించకుండా ఓట్లు వేస్తే ప్రమాదమని ముందే చెప్పినా ఫలితం దక్కలేదన్నారు. కేవలం ఓట్లు వస్తే నోట్లు కట్టలతో వచ్చి గెలిచి మళ్లీ నోట్లు సంపాదించుకునే ఆలోచనలోనే ఉన్నారే కానీ ఇక్కడ ప్రజలకు మేలు చేయాలని చూడటం లేదని, 16నెలలు గడిచినా రొంపికుంటలో 16పైసల పని జరుగలేదని ఆయన అన్నారు. అంతేకాకుండా రొంపికుంట గ్రామంలో ఉన్నత విద్యను అభ్యసించిన ఏ ఒక్కరికైనా ప్రభుత్వ ఉద్యోగం ఇప్పించారా అని ఆయన ప్రశ్నించారు. ప్రజాస్వామ్యబద్ధంగా ప్రజల ఓట్లతో గెలిచి అధికారంలోకి వచ్చిన తనలాంటి వాళ్లను ఎలా అణిచివేయాలనే చూస్తున్నారని ఆయన గుర్తు చేశారు. 2009 నుంచి 2023వరకు జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో తనకు మైనస్ ఇచ్చి ఆ కుటుంబానికి మద్దతు తెలిపిన రొంపికుంట గ్రామంలో మొదలైన ప్రజాస్వామ్య పోరాటం అసెంబ్లీ ఎన్నికల వరకు కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు. అనాడు ఎన్నికల సమయంలో మంథని ఎమ్మెల్యే తానే మానిఫెస్టో కమిటి చైర్మన్ అని అన్ని హమీలు అమలు చేస్తామని అన్ని వర్గాల ప్రజలను మోసం చేశారన్నారు. కాపు సామాజిక వర్గం నుంచి తాను ఎదిగానని, ఆ కాపుదనపోళ్ల కాడికి పోయి వారిని మభ్యపెట్టాడని ఆయన గుర్తు చేశారు. మానిఫెస్టోలో చెప్పిన పథకాలను అమలు చేయాలని తాము డిమాండ్ చేస్తూ ప్రశ్నిస్తే తమపై అక్రమ కేసులు పెట్టారని, మహాముత్తారం, రామగిరి, మంథని, కమాన్పూర్ పోలీస్‌స్టేషన్లలో కేసులు నమోదు చేయడమే, మరికొందరు నాయకులపై రౌడీషీట్లు ఓపెన్ చేశారన్నారు.తాను ఏం చేశానని కేసులు పెట్టారని పోలీసులను ప్రశ్నించారు. పదేళ్ల కాలంలో ఎవరిపైనా తాము కేసులు నమోదు చేయలేదని, ఎవరు ధర్నా చేసినా ఆందోళనలు చేసినా కేసులు పెట్టించలేదన్నారు.కానీ బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఎమ్మెల్యేగా ఉన్న ప్రస్తుత ఎమ్మెల్యే ఆనాడు పోలీసులను పని చేసేవారని, కేసులు పెడుతూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ప్రచారం చేసి బదనాం చేశారన్నారు. కానీ ఈనాడు నియోజకవర్గంలో పోలీస్‌స్టేషన్లు పని చేయడం లేదని, గోదావరిఖని ఏసీపీ కార్యాలయం నుంచే నడుస్తున్నాయన్నారు. ఏసీపీ ఆఫీస్‌లో నోట్ల సంచులు ముడితేనే పోస్టింగ్‌లు ఇస్తున్నారని, మాజీ ఎమ్మెల్యేపై కేసులు పెట్టేందుకే ఇక్కడ పోస్టింగ్‌లు ఇప్పిస్తున్నారని ఆయన విమర్శించారు. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాల్సిన పోలీసులే అక్రమ కేసులు పెడితే ఎలా అని ఆయన ప్రశ్నించారు. పోలీసులు పద్ధతి మార్చుకోకపోతే పోలీస్‌స్టేషన్లకు కాంగ్రెస్ పార్టీ కార్యాలయాలని బోర్డులు పెట్టాల్సి వస్తుందని, ఆ పరిస్థితి తీసుకురావొద్దన్నారు. మానిఫెస్టో కమిటీ చైర్మన్‌గా, ముఖ్యమంత్రికి అత్యంత సన్నిహితంగా ఉండే మంథని ఎమ్మెల్యే ఏ ఒక్క పథకంలో మార్పు తీసుకురాలేదని, అనాడు చెప్పినట్లు అధికారం కోసం ఆడిన అబద్దాలేనన్నారు. నిమ్స్ ఆస్పత్రిలో మినహా ఏ ఆస్పత్రిలోనైనా ఎవరికైనా ఎల్ఓసీ ఇప్పించారా అని ఆయన ప్రశ్నించారు. తండ్రి ఆశయాల సాధన అంటూ పదే పదే చెప్పిన మంథని ఎమ్మెల్యే తన తండ్రి పేరు ఏర్పాటు చేసిన శ్రీపాద ట్రస్టు ద్వారా పేదలకు ఎందుకు సేవలు చేయడం లేదన్నారు. కాటారంలో ఓ ఎస్సీ బిడ్డ మెడిసిన్ సీటోకు ఫీజు కట్టలేని స్థితిలో ఉన్నానని మొరపెట్టుకుంటుంటే ట్రస్టు ద్వారా సాయం ఎందుకు చేయడం లేదని ప్రశ్నించారు. తనకు ఈనాడు 72వేల మంది ప్రజల ఆశీర్వాదం ఉందని, 40వేల మంది కార్యకర్తలు, బీఆర్ఎస్ పార్టీ, కేసీఆర్ కుటుంబం ఉందని, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మంథని ఎమ్మెల్యే ఉలికిపడేలా మాటలకు భయపడేదే లేదన్నారు. తండ్రి తర్వాత తమ్ముడు, కొడుకు ఇలా వారసులవ్వడం కాదని,ఈ మట్టిలో పుట్టిన బిడ్డను ఎమ్మెల్యే చేయాలన్నదే ఈ ప్రజాస్వామ్య పోరాటమని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు. మహిళా నాయకురాలు పుట్ట శైలజ, జక్కు హర్షిని రాకేష్, కేదారి గీత, నాయకులు లింగంపల్లి శ్రీనివాసరావు, తోపాటు నియోజకవర్గంలోని నాయకులు పుట్ట మధు అభిమానులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు మెరుగైన బోధన అందించేందుకు పటిష్ట కార్యాచరణ

-జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్
-పిల్లల జీవితాలను బాగు చేసే సువర్ణ అవకాశం మనకు లభించింది...
-జగిత్యాల పట్టణంలోని ఓల్డ్ హైస్కూల్ జడ్పీహెచ్ఎస్ బాలురు జడ్పిహెచ్ఎస్ బాలికల పాఠశాలల్లో
-ఉపాధ్యాయులకు నిర్వహించిన వేసవి శిక్షణ కార్యక్రమం
-జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్



జగిత్యాల మే 16 (వుదయం ప్రతినిధి) ప్రభుత్వ పాఠశాలల్లో చదివేందుకు వచ్చే విద్యార్థులకు మెరుగైన బోధన అందించేందుకు పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ అన్నారు శుక్రవారం జగిత్యాల పట్టణంలోని ఓల్డ్ హైస్కూల్ జడ్పీహెచ్ఎస్ బాలురు జడ్పిహెచ్ఎస్ బాలికల పాఠశాలల్లో ఉపాధ్యాయులకు నిర్వహించిన వేసవి శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ పాల్గొన్నారు అనంతరం జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ మాట్లాడుతూ విద్యా శాఖలో ఒకే రోజు మార్పు సాధ్యం కాదని నిర్విరామంగా ప్రయత్నం జరుగుతూ ఉండాలన్నారు టీచర్ వృత్తి లో మనం కొనసాగడానికి ఒకే కారణం ప్రభుత్వ పాఠశాలలకు వచ్చే పిల్లలు మాత్రమేనని నిరుపేద రైతులు కూలీలు బడుగు బలహీన వర్గాల కుటుంబాల నుంచి వచ్చిన పిల్లల జీవితాలను బాగు చేసే అవకాశం మనకు లభించిందన్నారు. భారత దేశంలో యువతకు మంచి విద్య నైపుణ్యం అందించగలిగితే సూపర్ పవర్ గా ఎదుగుతామన్నారు చదువుకునేందుకు సామర్థ్యం లేని పిల్లలు మన దగ్గర ఎవరూ లేరని. సమాజంలో మంచి పునాది ఉండాలంటే ఉపాధ్యాయులు కీలకమన్నారు జిల్లాలోని ఉపాధ్యాయులకు మే 13 నుంచి మే 31 వరకు కంటెంట్ ఎన్ రిచ్మెంట్ డిజిటల్ ఎడ్యుకేషన్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ లైఫ్ స్కిల్స్ లెర్నింగ్ అవుట్ కమ్స్ వంటి అంశాల పై గణిత సోషల్ మండల రిసోర్స్ పర్సన్ స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్లు ఐఆర్పీ లకు శిక్షణ అందిస్తున్నట్లు తెలిపారు ఉపాధ్యాయులంతా చిత్తశుద్ధితో కృషి చేస్తే విద్యార్థుల జీవితాల్లో మంచి మార్పు వస్తుందని. వేసవి శిక్షణలో నేర్చుకున్న అంశాలను బోధనలో ఉపాధ్యాయులు అమలు చేయాలని కలెక్టర్ కోరారు ఈకార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రామ్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# మండల విద్యాధికారిగా వెన్నంపల్లి శ్రీనివాస్



రాయపర్తి మే 16 (వుదయం ప్రతినిధి ): మండలం ఊకల్ జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలప్రధానోపాధ్యాయులు వెన్నంపల్లి శ్రీనివాస్ శుక్రవారం మండల విద్యాధికారిగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎంఈఓ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాలలను ప్రజలు ప్రజాప్రతినిధులతో మేధావులు స్వచ్ఛంద సేవా సంస్థలతో కలిసి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచి ప్రైవేటు పాఠశాలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయనే విధంగా కృషి చేస్తానని అన్నారు. ఎంఆర్సి సిబ్బంది బొకే శాలువాతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఐఎస్ కోఆర్డినేటర్ అలవాల శ్రీనివాస్, సిసిఓ జెరిపోతుల యాకయ్య, మెసెంజర్ ఐత శ్రీనివాస్, సీఆర్పీ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# శ్రవణ్ కుమార్ చెల్లెలు వివాహ వేడుకలో కాంగ్రెస్ నాయకుల సందడి



పెద్దపల్లి జిల్లా, మే, 16 (వుదయం), ప్రతినిధి: శ్రీరాంపూర్ మండలానికి చెందిన ఇరిగేషన్ శాఖ ఉద్యోగి శ్రవణ్ కుమార్ చెల్లెలు వివాహం వైభవంగా నిర్వహించబడింది. ఈ వేడుకకు శ్రీరాంపూర్ మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య పాల్గొన్నారు. వివాహ వేడుకలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గాజనవేన సదయ్య, ఏఎంసి మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి, మాజీ సర్పంచ్ మాధస్, సతీష్, ఆరెల్లి సుజాత, రమేష్, సునీల్ రావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా నేతలు తమ మధ్య స్నేహపూర్వకంగా ముచ్చటించారు. వివాహ వేడుక ప్రాంతీయంగా ప్రముఖులను ఆకర్షించింది.

# నేడే రాష్ట్ర రెవెన్యూ హౌసింగ్ సమాచార అండ్ పౌర సంబంధాల శాఖ మంత్రి పర్యటన.

-పర్యటన ఏర్పాట్ల పర్యవేక్షణ...
-భూభారతి రెవెన్యూ సదస్సులు పైలట్ ప్రాజెక్టుగా...
-జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్
-ప్రభుత్వ విప్ ధర్మపురి నియోజకవర్గ శాసనసభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్
-జిల్లా సుపరిండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్



జగిత్యాల మే 16 (వుదయం ప్రతినిధి) జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రంలో తేదీ 17 5 2025 (శనివారం) రాష్ట్ర రెవెన్యూ హౌసింగ్ సమాచార అండ్ పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పర్యటించనున్నారు ఈ సందర్భంగా జరగనున్న ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ ప్రభుత్వ విప్ ధర్మపురి నియోజకవర్గ శాసనసభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జిల్లా సుపర్ండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్ లతో కలిసి పరిశీలించారు అనంతరం జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ మాట్లాడుతూ బుగ్గారం మండల కేంద్రంలో భూ భారతి రెవెన్యూ సదస్సులు పైలట్ ప్రాజెక్టుగా నిర్వహించనున్నట్టు తెలిపారు మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ హై స్కూల్ ప్రాంగణంలో అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి మధుసూదన్ జగిత్యాల డిఎస్పీ రఘు చందర్ ఎమ్మార్వోలు ఎంపీడీవోలు ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు

# పశువులను అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు : ఏసిపి (ఫైనల్ న్యూస్ )



జన్నారం, మే 16(వుదయం విలేకరి) పశువులను అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మంచిర్యాల ఏసిపి ఆర్. ప్రకాష్ అన్నారు.రానున్న బక్రీద్ పండుగ నేపథ్యంలో శుక్రవారం రోజున జన్నారం మండలంలోని ఇంధనపల్లి గ్రామంలోని అటవీ చెక్ పోస్ట్ వద్ద లక్సెట్టిపేట సీఐ అల్లం నరేందర్ తో కలిసి పలు వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎలాంటి ధ్రువీకరణ అనుమతి,కొనుగోలు రసీదులు లేకుండా పశువులను వాహనాల్లో తరలించినట్లయితే వారిపై కేసులు నమోదు చేసి,వాహనాలను సీజ్ చేస్తామని పేర్కొన్నారు. నిబంధనలను అతిక్రమించిన వారిపై కఠిన చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రాజవర్ధన్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# డెంగ్యూ వ్యాధి పై ప్రతి ఒక్కరు అవగాహన కల్గి ఉండాలి : డా పృథ్విరాజ్ నాయక్, సీ హెచ్ ఓ వెంకటేశ్వర్లు



మధిర మే 16 (వుదయం ప్రతినిధి) మధిర మండలం పీహెచ్ సీ దెందుకూరు వైద్యులు డా పృథ్వి రాజ్ నాయక్, ఫీల్డ్ లెవెల్ పారా మెడికల్ పర్యవేక్షణ అధికారి, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అదికారిణి డాక్టర్ కళావతి బాయ్, జిల్లా జాతీయ కీటకజనిత వ్యాధి నిర్మూలన కార్యక్రమం (డి ఎల్ ఓ )డా వెంకటరమణల ఆదేశాల మేరకు శుక్రవారం ఉదయం పీహెచ్ సీ లో పీహెచ్ సీ హెడ్ క్వార్టర్ సిబ్బంది, పారా మెడికల్ సిబ్బంది సంయుక్తంగా హాజరైన గ్రామ ప్రజలు ఆధ్వర్యంలో జాతీయ డెంగ్యూ దినోత్సవం సందర్భంగా అవగాహన ర్యాలీ నిర్వహించినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సంవత్సర%శీ% డెంగీ వ్యాధి ప్రబలకుండా ప్రత్యేక వైద్య బృందాలు నియమించి పారా మెడికల్ సిబ్బందిని అప్రమత్తం చేస్తూ ప్రతి మంగళవారం ప్రతి శుక్రవారం డ్రై డే కార్యక్రమం నిరంతర%శీ%గా కొనసాగిస్తున్నట్లు వారు తెలియజేసినారు. దోమలు పుట్టకుండా, కుట్ట కుండా పలు జాగ్రత్తలు తీసుకోవాలని, డెంగీ వ్యాదిపై ప్రజలకు కరపత్రాలు పంపిణి చేసినారు. ఈ కార్యక్రమం లో పీహెచ్ సీ ఆరోగ్య సిబ్బంది డా. దివ్య శృతి హెల్త్ సూపర్ వైజర్ లు ఎఎన్ఎమ్ లు హెల్త్ అసిస్టెంట్ లు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

# పెద్దపల్లి జిల్లా: ఊపిరితిత్తుల వ్యాధితో బాధపడుతున్న బాలిక పేద కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన డాక్టర్



పెద్దపల్లి జిల్లా: మే, 16, (వుదయం) ప్రతినిధి: కాల్వ శ్రీరాంపూర్ మండలానికి చెందిన సురేష్ అనే వ్యక్తి కుమార్తె కుష్బూ ఆరోగ్య పరిస్థితి విషమంగా మారింది. ఊపిరితిత్తుల సంబంధిత సమస్యతో బాధపడుతున్న ఆమెను తక్షణ వైద్యం కోసం కరీంనగర్‌లోని కియా హాస్పిటల్‌లో చేర్పించారు. ప్రస్తుతం ఆమె పరిస్థితి ఆందోళన కలిగించేలా ఉంది. కుటుంబం ఆర్థికంగా బలహీనంగా ఉండటంతో చికిత్స ఖర్చులు భరించడం కష్టంగా మారింది. ఈ నేపథ్యంలో జనగామకు చెందిన సీనియర్ ఆర్.ఎం.పి డాక్టర్ రవి ఆదర్శంగా ముందుకు వచ్చి రూ.4,000 ఆర్థిక సహాయం అందించారు. మానవత్వాన్ని చాటుకుంటూ ఆయన చేసిన సహాయం పట్ల కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. కుష్బూకు ముగ్గురు చెల్లెళ్లు ఉన్నారు. చిన్న వయసులోనే తీవ్ర ఆరోగ్య సమస్యతో పోరాడుతున్న ఆమెకు మరింత సాయం అందించాలని కుటుంబ సభ్యులు ప్రజలకూ, సేవా సంస్థలకూ విజ్ఞప్తి చేస్తున్నారు.

# న్యాయం కావాలంటూ రిటైర్డ్ సైనిక ఉద్యోగి మౌన దీక్ష...

-నమ్మించి నట్టేట ముంచారు... స్నేహం పేరుతో నయవంచన...
-స్నేహం ముసుగులో మాజీ సైనిక ఉద్యోగికి ద్రోహం..
-కోరుట్ల మున్సిపాలిటీ ముందు మౌన దీక్ష...
-న్యాయం చేయాలంటూ మొన దీక్ష చేపట్టిన రిటైర్డ్ సైనికుడు వాసం వేద వ్యాసం...
-వీరి ఇరువురు నుండి న్యాయం చేయాలంటూ ఫ్లెక్సీలు...



కోరుట్ల మే 16 (వుదయం ప్రతినిధి) ఆయన పదవీ విరమణ పొందిన సైనిక ఉద్యోగి స్నేహం ముసుగులో చిన్ననాటి స్నేహితులు తనకు ద్రోహం తలపెట్టారని వాపోయారు కోరుట్ల పట్టణానికి చెందిన వాసం మున్సిపల్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న తోపారపు జగదీశ్వర్ అతని స్నేహితుడు ఉడ్నాల రామారావు తో కలిసి తనను నమ్మించి నట్టేట ముంచారని ఆవేదన వ్యక్తం చేశారు 20 సంవత్సరాల తన కష్టార్జితం రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఐదు లక్షల రూపాయలు తీసుకొని తనను నానా ఇబ్బందులకు గురి చేస్తున్నారని వాపోయారు రియల్ ఎస్టేట్ వ్యాపారం పెద్ద ఎత్తున చేస్తాడంటూ తనను నమ్మించారని కోట్లలో వెంచర్లు ఉంటాయని చెప్పి తనకు ద్రోహం తలపెట్టగా కన్నీటి పర్యంతమయ్యారు చివరకు విసిగి వేసారి మనోవేదనకు గురైనట్లు వేద వ్యాస్ తెలిపారు తోపారపు జగదీశ్వర్ ఓడ్నాల రామారావు వ్యవహార శైలి తనలో తీవ్ర మనోవేదనకు గురిచేసిందని దాంతో తన ఆరోగ్య పరిస్థితి దెబ్బతిందని వాపోయారు మెరుగైన వైద్యం కోసం డబ్బులు అవసరం ఉందని ఎంత చెప్పినా వినిపించుకోవడంలేదని తప్పని పరిస్థితుల్లో తోపారపు జగదీశ్వర్ పనిచేస్తున్న మున్సిపల్ కార్యాలయం ఎదుట మౌన దీక్ష చేపట్టాల్సిన పరిస్థితి వచ్చిందని కన్నీటి పర్యంతమయ్యారు జిల్లా కలెక్టర్ ఇతర ఉన్నతాధికారులు తనకు న్యాయం చేయాలని వేడుకున్నారు అనంతరం కార్యాలయంలో వినతిపత్రం సమర్పించి వారు ఇచ్చిన చెక్కులు బాండ్ పేపర్ తదితర వాటితో చట్ట పరిధిలో న్యాయపోరాటం చేస్తానని తెలిపారు మాజీ సైనికు ఉద్యోగినైన నన్ను ఇంతలా ఇబ్బందులకు గురి చేస్తున్నా వీరిద్దరి వ్యవహారాన్ని న్యాయస్థానానికి తీసుకెళ్లి సుమోటోగా స్వీకరించి కేసులు నమోదు చేయాలని వేడుకుంటున్నారు


# ఇందిర సౌరగిరి జల వికాస పథకం ద్వారా గిరిజన రైతులకు ఆర్థిక స్వావలంబన,

ఇందిర సౌరగిరి జల వికాస పథకం పైలట్ ప్రాజెక్టు ప్రారంభానికి ముమ్మర ఏర్పాట్లు,
గిరిజన రైతులకు సౌర నీటిపారుదలతో సుస్థిర సాగు,
నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్,



నాగర్ కర్నూల్ మే 16(వుదయం ప్రతినిధి) జిల్లా లోని అచ్చంపేట నియోజకవర్గం పరిధిలోని అమ్రాబాద్ మండలం, మాచారం గ్రామం లో ఇందిర సౌరగిరి జల వికాసం పథకానికి పైలట్ ప్రాజెక్టు ప్రారంభ పనులు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, అటవీ హక్కుల చట్టం ఆర్ఓఎఫ్ఆర్ కింద భూమి హక్కులు కలిగి ఉన్న గిరిజన రైతుల ఆర్థిక మరియు జీవన ప్రమాణాలను మెరుగుపరచడానికి ఇందిర సౌరగిరి జల వికాస పథకాన్ని తెలంగాణ రాష్ట్రంలో పైలెట్ ప్రాజెక్టుగా నాగర్ కర్నూల్ జిల్లాలోని అచ్చంపేట నియోజకవర్గం, అమ్రాబాద్ మండలం, మాచారం గ్రామంలో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి మే 18 న ఈ పథకాన్ని ప్రారంభిస్తున్నారని, నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ వివరించారు. ఇందిర సౌరగిరి జల వికాస పథకం ద్వారా రాష్ట్రంలోని 2.10 లక్షల మంది గిరిజన రైతుల భూములకు విద్యుత్, సాగునీటి సౌకర్యాలను కల్పించనున్నట్లు తెలిపారు. మాచారం గ్రామంలో పైలట్ ప్రాజెక్టు ద్వారా ఆర్ ఓ ఎఫ్ ఆర్ పట్టాలు కలిగి ఉన్న 27 మంది గిరిజన రైతుల 50 ఎకరాలకు సౌరశక్తితో కూడిన నీటిపారుదల అందించడానికి 16 బోర్లను వేసి స్ప్రింక్లర్ల ద్వారా నీటినందించేందుకు ఏర్పాటు చేశారు. ప్రభుత్వం గిరిజన రైతుల ఆర్థిక మరియు జీవన ప్రమాణాలను పెంపొందించే ప్రయత్నాలలో భాగంగా ఆర్ ఓ ఎఫ్ ఆర్ చట్టం ద్వారా అందించిన గిరిజనుల భూముల్లో పళ్ళతోటల పెంపకం, అంతర్గత పంటలు, ద్వారా వారి జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలిపారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న ఇందిర సౌరగిరి జల వికాస పథకం ద్వారా గిరిజనులు తమ భూములను సాగు చేసుకోవడానికి ఎంతో ఉపయోగపడుతుందని గిరిజనులో గణనీయమైన ఆర్థికంగా అభివృద్ధి చెందుతారన్నారు. ఇందిర సౌరగిరి జల వికాస పథకంలో సౌరశక్తితో నడిచే నీటిపారుదల సౌకర్యం మాత్రమే కాకుండా, బిందు సేద్యం ద్వారా ఉద్యానవన పంటలకు మద్దతుతో నిమ్మ మొక్కలు, బత్తాయి మొక్కలు, మామిడి మొక్కలు, అవకాడ మొక్కలు, కొబ్బరి మొక్కలు, వెదురు మొక్కలను నాటి శాశ్వత దిగుబడి ప్రారంభమయ్యే వరకు ఇతర పంటల ద్వారా మధ్యంతర ఆదాయ మద్దతు కూడా అందించేందుకు ఈ పథకం ద్వారా చర్యలు చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలిపారు. ప్రత్యామ్నాయ పంటలైన అవకాడో, వెదురు, దానిమ్మ డ్రాగన్ ఫ్రూట్ అంజీర్ వంటి పంటలు గిరిజనులు సాగు చేసేందుకు కార్యాచరణ రూపొందించుకొని ఉద్యాన శాఖ అధికారులు గిరిజన రైతులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ సూచించారు

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ దేవసహాయం, మన్ననూర్ ఐటీడీఏ పీవో రోహిత్ గోపిడి, డీటీడీవో ఫిరంగి, డీపీవో మోహన్‌రావు, జిల్లా ఉద్యానవన అధికారులు జగన్, లక్ష్మణ్ వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బిజినెస్



# బడ్జెట్ కార్ల సెగ్మెంట్‌లో పోటాపోటీ..

## ది బెస్ట్ కారు ఏదంటే?



భారతదేశంలో జనాభాపరంగా ముందు వరుసలో ఉంటుంది. ఈ జనాభాలో కూడా మధ్యతరగతి కుటుంబాలు అధికంగా ఉంటాయి. ఈ నేపథ్యంలో మధ్యతరగతి కుటుంబాలకు సొంత కారు అనేది ఓ కల. కాబట్టి ఇలాంటి మధ్యతరగతి ప్రజలను ఆకట్టుకునేందుకు అన్ని కంపెనీలు బడ్జెట్ ఫ్రెండ్లీ కార్లను రిలీజ్ చేస్తూ ఉంటాయి. ఈ నేపథ్యంలో ప్రముఖ కంపెనీలు అయిన టాటా మోటార్స్, మారుతీ సుజుకీ కంపెనీలు బడ్జెట్ ఫ్రెండ్లీ కార్లను రిలీజ్ చేశాయి. ముఖ్యంగా టాటా టియాగోతో మారుతీ సుజుకీ వ్యాగన్ ఆర్ పోటీ పడుతుంది. టాటా టియాగో బేస్ వేరియంట్ ధర రూ. 5.70 లక్షల నుంచి ప్రారంభమవుతుంది. మారుతి సుజుకి వ్యాగన్ ఆర్ బేస్ వేరియంట్ ధర రూ. 6.60 లక్షల నుంచి ప్రారంభమవుతుంది. అయితే టాటా టియాగో, మారుతి సుజుకీ వ్యాగన్ ఆర్ రెండూ అధునాతన ఫీచర్లతో అందుబాటులో ఉన్నాయి. టాటా టియాగోలో 10.25 అంగుళాల ఇన్ఫోటైన్‌మెంట్ సిస్టమ్, డిజిటల్ ఇన్‌స్ట్రుమెంట్ క్లస్టర్, ఆటోమేటిక్ క్లైమేట్ కంట్రోల్ ఇతర ఫీచర్లు ఉన్నాయి. అయితే వ్యాగన్ ఆర్‌లో సెమీ-డిజిటల్ ఇన్‌స్ట్రుమెంట్ క్లస్టర్, 8 అంగుళాల ఇన్ఫోటైన్‌మెంట్ స్క్రీన్, మాన్యువల్ ఎయిర్ కండిషనింగ్ వంటి ఫీచర్లు ఉన్నాయి. ప్రయాణికుల భద్రత విషయానికి వస్తే టాటా మోటార్స్ టియాగో కారులో ముందు భాగంలో ఎయిర్‌బ్యాగ్‌లు, ఏబీఎస్, ఈఎస్‌సీ, ట్రాక్షన్ కంట్రోల్, ఇతర భద్రతా లక్షణాలతో ఆకట్టుకుంటుంది. ఈ కారు గ్లోబల్ ఎన్‌సీఏపీలో ఫోర్ స్టార్ భద్రతా రేటింగ్‌ను సాధించింది. మరోవైపు మారుతి సుజుకీ వ్యాగన్ ఆర్ ఇటీవల ఆరు ఎయిర్‌బ్యాగ్‌లను ప్రామాణిక లక్షణంగా అప్ డేట్ చేసింది. అలాగే ట్రాక్షన్ కంట్రోల్, ఏబీఎస్, ఈఎస్‌సీ వంటి ఫీచర్లు కూడా ఉన్నాయి. టాటా టియాగోలో 1.2 ఎల్ ఇన్‌లైన్ త్రీ-సిలిండర్ నేచురల్లీ ఆస్పిరేటెడ్ పెట్రోల్ ఇంజన్ ఉంది. అందువల్ల 82 బీహెచ్‌పీ శక్తిని 113 ఎన్‌ఎం పీక్ టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది.

ఈ కారు ఫైవ్-స్పీడ్ మాన్యువల్ లేదా ఏఎంటీ గేర్‌బాక్స్‌తో వస్తుంది. అలాగే ఈ కారు ఇంజన్ సీఎన్‌జీ ఎంపికతో కూడా అందుబాటులో ఉంది. మరోవైపు వ్యాగన్ ఆర్ కొనుగోలుదారులు 1.0 ఎల్ ఇన్లైన్ మూడు సిలిండర్ల పెట్రోల్ ఇంజిన్ లేదా 1.2 ఎల్ ఇన్లైన్ నాలుగు సిలిండర్ల పెట్రోల్ ఇంజిన్ నుంచి నచ్చినదాన్ని ఎంచుకోవచ్చు. రెండు ఇంజన్లు 5-స్పీడ్ మాన్యువల్ లేదా ఏఎంటీ గేర్‌బాక్స్‌తో వస్తాయి. అయితే సీఎన్‌జీ ఎంపిక మాత్రం 1.0 ఎల్ ఇంజిన్‌తో మాత్రమే అందుబాటులో ఉంది. మారుతి సుజుకి వ్యాగన్ ఆర్, టాటా టియాగో రెండూ భారతీయ కొనుగోలుదారుల ప్రసిద్ధ ఎంపికలు అని నిపుణులు చెబుతున్నారు. అయితే కొనుగోలుదారులు మరింత భద్రత, మెరుగైన ఫీచర్లను కోరుకుంటే టాటా టియాగోను పరిగణించడం ఉత్తమమని పేర్కొంటున్నారు. ప్రాధాన్యత విశ్వసనీయత, ఇంజిన్ మెరుగుదల, ఇంధన సామర్థ్యం గురించి కారును కొనుగోలు చేసే వారైతే మారుతి సుజుకి వ్యాగన్ ఆర్‌ను ఎంచుకోవచ్చని పేర్కొంటున్నారు.



# ట్రంప్‌తో ముకేష్ అంబానీ భేటీ

రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముకేష్ అంబానీ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో భేటీ అయ్యారు. ట్రంప్ కోసం ఎమిర్ ఆఫ్ ఖతార్ దోహాలో ప్రభుత్వ విందు ఏర్పాటు చేశారు. ఈ విందుకు ముకేష్ అంబానీ హాజరయ్యారు. ట్రంప్ ఎన్నికైన తర్వాత ఇది రెండో సారి భేటీ. ఈ ఏడాది జనవరిలోనూ ట్రంప్ అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన సమయంలో 100 మందికి ఇచ్చిన ప్రత్యేక విందులో నీతా అంబానీ, ముకేశ్ అంబానీ పాల్గొన్నారు. రష్యా నుంచి ముడిచమురును రిలయన్స్ దిగుమతి చేసుకొని, పెట్రోలు వంటి ఇంధనాలు తయారుచేసి వాటిని అమెరికాకు విక్రయిస్తోంది. గూగుల్, మెటా వంటి అమెరికా దిగ్గజాలకు రిలయన్స్ జియోలో వాటాలున్నాయి. ఖతార్‌తోనూ రిలయన్స్‌కు వ్యాపార సంబంధాలున్నాయి. ఈ క్రమంలో ట్రంప్‌తో ముకేష్ అంబానీ భేటీ ప్రాధాన్యతను సంతరించుకుంది.

# కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు డీఏ మూడు శాతం పెంచే అవకాశం



కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు కేంద్రం గుడ్ న్యూస్ చెప్పనుంది. ద్రవ్యోల్బణం నేపథ్యంలో సాధారణ ధరలను ఎదుర్కోవడానికి ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు డియర్‌నెస్ అలవెన్స్ సహాయపడుతుంది. డీఏను జనవరి నుండి జూన్ వరకు, జూలై నుంచి డిసెంబర్ వరకు సంవత్సరానికి రెండుసార్లు సవరిస్తారు. ఈ నేపథ్యంలో జూలై సవరణ గురించి కేంద్రం కీలక నిర్ణయం తీసుకుందని నిపుణులు చెబుతున్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర మంత్రివర్గం ఈ ఏడాది మార్చిలో డీఏను 2 శాతం పెంచింది. ఈ పెంపు జనవరి 1, 2025 నుంచి అమల్లోకి వచ్చింది, దీని వల్ల కోటి మందికి పైగా ఉద్యోగులు, పెన్షనర్లు ప్రయోజనం పొందారు. ఈ సవరణతో డియర్‌నెస్ అలవెన్స్ (డీఏ) 53 శాతం నుంచి 55 శాతానికి పెరిగింది. దీని వల్ల ప్రభుత్వ ఉద్యోగుల జీతం పెరిగింది. మునుపటి డీఏ పెంపు జూలై 2024లో చేశారు. ఆ సమయంలో దీనిని 50 శాతం నుంచి 53 శాతానికి పెంచారు. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు జూలై-డిసెంబర్ 2025 కాలానికి తదుపరి డీఏ పెంపు నవీకరణ కోసం ఎదురు చూస్తున్నారు. ఇది 7వ వేతన సంఘం కింద షెడ్యూల్ చేసిన చివరి డీఏ భత్యం పెంపు అవుతుంది. ఇది అక్టోబర్/నవంబర్ నాటికి ప్రకటిస్తారని భావిస్తున్నారు. డీఏ పెంపును సంవత్సరానికి రెండుసార్లు ప్రకటిస్తారు %-% మార్చి/ఏప్రిల్‌లో ఒకసారి, అక్టోబర్/నవంబర్‌లో రెండవసారి ప్రకటిస్తారు. కార్మిక మంత్రిత్వ శాఖ పరిధిలోని లేబర్ బ్యూరో మార్చి 2025 సంవత్సరానికి ఆల్ ఇండియా కన్స్యూమర్ ప్రైస్ ఇండెక్స్ ఫర్ ఇండస్ట్రియల్ వర్కర్స్ డేటాను విడుదల చేసింది. ఈ డేటాలో డీఏ పెంపుపై కొత్త ఆశలు కల్పించారు. మార్చిలో సీపీఐడబ్ల్యూ సూచిక 0.2 పాయింట్లు పెరిగి 143.0కి చేరుకుంది. సీపీఐఐడబ్ల్యూ సూచిక అంటే పారిశ్రామిక కార్మికుల వినియోగదారుల ధరల సూచిక. ఇది భారతదేశంలోని పారిశ్రామిక కార్మికుల ద్రవ్యోల్బణాన్ని ప్రత్యేకంగా వస్తువులు, సేవల బుట్ట ధరలలో మార్పులను ట్రాక్ చేయడం ద్వారా కొలుస్తుంది.

డీఏ పెంపు గణన సీపీఐఐడబ్ల్యూ డేటాతో ముడిపడి ఉన్నందున ఇది సానుకూల సంకేతమని నిపుణులు చెబుతున్నారు. ఏడో వేతన కమిషన్ కింద 12 నెలల సీపీఐఐడబ్ల్యూ సగటును తీసుకొని డీఏ / డీఆర్ పెంపును లెక్కిస్తారు. గతంలో అంటే నవంబర్ 2024 నుంచి ఫిబ్రవరి 2025 వరకు ఏఐ సీపీఐఐడబ్ల్యూ ఆధారంగా ద్రవ్యోల్బణం సంఖ్యలలో నిరంతర తగ్గుదల కనిపించింది. ఇప్పుడు ట్రెండ్ మారినందున, ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు అధిక సీపీఐఐడబ్ల్యూ ఆధారంగా మంచి డీఏ పెంపును పొందుతారనే ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# హార్పిక్ డ్రైన్‌ఎక్స్ పర్ట్ తో విప్లవాత్మకమైన ఆవిష్కరణను ప్రారంభించిన హార్పిక్





ప్రముఖ అంతర్జాతీయ వినియోగదారు ఆరోగ్యం మరియు పరిశుభ్రతా కంపెనీ రెకిట్, సరికొత్త హార్పిక్ డ్రైన్ ఎక్స్ పర్ట్ తో తమ డ్రైన్ క్లీనర్ శ్రేణిలో విప్లవాత్మకమైన కొత్త సూత్రీకరణను విడుదల చేసింది. ఈ నవీన ఉత్పత్తి సౌకర్యాన్ని పునః నిర్వచిస్తోంది, కేవలం 15 నిముషాల్లోగే కిచెన్ డ్రైన్స్ అడ్డంకులను తొలగించే భారతదేశపు అత్యంత వేగవంతమైన డ్రైన్ క్లీనర్‌లి తో వినియోగదారులకు కేటాయిస్తుంది. భారతదేశపు అత్యంత విశ్వశనీయమైన పరిశుభ్రత బ్రాండ్స్ లో ఒకటి, హార్పిక్ ఎల్లప్పుడూ తమ రోజూవారీ సమస్యల కోసం ఆధునిక పరిష్కారాలతో లక్షలాది కుటుంబాల పై ఎల్లప్పుడూ దృష్టి కేంద్రీకరిస్తుంది. సరికొత్త హార్పిక్ డ్రైన్‌ఎక్స్ పర్ట్ తో, బ్రాండ్ ఇప్పుడు కిచెన్ క్లాగ్స్ కోసం భారతదేశపు అత్యంత ఉన్నతంగా మరియు వేగవంతంగాలి డ్రైన్ ను శుభ్రం చేసే ఆవిష్కరణను మార్కెట్ కు తెచ్చింది. మూసుకుపోయిన డ్రైన్స్ సాధారణమైన కుటుంబపు సవాలు. ఇది దైనందిన జీవితానికి ఆటంకం కలిగిస్తుంది. సంప్రదాయబద్ధమైన పరిష్కారాలైన ప్లంజర్స్, వైర్స్ మరియు గృహ పరిష్కారాలైన బేకింగ్ సోడా లేదా వేడి నీరు వంటివి చాలా సమయాన్ని వృథా చేస్తాయి, గందరగోళంగా ఉంటాయి మరియు ప్రభావవంతంగా ఉండవు. ప్లంబర్ ను పిలవడం మరింత ఆలస్యానికి మరియు అసౌకర్యానికి దారితీస్తుంది, మరింత నిరాశను కలిగిస్తుంది. దీనిని పరిష్కరించడానికి, హార్పిక్ డ్రైన్‌ఎక్స్ పర్ట్ ఆధునిక సూత్రీకరణ వినియోగదారులకు శక్తివంతమైన, వేగవంతమైన మరియు ఇబ్బంది లేని డ్రైన్-క్లీనింగ్ అనుభవం అందిస్తోంది. ఇది కేవలం 15 నిముషాల్లోనే కిచెన్ కు సాధారణ పరిస్థితిని పునరుద్ధరిస్తోంది, పనితీరు మరియు సౌకర్యం కోసం కొత్త కొల ప్రమాణాన్ని నెలకొల్పుతుంది.

# సాలరీ అకౌంట్‌తో ప్రయోజనాలు..



సాలరీ అకౌంట్ కింద ఓవర్‌డ్రాఫ్ట్ ప్రయోజనం ప్రజలకు లభిస్తుంది. ఓవర్‌డ్రాఫ్ట్ అంటే అత్యవసర పరిస్థితుల్లో మీరు ఖాతా నుండి డబ్బును ఉపసంహరించుకోవచ్చు. అంటే మీ అకౌంట్‌లో డబ్బులు లేకున్నా ఓవర్ డ్రాఫ్ట్ ద్వారా కొంత అమౌంట్‌ను పొందవచ్చు. చాలా మందికి బ్యాంకు అకౌంట్లు ఉంటాయి. అయితే కొన్ని ఖాతాల వల్ల ఎన్నో ప్రయోజనాలు ఉంటాయి. కానీ చాలా మందికి తెలియవు. బ్యాంకు అందించే వివిధ రకాల ఖాతాలు ఉన్నాయి. వీటిలో కరెంట్ ఖాతా, ఫిక్స్‌డ్ డిపాజిట్ ఖాతా, సేవింగ్స్ ఖాతా మొదలైనవి ఉన్నాయి. సాధారణంగా చాలా మందికి పొందుపు ఖాతాల ఉంటాయి. మీరు ఆ అకౌంట్‌ను సాలరీ అకౌంట్‌గా మార్చుకోవచ్చు. ఇదిలా ఉండగా, సాలరీ అకౌంట్‌తో చాలా ప్రయోజనాలు ఉంటాయంటున్నారు నిపుణులు. ఆ ప్రయోజనాలు చాలా మందికి తెలియవు. దీనివల్ల ప్రజలు సాలరీ అకౌంట్‌ను నిర్వహించడానికి భయపడుతుంటారు. సాలరీ అకౌంట్ కింద ఓవర్‌డ్రాఫ్ట్ ప్రయోజనం ప్రజలకు లభిస్తుంది. ఓవర్‌డ్రాఫ్ట్ అంటే అత్యవసర పరిస్థితుల్లో మీరు ఖాతా నుండి డబ్బును ఉపసంహరించుకోవచ్చు. అంటే మీ అకౌంట్‌లో డబ్బులు లేకున్నా ఓవర్ డ్రాఫ్ట్ ద్వారా కొంత అమౌంట్‌ను పొందవచ్చు. ఓవర్‌డ్రాఫ్ట్ సద్వినియోగం చేసుకున్న తర్వాత అత్యవసర పరిస్థితుల్లో మీరు డబ్బు అప్పుగా తీసుకోవాల్సిన అవసరం ఉండదు లేదా క్రెడిట్ కార్డును ఎక్కువగా ఉపయోగించాల్సిన అవసరం ఉండదు. చాలా బ్యాంకులు సాలరీ అకౌంట్‌లకు బీమా కవరేజీని కూడా అందిస్తున్నాయి. మీరు దీని కింద ఆరోగ్య బీమా తీసుకుంటే ఆకస్మిక వైద్య ఖర్చుల గురించి మీరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. ఆరోగ్య బీమా వల్ల కూడా అనేక ప్రయోజనాలు ఉన్నాయి. నేటి కాలంలో వైద్య ఖర్చులు పెరుగుతున్నాయి. ఈలోగా బీమా మాత్రమే ఉపయోగపడుతుంది. అయితే, దీని కోసం మీరు ప్రీమియం చెల్లించాల్సి ఉంటుంది. మీ వేతనం అంత కాకపోతే ప్రభుత్వం రూ. 5 లక్షల వరకు ఉచిత ఆరోగ్య బీమాను కూడా అందిస్తుంది. ఇది ఆయుష్మాన్ యోజన ద్వారా లభిస్తుంది. అయితే, ఈ పథకం ప్రయోజనాలను పొందడానికి ఒక జీతం నిర్ణయించింది.

# జాతీయం – అంతర్జాతీయం




## టిఎఎస్ఎంఎసిలో మనీలాండరింగ్ కేసులో ఈడి సోదాలు

చెన్నై : తమిళనాడు స్టేట్ మార్కెటింగ్ కార్పోరేషన్ (టిఎఎస్ఎంఎసి)తో ముడిపడిన మనీలాండరింగ్ కేసు(పిఎంఎల్ఎ)కి సంబంధించి ఈడి శుక్రవారం ఉదయం రాష్ట్రవ్యాప్తంగా మరోసారి సోదాలు చేపట్టింది. పిఎంఎల్ఎ కింద 10 ప్రాంతాల్లో సోదాలు నిర్వహించినట్లు ఈడి అధికారులు తెలిపారు. మార్చిలో ఈడి మొదటిసారి దాడులు నిర్వహించిన సంగతి తెలిసిందే. ఈ సమయంలో టిఎఎస్ఎంఎసి కార్యకలాపాల్లో పలు అవతవకలను గుర్తించినట్లు వెల్లడించింది. టెండర్లను తారుమారు చేసిందని, మద్యం కంపెనీల ద్వారా రూ.వెయ్యికోట్ల విలువైన 'లెక్కల్లో చూపని' నగదు లావాదేవీలు జరిపినట్లు తెలిపింది. టిఎఎస్ఎంఎసి ఉద్యోగులు, డిస్టిలరీల కార్పోరేట్ కార్యాలయాలు మరియు ప్లాంట్లపై దాడి చేసిన తర్వాత అవినీతికి సంబంధించిన ఆధారాలు లభ్యమయ్యాయని ఈడి ఒక ప్రకటనలో తెలిపింది. టిఎఎస్ఎంఎసి రవాణా టెండర్ కేటాయింపుల్లో అక్రమాలు జరిగాయని, దరఖాస్తుదారు కెవైసి వివరాలు మరియు డిమాండ్ డ్రాఫ్ట్ (డిడి)ల మధ్య పొంతనలేదని పేర్కొన్నారు. ఒకే దరఖాస్తుదారునికి టెండర్లు కేటాయించారని అన్నారు. రవాణాదారులకు టిఎఎస్ఎంఎసి ఏడాదికి రూ.100 కోట్లకు పైగా చెల్లించిందని ఆప్రకటనలో తెలిపింది. టిఎఎస్ఎంఎసి రాష్ట్రంలో మద్యం వ్యాపారంపై గుత్తాధిపత్యం కలిగిన ఉన్న ప్రభుత్వం సంస్థ.

## జులై 9కి సార్వత్రిక సమ్మె వాయిదా




న్యూఢిల్లీ : ఈ నెల 20న జరగాల్సిన కార్మిక సంఘాల సార్వత్రిక సమ్మె జులై 9 నాటికి వాయిదా పడింది. గురువారం నాడిక్కడ కేంద్ర కార్మిక సంఘాల నేతలు సమావేశమయ్యారు. దేశంలో ప్రస్తుత పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ఈ నెల 20న జరగాల్సిన సార్వత్రిక సమ్మెను వాయిదా వేయాలని నిర్ణయించారు.

ఈ మేరకు కేంద్ర కార్మిక సంఘాల సమాఖ్య గురువారం ఒక ప్రకటన విడుదల చేసింది. దేశం ఇంత తీవ్రమైన పరిస్థితిని ఎదుర్కొంటున్నప్పటికీ, కేంద్ర ప్రభుత్వం దుర్మార్గంగా వ్యవహరిస్తూ, లేబర్ కోడ్‌ల అమలును దూకుడుగా ముందుకు తీసుకెళ్తోందని విమర్శించారు. కార్మికుల పని గంటలను పెంచుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్మిక సంఘాల హక్కులను కాలరాస్తోందని కేంద్ర కార్మిక సంఘాల నేతలు విమర్శించారు. జులై 9న సార్వత్రిక సమ్మెను నిర్వహించాలని కేంద్ర కార్మిక సంఘాలు నిర్ణయించినట్లు పేర్కొన్నారు. దీనిపై యజమానులు,

అధికారులకు అవసరమైన సమాచారం అందజేయాలని సూచించారు. ఈ నెల 20న పని ప్రదేశం, స్థానిక, జిల్లా స్థాయిల్లో సమీకరణలు జరగాలని తెలిపారు. ప్రజల్లో సమ్మె ప్రచారాలను కొనసాగించాలని పేర్కొన్నారు. జులై 9వ తేదీన సమ్మెను జయప్రదం చేసేందుకు సమాయత్తం కావాలని కేంద్ర కార్మిక సంఘాల నేతలు పిలుపునిచ్చారు.

## అణగారిన వర్గాలకు భయపడే కులగణనకు ప్రధాని అంగీకారం



దర్భంగా: దేశంలో అణగారిన వర్గాల నుంచి వ్యతిరేకత ఎదురవుతుందనే భయంతోనే ప్రధాని మోడీ కులగణనకు అంగీకరించారని లోక్‌సభలో ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ అన్నారు. వెనుకబడిన వర్గాల తరఫున పోరాడుతున్న ప్రతిపక్షానికి ప్రధాని భయపడ్డారని అన్నారు.

బీహార్‌లోని దర్భంగాలో నిర్వహించిన సమావేశంలో మిథిలా యూనివర్సిటీ విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. తాను ఇక్కడికి రాకుండా అడ్డుకునేందుకు స్థానిక నేతలు, అధికారులు ఎంతో ప్రయత్నించారని అన్నారు. అన్ని అడ్డంకుల్నీ అధిగమించి వచ్చానని చెప్పారు. ఈ ఏడాది చివర్లో బీహార్ శాసనసభ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో బీహార్‌లో యువతతో మమేకమయ్యేందుకు తలపెట్టిన 'శిక్షా న్యాయ సంవాద్' కార్యక్రమాన్ని రాహుల్ గాంధీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 'ఈ సమావేశాన్ని అడ్డుకునేందుకు అధికారపార్టీ నాయకులు, అధికారులు ఎంతో ప్రయత్నించారు. యూనివర్సిటీ గేటు బయటే నా కారును నిలిపివేశారు. బీహార్ ప్రభుత్వం నన్ను ఎందుకు ఆపలేకపోయిందో తెలుసా? మీ అందరి అభిమానమే నన్ను ముందుకు నడిపించింది. ఇదే శక్తి నరేంద్ర మోడీని గద్దె దించుతుంది. ప్రతిపక్షాల డిమాండ్ మేరకే కులగణనను మోడీ అంగీకరించారు. ఈ విషయం దేశ ప్రజలందరికీ తెలుసు'' అని అన్నారు. ఎన్‌డిఎ ప్రభుత్వం అంబానీ, అదానీల కోసమే పని చేస్తోందని రాహుల్ విమర్శించారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్న తెలంగాణలో చేపట్టిన విధంగా దేశవ్యాప్తంగా కులగణన చేపట్టాలని, ప్రయివేటు కళాశాలలు, యూనివర్సిటీల్లో రిజర్వేషన్లు కల్పించాలని, ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ కోసం కేటాయించిన నిధులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం మెడలు వంచైనా వీటిని సాకారం చేసుకోవాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు.

## ఇమ్రాన్‌ఖాన్‌కు పాలీగ్రాఫీ టెస్టులు

పాకిస్థాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ అబద్ధాలు చెపుతున్నాడా? లేదా అనేది నిర్ధారించే అత్యంత కీలకమైన పాలీగ్రాఫ్ టెస్టు జరుగుతుంది. 2023 మే 9వ తేదీన జరిగిన హింసాత్మక ఘటనలు , ఘర్షణల ఉదంతంలో ఆయనకు పాలీగ్రాఫీ టెస్టులకు పాకిస్థాన్ యాంటీటెర్రరిజం కోర్టు గురువారం అనుమతి మంజూరీ చేసింది. ఇప్పటికే పలు కేసులకు సంబంధించి ఈ క్రికెట్ దిగ్గజ రాజకీయ నేత రావల్పిండి జైలులో ఉన్నారు. ఆయన ఆరోగ్యం విషమించిందని, అసలు బతికి ఉన్నాడా? లేదా అనే అనుమానాల వార్తలు వెలువడుతున్న దశలో ఈ పరీక్షలకు క్లియరెన్స్ ఇచ్చారు. వచ్చే 12 రోజులలో ఎప్పుడైనా ఆయనకు రావల్పిండిలోని అడియాలా జైలులో పరీక్షలు నిర్వహించాల్సి ఉంటుందని కోర్టు తెలిపింది.

## ఇరాన్‌పై ఒత్తిడి కొనసాగిస్తున్న ట్రంప్

అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇరాన్‌పై ఒత్తిడిని కొనసాగిస్తున్నారు. ఇరు దేశాల మధ్య నెలకొన్న దౌత్య ప్రతిష్టంభనకు రెండు పరిష్కారాలు మాత్రమే వున్నాయని, అవి–అణు కార్యక్రమంపై ఒప్పందం కుదుర్చుకోవడం లేదా వైమానిక వాడులు ఎదుర్కొనడం ఈ రెండేనని చెప్పారు. కతార్‌లో వాణిజ్య నేతలతో మాట్లాడుతూ ట్రంప్, ఇరాన్ సమస్యను క్రూరమైన పద్ధతిలో కాకుండా తెలివైన పద్ధతిలో పరిష్కరించాలని భావిస్తున్నామని చెప్పారు. తెలివిగా వ్యవహరించడమా లేక క్రూరంగా వ్యవహరించడమా ఈ రెండే మన ముందున్న ప్రత్యామ్నాయాలని చెప్పారు. ఇరాన్ అణు కార్యక్రమంపై దౌత్య ఒప్పందం కుదుర్చుకోవాలని కతార్ అమీర్ షేక్ తమిన్ బిన్ హమద్ కూడా బాగా ఔషి చేస్తున్నారని, ఈ విషయంలో ఆయన నిజంగా పోరాడుతున్నారని, అందుకు ఇరాన్ కృతజ్ఞతలు చెప్పాలని ట్రంప్ వ్యాఖ్యానించారు.



## భుజ్‌లో భారతవైమానిక స్థావరాన్ని సందర్శించిన రక్షణమంత్రి

న్యూఢిల్లీ :గుజరాత్‌లోని భుజ్‌లో భారత వైమానిక దళం (ఐఎఎఫ్) స్థావరాన్ని రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ గురువారం ఉదయం సందర్శించారు. ఆయనతో పాటు వైమానిక దళ చీఫ్ ఎయిర్ చీఫ్ మార్షల్ ఎ.పి.సింగ్ కూడా ఉన్నారు. పాక్ దాడులను తిప్పికొట్టిన సైనికులను ఆయన అభినందించారు. భారత ప్రజల తరపున మన సైన్యం మనకు గర్వకారణం అనే సందేశాన్ని తీసుకువచ్చానని అన్నారు. పహల్గాం దాడిలో ప్రాణాలు కోల్పోయిన పౌరులకు, ఆపరేషన్ సిందూర్ సమయంలో మాతృభూమి సేవలో వీరమరణం పొందిన సైనికులకు కూడా రక్షణమంత్రి నివాళులర్పించారు. గాయపడిన సైనికులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆపరేషన్ సిందూర్ విజయవంతమైన తర్వాత, పాకిస్తాన్ భుజ్ ఐఎఎఫ్ స్థావరం లక్ష్యంగా డ్రోన్‌లు, క్షిపణులతో దాడి చేసిన సంగతి తెలిసిందే. స్థావరాలకు ఎలాంటి హాని జరగకుండా భారత వైమానిక దళం వాటిని తిప్పికొట్టింది. భుజ్‌లోని భూకంప స్మారకచిహ్నాం స్మృతివన్, మ్యూజియంను కూడా సందర్శించనున్నారు. 2001, జనవరి 26న భుజ్‌లో సంభవించిన భూకంపంలో మరణించిన ప్రజల స్మారకచిహ్నాంగా స్మృతివన్‌ను నిర్మించారు. రాజ్‌నాథ్ సింగ్ గురువారం జమ్ముకాశ్మీర్‌లోని శ్రీనగర్‌లో బాదామి బాగ్ కాంట్ స్థావరంలో పర్యటించారు. జమ్ముకాశ్మీర్‌లోని నియంత్రణ రేఖ (ఎల్ఒసి) మరియు అంతర్జాతీయ సరిహద్దుల వెంబడి భద్రతా పరిస్థితిని సమీక్షించారు.

## నడ్డా ఆదేశంతో వెనక్కి తగ్గిన కంగన



న్యూఢిల్లీ : భారతదేశంలో ఆపిల్ ఉత్పత్తుల విస్తరణ వద్దని అమెరికా ప్రెసిడెంట్ ట్రంప్ చేసిన వ్యాఖ్యలపై సోషల్ మీడియాలో తాను పెట్టిన పోస్ట్ ను బీజేపీ ఎంపీ, నటి కంగనా రనౌత్ తొలగించారు. బీజేపీ జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా వ్యక్తిగతం గా ఫోన్ చేయడంతో తాను పోస్ట్ ను తొలగించినట్లు కంగనా తెలిపారు.

ఆపిల్ సంస్థ భారతదేశంలో విస్తరించడం పట్ల ట్రంప్ ఎందుకు కంగారు పడుతున్నారంటూ రనౌత్ ఆ పోస్ట్ లో వ్యాఖ్యానించారు. ట్రంప్ ను ప్రధాని మోదీతో పోలుస్తూ మరో వ్యాఖ్య చేసింది. తాను వ్యక్తిగత హోదాలో ఆ పోస్ట్ పెట్టానని, అయినా పార్టీ ఆదేశం మేరకు తొలగించానని కంగనా పేర్కొన్నారు. కంగనా రనౌత్ తొలగించిన పోస్ట్ లో ట్రంప్ కు భారత్ పై ప్రేమ తగ్గడానికి కారణం ఏమిటి.వ్యక్తిగత అసూయా, దౌత్య పరమైన అభద్రతా,, ట్రంప్ అమెరికా అధ్యక్షుడే. కానీ ప్రపంచంలో అత్యంత ప్రియమైన నాయకుడు మోదీ. ట్రంప్ రెండో సారి ప్రెసిడెంట్ కాగా, మోదీ మూడో సారి ప్రధాని అయ్యారు. ట్రంప్ ఆల్ఫా పురుషుడైతే, మోదీ అల్ఫా పురుషుడి బాప్.. అని మీరు ఏం అనుకుంటున్నారు అని ప్రశ్నిస్తూ వ్యాఖ్యానించింది.

## చైనాలో భూకంపం

చైనాలో శుక్రవారం తెల్లవారుజామున భూకంపం సంభవించింది. రికార్డు స్కేలుపై దీని తీవ్రత 4.5 గా నమోదైంది. యుఎస్ జియోలాజికల్ సర్వే ప్రకారం... భారత కాలమానం ప్రకారం ఉదయం 6 గంటల 29 నిముషాలకు ఈ ప్రకంపనలు సంభవించాయి. ఈ భూకంపం 10 కిలోమీటర్ల లోతులో సంభవించినట్లు తెలుస్తోంది. ఒక్కసారిగా భూకంప ప్రకంపనలు రావటంతో కొన్ని ప్రాంతాల్లోని ప్రజలు భయపడి ఇళ్లలో నుంచి బయటకి పరుగులు తీశారు. అయితే, ఈ ఘటనలో ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరుగలేదు. కాగా, చైనాలోని యునాన్ ప్రావిన్స్‌లో తరచుగా భూకంపాలు సంభవిస్తుంటాయి. అలాగే, శుక్రవారం తెల్లవారుజామున ఆఫ్ఘనిస్తాన్‌లో కూడా భూకంపం సంభవించినట్లు సమాచారం. రికార్డు స్కేలుపై దీని తీవ్రత 4గా నమోదైంది.

## నేనే మధ్యవర్తిత్వం చేశా..




భారత్ – పాకిస్తాన్‌ల మధ్య మధ్యవర్తిత్వం చేసి కాల్పుల విరమణకు ఒప్పించానని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి చెప్పారు. గురువారం ఖతార్‌లోని సైనిక స్థావరంలో అమెరికా దళాలతో ట్రంప్ మాట్లాడుతూ అమెరికా దౌత్యపరంగా జోక్యం చేసుకునే ముందు భారత్ – పాకిస్తాన్ మధ్య పరిస్థితి ప్రమాదకరమైన స్థాయికి చేరుకుందని అన్నారు. 'నేను అలా చేశానని చెప్పుకోదలచుకోలేదు. కానీ, గతవారం భారత్ – పాకిస్తాన్ మధ్య సమస్యను పరిష్కరించడానికి నేను ఖచ్చితంగా సహాయం చేశాను' అని ట్రంప్ తెలిపారు. యుద్ధానికి బదులుగా వాణిజ్యం చేద్దామని ఇరు దేశాలకు చెప్పానని, ఇరు దేశాలతో వాణిజ్యం గురించి మాట్లాడానని తెలిపారు. తన మాటలకు భారత్, పాకిస్తాన్ సంతోషంగా ఉన్నాయని, ప్రస్తుతం ఇరుదేశాల మధ్య పరిస్థితి స్థిరంగా ఉందని ట్రంప్ చెప్పారు. భారత్‌లో ఆపిల్ కంపెనీ కార్యకలాపాల విస్తరణపై కూడా ట్రంప్ అక్కసు వెళ్లగక్కారు. ఇండియాలో ఐఫోన్ల తయారీ సామర్థ్యాన్ని పెంచకూడదని ఆ కంపెనీ సిఇఒ టిమ్ కుక్‌ను ఆదేశించారు. తాను చెబితేనే భారత్, పాకిస్థాన్ దేశాల మధ్య కాల్పుల విరమణ జరిగిందని ట్రంప్ పునరుద్ఘాటించారు. కాల్పులు నిలిపివేయకుంటే రెండు దేశాలతో వాణిజ్యాన్ని నిలిపివేస్తామని హెచ్చరించామన్నారు. దీంతో ఇరు దేశాలు కాల్పుల విరమణకు అంగీకరించాయని చెప్పారు.

## యాపిల్‌కు ట్రంప్ మోకాలడ్డు

భారతదేశంలో యాపిల్ ఉత్పత్తులను విస్తరించవద్దని ఆసంస్థ సిఈఓ టి మ్ కుక్ కు తాను చెప్పినట్లు అమెరికా ప్రె సిడెంట్ డోనాల్డ్ ట్రంప్ పేర్కొన్నారు. దో హాలో ఒక బిజినెస్ కార్యక్రమంలో పా ల్గొ న్న ట్రంప్ యాపిల్ సిఈఓ టిమ్ కుక్ ను కలిసినప్పుడు ఆ సంస్థ భారతదేశం అం తటా తన ఉత్పత్తులను విస్తరించే ఆలోచన ఉన్నట్లు తెలిసిందని, అయితే భారతదేశంలో యాపిల్ విస్తరించాలని తాను కోరుకోవడం లేదని ఆయన కు చెప్పినట్లు ట్రం ప్ వివరించారు. ప్రపంచంలోనే అత్యధిక సుంకాలు విధించే దేశాలలో భారతదేశం ఒకటి అనీ, అందువల్ల భారతదేశంలో అమెరికన్ ఉత్పత్తులు అమ్మ డం చాలా కష్టమని ట్రంప్ అన్నారు. యాపిల్ సంస్థ చైనాలో ఎన్నో ప్లాంట్లను నిర్మించినా తాము సహించామని, భా రతదేశంలో యాపిల్ ప్లాంట్లు నిర్మించడం తమ కు ఇష్టంలేదని, భారతదేశం తన అభివృద్ధిని తా నే చేసుకుంటుందని టిమ్ కుక్‌కు వివరించినట్లు ట్రంప్ వివరించారు. సి ఈఓ తో తన సంభాషణ తర్వాత అమెరికాలో యాపిల్ తన ఉత్పత్తిని పెంచనున్నట్లు ట్రంప్ చెప్పారు. తన చర్చల త ర్వాత భారతదేశంలో ఆపిల్ ప్రణాళికల్లో ఏమై నా మార్పు లు ఉంటాయా అన్న అంశాన్ని మా త్రం ట్రంప్ వివరించలేదు. భారత ఉక్కు, అల్యూమినియం ఎగుమతులపై అమెరికా సుంకాలను పెం చినందుకు ప్రతి స్పందనగా అమెరికాపై ప్ర తీకార సుంకాలను విధిస్తామని భారతదేశం హెచ్చరించిన కొద్దిరోజుల తర్వాత ట్రంప్ ఈ రకమై న వ్యాఖ్యలు చేశారు. ఈ మధ్య కొన్ని ఉద్రిక్తతలు ఎదురైనప్పటికీ, భారత్ – అమెరికా మధ్య వాణి జ్య చర్చ లు ఇంకా కొనసాగుతున్నాయి. రెండు దేశా లు ఒప్పందాలను కుదుర్చుకునే దిశగా కృషి చేస్తున్నాయి.మరో విశేషం ఏమిటంటే.. దోహాలో అదే ప్రసంగంలో ట్రంప్ అమెరికా వస్తువులపై సుంకాలను తొలగించే ప్రతిపాదనను భారతదేశం అందించినట్లు ట్రంప్ ప్రకటించారు.ఆపిల్ కొన్ని ఏళ్లుగా భారతదేశంలో తమ తయారీ ప్రక్రియను క్రమం గా పెంచుతోంది. ఫాక్స్ కాన్ , విస్ట్రాన్ వంటి కాం టాక్ట్ తయారీదారుల ద్వారా కంపెనీ దేశంలో అనేక ఐఫోన్ మోడళ్లను తయారు చేస్తోంది. ఎలక్ట్రానిక్స్ రంగంలో మరిన్ని విదేశీ పెట్టుబడులను ఆకర్షించడం, దిగుమతులపై ఆధారపడడాన్ని తగ్గించడం అనే భారత విధానాలకు అనుగుణంగా ఈ ప్రయత్నాలు చేస్తున్నది.

## శాంతి చర్చలకు హాజరైన రష్యా, ఉక్రెయిన్ బృందాలు

ఇస్తాంబుల్‌లో జరగనున్న శాంతి చర్చలకు రష్యా, ఉక్రెయిన్ బృందాలు హాజరయ్యాయి. ప్రస్తుతం తాము చర్చలకు సిద్ధమేనని, సాధ్యమైన రాజీలకు కూడా సిద్ధంగా వున్నామని పుతిన్ సహాయకుడు వ్లాదిమిర్ మెదిన్‌స్కీ చెప్పారు. తాము వర్కింగ్ మూడ్‌లో వున్నామని ఆయన వ్యాఖ్యానించారు. తమ ప్రతినిధి బృందంలో సంబంధిత ప్రభుత్వ విభాగాల సీనియర్ అధికారులు కూడా వున్నారని తెలిపారు. ఈ చర్చలకు అధ్యక్షుడు పుతిన్ హాజరు కాబోరని క్రెమ్లిన్ ఇప్పటికే ప్రకటించింది. మరోవైపు ఉక్రెయిన్ అధ్యక్షుడు వ్లాదిమిర్



జెలెన్‌స్కీ నేతృత్వంలో ఉక్రెయిన్ ప్రతినిధి బృందం టర్కీ రాజధాని అంకారా చేరుకుంది. తొలుత 30 రోజుల కాల్పుల విరమణకు అంగీకరించకపోతే మాస్కోతో చర్చలు జరిపేది లేదని జెలెన్‌స్కీ పట్టుబట్టారు. ఈ చర్చలకు తమ మద్దతు వుంటుందని ట్రంప్ ప్రకటించిన నేపథ్యంలో జెలెన్‌స్కీ తన వైఖరి మార్చుకున్నారు. ఇస్తాంబుల్ చర్చలకు హాజరయ్యారు.

## దక్షిణ గాజా నగరంపై వైమానిక దాడులు

దక్షిణ గాజా నగరం ఖాన్ యూనిస్‌పై వరుసగా రెండో రోజు రాత్రిపూట కూడా అనేక వైమానిక దాడులు జరగడంతో 54 మంది మరణించారు. ఖాన్ యూనిస్‌లో అసోసియేటెడ్ ప్రెస్ కెమరామ్యాన్ గణించినదాన్ని బట్టి గురువారం రాత్రి 10 వైమానిక దాడులు జరిగాయి. మృతుల భౌతిక కాయాలను నగరంలోని నాస్సర్ హాస్పిటల్‌కు తరలించారు. మరణించిన వారిలో ఖతార్ టెలివిజన్ నెట్‌వర్క్ 'అల్ అరబీ టివి'కి పనిచేస్తున్న జర్నలిస్టు కూడా ఉన్నారు. ఖాన్ యూనిస్‌పై జరిగిన వైమానిక దాడిలో జర్నలిస్ట్ హసన్ సమూర్ సహా ఆయన కుటుంబ సభ్యులు 11 మంది చనిపోయారు. వైమానిక దాడులపై ఇజ్రాయెల్ ఇప్పటికైతే ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదు. బుధవారం జరిగిన వైమానిక దాడుల్లో 70 మంది మృతి చెందారు. వారిలో రెండు డజన్ల మంది పిల్లలు కూడా ఉన్నారు. ఇదిలావుండగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మధ్యప్రాచ్యంలోని గల్ఫ్ దేశాల్లో పర్యటిస్తున్నారే తప్ప, ఇజ్రాయెల్‌కు వెళ్లడం లేదు. ఇజ్రాయెల్, గాజా ప్రాంతాన్ని బ్లాకేడ్ చేసి ఇప్పటికి మూడు నెలలు అవుతోంది.

## సింధు జలాల ఒప్పందాన్ని సమీక్షిద్దాం

న్యూఢిల్లీ : పహల్గాం ఉగ్రదాడులతో సింధు నదీ జలాల ఒప్పందాన్ని (ఐడబ్ల్యుటి) భారత్ నిలిపివేసిన నేపథ్యంలో దానిపై చర్చలు ప్రారంభించేందుకు, ఒప్పందాన్ని సమీక్షించేందుకు సిద్ధంగా వున్నట్లు పాకిస్తాన్ తెలియజేసింది. ఈ మేరకు పాక్ జలవనరుల శాఖ కార్యదర్శి సయ్యద్ అలీ ముర్తజా నుండి భారత్ జల వనరుల శాఖ కార్యదర్శి దేవశ్రీ ముఖర్జీకి వారం రోజుల క్రితమే ఒక లేఖ అందిందని అధికార వర్గాలు తెలిపాయి. పాకిస్తాన్‌కు చెందిన సింధు జలాల కమిషనర్‌తో చర్చలు జరిపేందుకు ఒక ప్రతినిధిని నియమిం చాల్సిందిగా ఆ లేఖలో కోరారు. కచ్చితంగా ఏ రోజున ఈ లేఖ పంపారనే విషయం వెల్లడించడానికి ఆ వర్గాలు నిరాకరించాయి. జరుగుతున్న పరిణామాల నేపథ్యంలో ఈ ఉత్తరం పంపినట్లు ఆ వర్గాలు తెలిపాయి. దీనిపై వ్యాఖ్యానించడానికి భారత విదేశాంగ శాఖ నిరాకరించింది. సింధుజలాల ఒప్పందంపై తిరిగి ఇరు దేశాల ప్రభుత్వాలు చర్చలు జరపాలన్నది భారత్ వైఖరిగా వుంది. అవి జరిగేవరకు శాశ్వత సింధు కమిషన్ (పిఐసి) సమావేశాలేవీ జరగబోవని భారత్ గత సెప్టెంబరులోనే చెప్పింది. 2023 జనవరి నుండి భారత్ నాలుగుసార్లు పాకిస్తాన్‌కు లేఖ రాసింది, ఒప్పందాన్ని సవరించడంపై చర్చలు ప్రారంభించాలని కోరింది. పాకిస్తాన్ నుండి సంతృప్తికరమైన సమాధానం రాలేదు. తాజా పరిస్థితుల్లో సమావేశం కావడానికి, అవసరమైన మౌలిక వసతులను ఏర్పాటు చేసే ప్రక్రియను ప్రారంభించడానికి సుముఖంగా వున్నట్లు పాక్ పేర్కొంటోంది.

## సెన్సెక్స్ 1200 పాయింట్ల వృద్ధి

కొనుగోళ్ల మద్దతుతో దలాల్ స్ట్రీట్ భారీ లాభాల్లో సాగింది. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి మిశ్రమ సంకేతాలతో గురువారం ఉదయం నష్టాల్లో ప్రారంభమైన సూచీలు.. మధ్యాహ్నం తర్వాత ర్యాలీ చేశాయి. దేశీయంగా ద్రవ్యోల్బణం తగ్గుదలకు తోడు వడ్డీ రేట్లు తగ్గొచ్చనే అంచనాల నేపథ్యంలో సూచీలు రాణించాయి. బిఎస్ఇ సెన్సెక్స్ 1200 పాయింట్లు లేదా 1.48 శాతం పెరిగి 82,530కి చేరింది. ఎన్ఎస్ఇ నిఫ్టీ 395 పాయింట్లు లేదా 1.60 శాతం లాభంతో 25,062 వద్ద ముగిసింది. నిఫ్టీ ఫైనాన్సియల్ 1.3 శాతం, ఆటో 1.9 శాతం, ఐటి 1.2 శాతం, మెటల్ 1.7 శాతం చొప్పున లాభపడ్డాయి. స్మాల్ క్యాప్, మిడ్‌క్యాప్ సూచీలు 0.7 శాతం చొప్పున రాణించాయి. బిఎస్ఇలో లిస్టెడ్ కంపెనీల మార్కెట్ కాపిటలైజేషన్ రూ.5.05 లక్షల కోట్లు పెరిగి రూ.439.94 లక్షల కోట్లకు చేరింది.

# చక్కని ఆరోగ్యం



## రాగిజావ రోజూ తాగుతున్నారా..?

ప్రతిరోజూ రాగిజావను తీసుకోవచ్చు. అయితే దీనికంటూ ఓ టైమ్ ఫిక్స్ చేసుకోవాలి. ఎప్పుడుపడితే అప్పుడు తాగటం మంచిది కాదని నిపుణులు చెబుతున్నారు. రాగి జావను ఉదయం తీసుకుంటే చాలా మంచిది. కానీ రాత్రిపూట తీసుకోవడం మంచిది కాదని సూచిస్తున్నారు. అలాగే, మూత్రపిండాల్లో రాళు లేదా మూత్ర విసర్జన సమస్యలు ఉన్నవారు కూడా దీనికి దూరంగా ఉంటే మంచిదని అంటున్నారు. రోజూ రాగిజావ తీసుకుంటే ఆరోగ్యానికి చాలా మంచిది. మంచి పోషకాలను కలిగి ఉంటుంది. విటమిన్లు, మినరల్స్, కార్బోహైడ్రేట్‌లు, ఫైబర్‌లు, కొవ్వులు, ప్రొటీన్‌ల వంటి అన్ని అవసరమైన స్థూలపోషకాలను కలిగి ఉంటుంది. ప్రతిరోజూ రాగిజావను తీసుకోవచ్చు. అయితే దీనికంటూ ఓ టైమ్ ఫిక్స్ చేసుకోవాలి. ఎప్పుడుపడితే అప్పుడు తాగటం మంచిది కాదని నిపుణులు చెబుతున్నారు. రాగి జావను ఉదయం తీసుకుంటే చాలా మంచిది. కానీ రాత్రిపూట తీసుకోవడం మంచిది కాదని సూచిస్తున్నారు.ఇక మూత్రపిండాల్లో రాళ్లు లేదా మూత్ర విసర్జన సమస్యలు ఉన్నవారు రాగిజావకు దూరంగా ఉంటేనే మంచిది. బరువు పెరగాలనుకునేవారు రాగి జావను ఎక్కువగా తీసుకోవద్దు. కొంచెంగా తీసుకోవచ్చు. ఎందుకంటే రాగజావ వినియోగంతో బరువు తగ్గే అవకాశం ఉంటుంది. రాగి జావ అధిక వినియోగం వల్ల కడుపు ఉబ్బరం, గ్యాస్, డయేరియా వచ్చే అవకాశముంది. కొందరికి దీని వల్ల కొందరిలో అలర్జీ వంటివి కూడా రావొచ్చు. థైరాయిడ్ సమస్యలు ఉన్నవారు రాగులు తినకపోవటం మంచిది. రాగిలో థైరాయిడ్ గ్రంథి సాధారణ పనితీరుకు ఆటంకం కలిగించే గోయిట్రోజెన్‌లతో నిండి ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. అలాగే, రాగి జావ ఎక్కువగా తీసుకోవటం వల్ల కడుపు ఉబ్బరం, గ్యాస్, డయేరియా వంటి సమస్యలు వచ్చే అవకాశముందని చెబుతున్నారు. అలాగే, మూత్రపిండాల్లో రాళ్లు లేదా మూత్ర విసర్జన సమస్యలు ఉన్నవారు కూడా దీనికి దూరంగా ఉంటే మంచిదని అంటున్నారు.

## పరగడుపున మునగాకు నీటిని తాగితే.. ఊహించని ప్రయోజనాలు..!



మునగాకు లో విటమిన్లు ఎ, సి, ఇ, కాల్షియం, పొటాషియం, మెగ్నీషియం వంటి పోషకాలు అధికంగా ఉంటాయి. మునగాకు నీళ్ళు రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడతాయి. విటమిన్ సి సమృద్ధిగా ఉండే మునగాకు నీళ్ళు జలుబు, దగ్గు, జ్వరం నుండి ఉపశమనం కలిగిస్తుంది. మునగాకు నీళ్ళు తాగడం వల్ల జీవక్రియ పెరిగి, ఆకలి తగ్గి, బరువు తగ్గడానికి సహాయపడుతుంది. మునగ చెట్టులో ఎవరూ ఊహించని ఎన్నో ఔషధ గుణాలు ఉన్నాయని ఆయుర్వేద ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. అందుకే ఆయుర్వేదంలో మునగాను అనేక చికిత్సలకు ఔషధంగా ఉపయోగిస్తుంటారు. ఒక్కమాటలో చెప్పాలంటే.. మునగను పోషకాహార శక్తి కేంద్రంగా చెబుతారు.మునగాకు, కాయల వాడకంతో రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తుంది. గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. బరువును నియంత్రిస్తుంది. పోషకాలతో నిండిన మునగాకు నీళ్ళు రోజు తాగడం వల్ల ఎలాంటి ప్రయోజనాలు ఉన్నాయో ఇక్కడ తెలుసుకుందాం.

. మునగాకు లో విటమిన్లు ఎ, సి, ఇ, కాల్షియం, పొటాషియం, మెగ్నీషియం వంటి పోషకాలు అధికంగా ఉంటాయి. మునగాకు నీళ్ళు రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడతాయి. విటమిన్ సి సమృద్ధిగా ఉండే మునగాకు నీళ్ళు జలుబు, దగ్గు, జ్వరం నుండి ఉపశమనం కలిగిస్తుంది. మునగాకు నీళ్ళు తాగడం వల్ల జీవక్రియ పెరిగి, ఆకలి తగ్గి, బరువు తగ్గడానికి సహాయపడుతుంది. మలబద్ధకం, విరేచనాలు, గ్యాస్ వంటి జీర్ణ సమస్యలను తగ్గించడంలో మునగాకు నీళ్ళు సహాయపడుతాయి. మునగాకు నీళ్ళలో ఐసోథియోసైనేట్లు ఉంటాయి. ఇవి రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడతాయి. పాలీఫెనాల్, టానిన్లు, సాపోనిన్లు వంటివి మునగాకులో ఉంటాయి. రక్తపోటును తగ్గించడంలో సహాయపడే సమ్మేళనాలు మునగాకులో ఉంటాయి.

## మామిడి పళ్లతో అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలు

మామిడి పండ్లలో యాంటీ ఆక్సిడెంట్ గుణాలున్నాయి. ఇది ఫ్రీ రాడికల్స్ ప్రభావాల నుండి చర్మాన్ని రక్షిస్తుంది. చర్మ కణాలు దెబ్బతినకుండా నివారిస్తుంది. మామిడి పండ్లలో ఉండే ఫైబర్ కంటెంట్ మిమ్మల్ని ఎక్కువ సేపు కడుపు నిండుగా ఉంచడంలో సహాయ పడుతుంది. పండ్లలో రారాజు మామిడి.. వేసవి కోసం అందరూ ఎదురు చూసేది మామిడి పండ్ల కోసమే అంటే ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదు. సమ్మర్ స్పెషల్ మామిడి పండ్లు కేవలం రుచికరంగా ఉండటవే కాకుండా శరీరానికి కూడా అనేక ముఖ్యమైన పోషకాలను అందిస్తాయి. మామిడి పండ్ల వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు అన్నీ ఇన్నీ కావు. మామిడి పండ్లతో జీర్ణ వ్యవస్థను మెరుగుపరుస్తుంది. మామిడి పండ్లలో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది ఉబ్బరం, మలబద్ధకం, అజీర్ణం వంటి జీర్ణ రుగ్మతల నుండి ఉపశమనం కలిగిస్తుంది. మామిడి పండ్లు తినటం వల్ల రోగనిరోధక శక్తిని పెంచుతుంది. సీజన్ వ్యాధులు దరిచేరకుండా శరీరానికి మంచి ఇమ్యూనిటి పవర్‌లా పనిచేస్తుంది. మామిడి పండ్లలో ఉండే విటమిన్లు, యాంటీ ఆక్సిడెంట్లు రోగనిరోధక శక్తిని పెంచి ఇన్ఫెక్షన్లను నివారిస్తాయి. గుండె ఆరోగ్యానికి కూడా మేలు చేస్తుంది. మామిడి పండ్లలో ఉండే పొటాషియం, మెగ్నీషియం రక్తపోటును నియంత్రించడానికి మరియు ఆరోగ్యకరమైన హృదయనాళ వ్యవస్థకు తోడ్పడతాయి. అంతేకాదు.. మామిడి పండ్లలో విటమిన్ ఎ ఉంటుంది. ఇది కంటి చూపుకు మేలు చేస్తుంది.

మంచి దృష్టికి విటమిన్ ఎ అవసరం. వయస్సు సంబంధిత కంటి వ్యాధులను నివారించడంలో



ఇది ఎంతగానో సహాయపడుతుంది.

మామిడి పండ్లలో యాంటీ ఆక్సిడెంట్ గుణాలున్నాయి. ఇది ఫ్రీ రాడికల్స్ ప్రభావాల నుండి చర్మాన్ని రక్షిస్తుంది. చర్మ కణాలు దెబ్బతినకుండా నివారిస్తుంది. మామిడి పండ్లలో ఉండే ఫైబర్ కంటెంట్ మిమ్మల్ని ఎక్కువ సేపు కడుపు నిండుగా ఉంచడంలో సహాయ పడుతుంది. అయితే, మామిడి పండ్లను ఎల్లప్పుడూ మితంగా తినాలి.

## ఫ్రిజ్‌లో నిల్వ చేసిన మాంసాన్ని తింటున్నారా..?

ఫ్రిజ్‌లో నిల్వ చేసిన మాంసాన్ని వండేటప్పుడు ఆరోగ్యకరమైన ఆహారం కోసం కొన్ని ముఖ్యమైన జాగ్రత్తలు తీసుకోవడం అవసరం. ఫ్రిజ్‌లో ఉంచిన మాంసం బయటకు తీసినప్పుడు కొన్నిసార్లు చల్లదనం కోల్పోతుంది. బాగా చల్లగా ఉన్న మాంసం బయట వేడి వాతావరణంలోకి వచ్చినప్పుడు బ్యాక్టీరియా వృద్ధి చెందుతుంది. ఈ కారణంగా అది విషపూరితం అయ్యే ప్రమాదం ఉంది. కాబట్టి ఫ్రిజ్‌లో నుండి తీసిన మాంసాన్ని ఎక్కువ సమయం వృథా చేయకుండా వెంటనే వండాలి లేదా తిరిగి ఫ్రిజ్ లోనే ఉంచాలి. ఫ్రిజ్ నుండి తీసిన మాంసాన్ని సరైన ఉష్ణోగ్రతలో ఉంచకపోతే.. అందులోని బ్యాక్టీరియా అనుకూల పరిస్థితుల్లో వేగంగా పెరుగుతుంది. చూడటానికి మాంసం తాజాగా అనిపించినప్పటికీ అది విషపూరితమయ్యే అవకాశం ఉంది. దీనిని నివారించడానికి మాంసాన్ని తరచుగా వేడిగా లేదా చల్లగా ఉంచడం చాలా ముఖ్యం.ఫ్రిజ్ నుండి మాంసాన్ని బయటకు తీసినప్పుడు, దాని



పైభాగం త్వరగా చల్లదనాన్ని కోల్పోతుంది.. అయితే లోపలి భాగం ఎక్కువసేపు చల్లగా ఉంటుంది. ఇది వండే సమయంలో రుచిలో మార్పులకు దారితీయవచ్చు. దీనివల్ల కొన్ని భాగాలు బాగా ఉడికి మరికొన్ని భాగాలు సరిగా ఉడకకపోవచ్చు.ఫ్రిజ్‌లో ఉంచిన మాంసాన్ని వండేటప్పుడు ఒకేసారి అధిక వేడితో కాకుండా.. అన్ని భాగాలు పూర్తిగా ఉడికేలా చూడాలి.

మాంసం సరిగ్గా ఉడకడానికి ముందుగా ఉష్ణోగ్రతను క్రమంగా పెంచాలి.ఫ్రిజ్‌లో మాంసం నిర్దిష్ట ఉష్ణోగ్రత వద్ద ఉండాలి. సాధారణంగా 4 డిగ్రీల సెల్సియస్ కంటే తక్కువ ఉష్ణోగ్రతలో ఉంచడం ఉత్తమం. ఈ ఉష్ణోగ్రత బ్యాక్టీరియా వృద్ధిని నిరోధిస్తుంది. ఫ్రిజ్‌లో మాంసాన్ని కింద ఉండే అరలో ఉంచడం వల్ల అది ఎక్కువసేపు చల్లగా ఉంటుంది. ఫ్రిజ్ నుండి మాంసాన్ని తీసిన తర్వాత కాసేపు చల్లటి నీటిలో ఉంచడం మంచిది. ఈ ప్రక్రియ మాంసం చల్లగా ఉండటానికి, బ్యాక్టీరియా పెరిగే అవకాశాలను తగ్గించడానికి సహాయపడుతుంది. నీటిలో ఉంచిన తర్వాత దానిని వేడి లేదా చల్లగా ఉంచి వండటానికి ఉపయోగించవచ్చు. ఫ్రిజ్‌లో పెట్టిన మాంసాన్ని ఎక్కువ రోజులు ఉంచితే పాడైపోతుంది. కాబట్టి వాడే ముందు అది మంచిగా ఉందో లేదో బాగా చూసుకోవాలి. ఏమైనా తేడా అనిపిస్తే తినకూడదు. ఫ్రిజ్‌లో పెట్టిన మాంసాన్ని వండేటప్పుడు కొన్ని విషయాలు గుర్తుపెట్టుకుంటే ఆరోగ్యం పాడవకుండా ఉంటుంది. మాంసంలో బ్యాక్టీరియా తొందరగా పెరుగుతుంది, దానివల్ల ఫుడ్ పాయిజన్ అయ్యే ఛాన్స్ ఉంది, రుచి కూడా మారిపోతుంది. అందుకే మాంసాన్ని సరైన చల్లదనంలో ఉంచాలి, బాగా ఉడికించాలి. ఇలా చేస్తేనే మంచిగా, రుచిగా ఉంటుంది.

## ఎప్పుడు పడితే అప్పుడు పెరుగు తింటే..

వ్యాయామం వల్ల అధికంగా చెమట పడుతుంది. ఇలాంటి పరిస్థితుల్లో వెంటనే పెరుగు తింటే జలుబు, దగ్గ వంటి సమస్యలు వస్తాయి. ఉదయాన్నే ఓ కప్పు పెరుగు తింటే మెటబాలిజం పెరుగుతుంది. ఎనర్జీగా ఉంటారు. పెరుగులోని ప్రోబయోటిక్స్ జీర్ణశక్తిని పెంచి గట్ హెల్త్‌ని కాపాడుతుంది. ఇందుకోసం హోల్ గ్రెయిన్స్, సెరల్స్‌తో కలిపి తీసుకోవచ్చు. పెరుగును ఎప్పుడు పడితే అప్పుడు తింటే జలుబు, ఇతర అనారోగ్య సమస్యలు వస్తాయి. పెరుగు చల్లని గుణం కలిగి ఉండటం వల్ల, దానిని ఉదయం లేదా మధ్యాహ్నం భోజనంలో తీసుకోవడం మంచిదని నిపుణులు చెబుతున్నారు. ఉదయం భోజనంలో పెరుగు తీసుకుంటే జీర్ణవ్యవస్థ మెరుగుపడుతుది. ముఖ్యంగా శరీరంలో వేడి ప్రభావం తగ్గుతుంది. మధ్యాహ్నం పెరుగు తీసుకుంటే శరీరం చల్లగా ఉంటుంది. ముఖ్యంగా వేసవి వేడి నుండి శరీరాన్ని రక్షిస్తుంది. ఆహారం సులభంగా జీర్ణం కావడానికి సహాయపడుతుంది. రాత్రి పెరుగు తింటే దగ్గు, జలుబు వంటి సమస్యలు వస్తాయి. జీర్ణక్రియ నెమ్మదిస్తుంది. దీనివల్ల పెరుగు జీర్ణం కావడం కష్టం అవుతుంది. ఉదయం ఖాళీ కడుపుతో పెరుగు తింటే జీర్ణ సమస్యలు వస్తాయి. దీనివల్ల గ్యాస్, ఆమ్లత వంటి సమస్యలు వస్తాయి. వ్యాయామం వల్ల అధికంగా చెమట పడుతుంది. ఇలాంటి పరిస్థితుల్లో వెంటనే పెరుగు తింటే జలుబు, దగ్గు వంటి సమస్యలు వస్తాయి. ఉదయాన్నే ఓ కప్పు పెరుగు తింటే మెటబాలిజం పెరుగుతుంది. ఎనర్జీగా ఉంటారు. పెరుగులోని ప్రోబయోటిక్స్ జీర్ణశక్తిని పెంచి



గట్ హెల్త్‌ని కాపాడుతుంది. ఇందుకోసం హోల్ గ్రెయిన్స్, సెరల్స్‌తో కలిపి తీసుకోవచ్చు. అయితే, లాక్టోస్ అసహనం ఉన్న వారు నైట్ టైం పెరుగును అస్సలు తినకపోవడమే మంచిది.

ఒక వేల ఇలాంటి వారు రాత్రిపూట పెరుగును తింటే కడుపు ఉబ్బరం, గ్యాస్, విరేచనాలు వంటి జీర్ణ సమస్యలను ఎదుర్కొవాల్సి వస్తుంది. లాక్టోస్ అసహనం ఉన్నవారు రాత్రిపూట పెరుగు తినకపోవడమే మంచిదని వైద్యులు సూచిస్తున్నారు.

## కంటి ఆరోగ్యం కోసం ఖచ్చితంగా ఈ పండ్లు తినాల్సిందే

కంటి ఆరోగ్యాన్ని పరిరక్షించడంలో ఆహారం కీలక పాత్ర పోషిస్తుంది. కొన్ని ప్రత్యేకమైన పండ్లు జుట్టు, చర్మం వంటి వాటి ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి అవసరమైన పోషకాలను అందించడంతో పాటు కంటి చూపును కూడా మెరుగుపరుస్తాయి. కంటి సమస్యలను తగ్గించుకోవడానికి సహాయపడే పండ్లను తీసుకోవడం ద్వారా మీరు మీ కంటి ఆరోగ్యాన్ని పెంపొందించవచ్చు. మామిడి పండ్లలో ఉండే బీటా కెరోటిన్ వల్ల అది శరీరంలో విటమిన్ ఏగా మారుతుంది. విటమిన్ ఏ కంటి ఆరోగ్యానికి ఎంతో అవసరం. దీని వల్ల కంటి వెలుగు మెరుగుపడుతుంది. మామిడి పండ్లు తింటే రేచీకటి సమస్యలు, కంటి కురులు తగ్గిపోతాయి. ఇవి కంటి ఆరోగ్యాన్ని పెంచేందుకు సహాయపడతాయి.బొప్పాయిలో పుష్కలంగా ఉండే విటమిన్ సి, విటమిన్ ఇ, బీటా కెరోటిన్ కంటి ఆరోగ్యానికి బాగా ఉపయోగపడతాయి. ఈ పండ్లు కంటి కీళ్లను కాపాడే ప్రక్రియలను ప్రోత్సహిస్తాయి. బొప్పాయి తినడం వల్ల కంటి సంబంధిత వ్యాధులు తగ్గుతాయి. అలాగే కంటి వెలుగును పెంచడంలో కూడా సహాయపడతాయి. కివీలో విటమిన్ సి ఎక్కువగా ఉంటుంది. ఈ విటమిన్ కంటిలోని రక్తనాళాలను ఆరోగ్యంగా ఉంచుతుంది. కివీ పండ్లు కంటిలోని రక్త ప్రసరణను పెంచి.. కంటి సమస్యలు దూరం చేయడంలో సహాయపడతాయి. కివీ తినడం ద్వారా కంటి ఆరోగ్యం మెరుగుపడుతుంది.నేరేడు పండ్లలో బీటా కెరోటిన్ అధికంగా ఉంటుంది. ఇది శరీరంలో విటమిన్ ఎగా మారి కంటి ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. ఈ పండ్లు



కంటి సంబంధిత సమస్యలను తగ్గించడంలో, దృష్టి సమస్యలను నివారించడంలో సహాయపడతాయి.పుచ్చకాయలు అధికంగా నీటిని కలిగి ఉంటాయి. ఈ పండ్లు కంటిని హైడ్రేటెడ్‌గా ఉంచటంలో కీలకమైనవి. పుచ్చకాయలు తింటే కంటి సమస్యలు తగ్గిపోతాయి. ఇవి పొడి కన్నుల సమస్యను తగ్గించడంలో కూడా సహాయపడతాయి.అరటి పండ్లలో విటమిన్ ఏ, పొటాషియం పుష్కలంగా ఉంటాయి. వీటి వల్ల కంటి ఆరోగ్యం మెరుగుపడుతుంది. అరటి పండ్లు కంటి న్యూట్రియంట్స్‌ని పునరుద్ధరించడంలో సహాయపడతాయి. ఇవి కంటి సంబంధిత సమస్యలను కూడా తగ్గిస్తాయి. డ్రాగన్ ఫ్రూట్ రుచికరమైన పండు.. ఇది విటమిన్ సి పుష్కలంగా కలిగి ఉంటుంది. ఈ పండులోని పోషకాలు కంటి ఆరోగ్యాన్ని పటిష్టం చేస్తాయి. డ్రాగన్ ఫ్రూట్ తినడం వల్ల కంటి వెలుగు పెరిగి కంటి సమస్యలు తగ్గిపోతాయి. సీతాఫలం ఎంతో రుచికరమైన పండు. ఇందులో విటమిన్ బి, విటమిన్ సి పుష్కలంగా ఉంటాయి. వీటి వల్ల కంటి ఆరోగ్యం మెరుగుపడుతుంది. సీతాఫలం కంటి ఆరోగ్యాన్ని పరిరక్షించే పోషకాలను అందిస్తుంది.సిట్రస్ పండ్లు కూడా కంటి ఆరోగ్యానికి ఎంతో ఉపయోగకరమైనవి. నారింజ, నిమ్మ, జామ, ద్రాక్ష వంటి పండ్లలో విటమిన్ సి అధికంగా ఉంటుంది. ఈ పండ్లు కంటి కీళ్లను కాపాడటంలో, దృష్టి సమస్యలు తగ్గించడంలో సహాయపడతాయి. సిట్రస్ పండ్లలోని యాంటీఆక్సిడెంట్లు కంటిని ఆరోగ్యంగా ఉంచుతాయి.

కంటి ఆరోగ్యం నిరంతరం కాపాడుకోవాలి. అందుకు సరైన ఆహారం, ముఖ్యంగా పండ్లు తీసుకోవడం చాలా అవసరం. మామిడి, బొప్పాయి, కివీ, నేరేడు, పుచ్చకాయలు వంటి పండ్లను ఆహారంలో చేర్చుకుంటే కంటి ఆరోగ్యాన్ని మెరుగుపరచుకోవచ్చు. ఈ పండ్లను ప్రతిరోజూ తీసుకోవడం ద్వారా కంటి సంబంధిత సమస్యలు తగ్గిపోతాయి.

# సినిమా



## బేబీ జోడీ రిపీట్.. క్లాప్ కొట్టిన రష్మిక!

బేబీ మూవీతో సూపర్ హిట్ కొట్టిన జోడీ ఆనంద్ దేవరకొండ- వైష్ణవి చైతన్య. వీరిద్దరి క్రేజీ కాంబో మరోసారి రిపీట్ కానుంది. ఆనంద్, వైష్ణవి మరోసారి లవ్ ఎంటర్‌టైనర్‌తో ప్రేక్షకుల ముందుకు రానున్నారు. తాజాగా కొత్త సినిమాకు సంబంధించిన పూజా కార్యక్రమం గ్రాండ్‌గా జరిగింది. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌లో ఈ సినిమాను నిర్మిస్తున్నారు. ఇవాళ హైదరాబాద్‌లో నిర్వహించిన పూజా కార్యక్రమానికి నేషనల్ క్రష్ రష్మిక మందన్నా క్లాప్ కొట్టి షూటింగ్ ప్రారంభించారు. దీనికి సంబంధించిన ఫోటోలను నిర్మాణ సంస్థ సోషల్ మీడియాలో పంచుకుంది. ఈ కార్యక్రమంలో రష్మిక మందన్నా క్లాప్ కొట్టగా.. శివాజీ కెమెరా స్విచ్చాన్ చేయగా.. డైరెక్టర్స్ వెంకీ అట్లూరి. కళ్యాణ్ శంకర్ స్క్రిప్ట్ అందించారు. జూన్‌లో రెగ్యులర్ షూటింగ్ ప్రారంభమవుతుందని మేకర్స్ తెలిపారు. ఈ లవ్ స్టోరీకి ఆదిత్య హాసన్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ మూవీకి హేషమ్ అబ్దుల్ వహాబ్ సంగీతం అందిస్తున్నారు. ఈ చిత్రాన్ని శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై నాగ వంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు. త్వరలోనే ఈ సినిమాకు సంబంధించి మరిన్ని వివరాలు ప్రకటించనున్నారు.



## 'ధర్మం దారి తప్పినప్పుడు.. వచ్చినవాడు గౌతమ్'.. ఆసక్తిగా టీజర్

అశ్విన్ బాబు లీడ్ రోల్ నటిస్తోన్న తాజా చిత్రం 'వచ్చినవాడు గౌతమ్'. ఈ చిత్రంలో రియా సుమన్, అయేషాఖాన్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఈ మూవీకి మామిడాల ఎం ఆర్ కృష్ణ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సినిమాను అరుణ శ్రీ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌లో టి.గణపతి రెడ్డి నిర్మిస్తున్నారు. తాజాగా ఈ మూవీ టీజర్‌ను మేకర్స్ విడుదల చేశారు. టీజర్ చూస్తుంటే మిస్టరీ యాక్షన్ థ్రిల్లర్‌గా తెరకెక్కిస్తున్నట్లు తెలుస్తోంది. 'ధర్మం దారితప్పినప్పుడు.. ఏ అవతారం రానప్పుడు.. వచ్చినవాడు గౌతమ్' అనే డైలాగ్ ఈ సినిమాపై అంచనాలు పెంచేసింది. ఈ చిత్రంలో అజయ్, సచిన్ ఖేడేకర్, మురళీ శర్మ, సాయి రోనక్, అభినయ, నెల్లూరు సుదర్శన్, వైవా రాఘవ, విద్యులేఖ, షకలకశంకర్ కీలక పాత్రల్లో నటించారు. ఈ సినిమాకు గౌర హరి సంగీతమందిస్తున్నారు.



## హాట్ సమ్మర్‌లో ఎద అందాలతో చెమటలు పట్టిస్తున్న నేహా శెట్టి

## వన్స్ ఐ స్టెప్ ఇన్.. బాలకృష్ణ మ్యాన్షన్ హౌజ్ యాడ్ అదిరిపోలా..!



గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి నటసింహం బాలయ్య ఎంత స్ట్రైట్ ఫార్వార్డ్ అనేది ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఆయన ఏ విషయాన్ని అయిన కూడా చాలా ఓపెన్‌గా మాట్లాడతారు. బాలయ్య జీవితం తెరచిన పుస్తకం అని చెప్పవచ్చు. ఆయన తాగే డ్రింక్ కూడా అందరికి తెలుసు. అదే మ్యాన్షన్ హౌజ్. అమెరికా వెళ్లినా సరే తన వెంట మ్యాన్షన్ హౌస్ తీసుకుని వెళతారని చిన్న అల్లుడు భరత్ ఓ ఇంటర్వ్యూలో చెప్పడం చూశాం. కొన్ని సినిమాల్లో మ్యాన్షన్ హౌస్ , బాలకృష్ణ మీద డైలాగులు వినిపించాయి కాని బాలయ్య తన నోటి వెంట చెప్పింది లేదు. తాజాగా 'వెల్ కమింగ్ సూన్ టు యువర్ ఫేవరెట్ హౌస్' అంటూ మ్యాన్షన్ హౌస్ ఒక యాడ్ చేయగా, ఆ వీడియోలో 'వన్స్ ఐ స్టెప్ ఇన్%ౌ%' (హిస్టరీ రిపీట్స్) అంటూ బాలకృష్ణ డైలాగ్ చెప్పారు. అయితే%ౌ% బాలకృష్ణ చేసింది మ్యాన్షన్ హౌస్ డ్రింకింగ్ వాటర్ కోసం. బాలయ్య ఆహా తెలుగు ఓటీటీ కోసం 'అన్‌స్టాపబుల్' టాక్ షోకి హోస్ట్‌గా ఉండగా, ఆ షోకి మ్యాన్షన్ హౌస్ అడ్వర్టైజింగ్ పార్ట్నర్. దాంతో బాలయ్య నోటి వెంట మ్యాన్షన్ హౌస్ అనే పదాన్ని కొన్ని సార్లు విన్నాం. ఇప్పుడు డైరెక్టుగా ఆ సంస్థకు ఆయన ప్రచారం చేస్తూ ఒక వాణిజ్య ప్రకటన చేయడం విశేషం. వరుస హిట్స్‌తో దూసుకుపోతున్న బాలయ్య ప్రస్తుతం బోయపాటి శీను దర్శకత్వంలో అఖండ2 చిత్రం చేస్తున్నారు. ఈ మూవీ శరవేగంగా షూటింగ్ జరుపుకుంటుంది. బాలయ్య పుట్టినరోజు సందర్భంగా జూన్ 10న ఆ సినిమా గ్లింప్స్ లేదా టీజర్ విడుదల అయ్యే అవకాశం ఉంది. దాని కోసం ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఆ తర్వాత 'వీరసింహా రెడ్డి' వంటి హిట్ తీసిన గోపీచంద్ మలినేని దర్శకత్వంలో ఓ సినిమా చేయనున్నారు బాలయ్య. రజనీకాంత్ 'జైలర్ 2'లో అతిథి పాత్రలో మెరవనున్నట్టు తెలుస్తుంది.. తమిళ దర్శకుడు అధిక్ రవిచంద్రన్ దర్శకత్వంలో సినిమా చేసేందుకు చర్చలు జరుపుతున్నట్టు వినికిడి.

# నిద్రపోనివ్వకుండా రహస్యాలు అడిగి: పాక్ చెరలో బీఎస్ఎఫ్ జవాన్‌కు వేధింపులు

**ఇంటర్నెట్‌డెస్క్:** పాక్ రేంజర్ల నిర్బంధంలో గత 21 రోజులుగా ఉన్న సరిహద్దు భద్రతా దళం (బీఎస్ఎఫ్) జవాన్ పూర్ణమ్ కుమార్ షా విడుదలైన సంగతి తెలిసిందే. పాక్ అదుపులో ఉన్నప్పుడు ఆయనను నిద్ర పోనివ్వలేదని, దూషించారని సంబంధిత వర్గాలు వెల్లడించాయి. నిర్బంధంలో ఉన్నన్ని రోజులు పాక్ అధికారులు పూర్ణమ్‌ను మూడు ప్రాంతాల్లో తిప్పి ఒక లొకేషన్‌లో జైలు సెల్‌లో ఉంచారు. వారివద్ద ఉన్నన్ని రోజులు చాలావరకు కళ్లకు గంతలు కట్టే ఉంచారని సమాచారం. ఆయనను శారీరకంగా హింసకు గురిచేయలేదు కానీ.. మాటలతో మాత్రం వేధింపులకు గురిచేశారని ఆ వర్గాలు వెల్లడించాయి. కనీసం నిద్ర పోనివ్వలేదని, బ్రష్ చేసుకోవ్వలేదని తెలిపాయి. అలాగే సరిహద్దులో మోహరింపు గురించి, అక్కడ ఉండే సీనియర్ అధికారుల గురించి వివరాలు రాబట్టేందుకు ప్రయత్నించారని పేర్కొన్నాయి. కాంటాక్ట్ వివరాలు ఇవ్వాలని ఆ అధికారులు ఒత్తిడి చేశారని తెలుస్తోంది. అయితే బీఎస్ఎఫ్ నిబంధనల ప్రకారం ఆయన వద్ద ఎలాంటి ఫోన్ లేకపోవడంతో వారికి వివరాలు అందలేదు. ఇక ఈ ప్రశ్నలన్నీ అడిగిన అధికారులు సివిల్ దుస్తుల్లో ఉన్నారట.

పంజాబ్‌లోని ఫిరోజ్‌పుర్ సెక్టార్‌లో అంతర్జాతీయ సరిహద్దు వెంబడి రైతులకు రక్షణగా గత నెల 23న గస్తీ నిర్వహిస్తున్న సమయంలో పూర్ణమ్ అస్వస్థతకు గురయ్యారు. సమీపంలో ఓ చెట్టు కనబడటంతో దానికింద విశ్రాంతి తీసుకున్నారు. అది పాక్ భూభాగం అన్న విషయాన్ని గుర్తించలేకపోయారు. పాకిస్థాన్ రేంజర్స్ ఆయనను నిర్బంధంలోకి తీసుకున్నారు.



జవాన్ విడుదల కోసం రెండు దేశాల భద్రతా దళాలు ఆరు సార్లు చర్చలు జరిపాయి. మరోవైపు పూర్ణమ్ కుటుంబసభ్యులు తీవ్రంగా ఆందోళన చెందారు. గర్భిణి అయిన ఆయన భార్య.. భర్త విడుదల కోసం కేంద్రాన్ని వేడుకున్నారు. కొన్నాళ్లపాటు భారత్ అధికారుల అభ్యర్థనలు పట్టించుకోకుండా పాక్ రేంజర్లు కాలయాపన చేశారు. అయితే ఈనెల మొదటివారంలో రాజస్థాన్‌లోని శ్రీగంగానగర్ సమీపంలో మన భూభాగంలోకి ప్రవేశించిన పాక్ రేంజర్ మహమ్మదుల్లాను బీఎస్ఎఫ్ అదుపులోకి తీసుకుంది. దీంతో పాకిస్థాన్ పైనా ఒత్తిడి పెరిగింది. ఈ క్రమంలోనే పూర్ణమ్‌ను విడుదల చేసింది. బీఎస్ఎఫ్ కూడా పాక్ రేంజర్‌ను అప్పగించింది.

# కాల్పుల విరమణ ఎవరు కోరుకున్నారో అందరికీ తెలుసు

**ఢిల్లీ:** పాక్ ఉగ్రవాదులను భారత్‌కు అప్పగించాల్సిందేనని భారత విదేశాంగశాఖ మంత్రి జైశంకర్ తేల్చి చెప్పారు. కాల్పుల విరమణ ఎవరు కోరుకున్నారో అందరికీ తెలుసునంటూ ఆయన వ్యాఖ్యానించారు. భారత్ కేవలం పీవోకే, టెర్రరిజం గురించి మాత్రమే మాట్లాడుతోంది. సింధూ జలాల నిలిపివేతపై యథాతథ స్థితి కొనసాగుతోంది. ఉగ్రవాదులకు మౌలిక వసతులు కల్పించే వ్యవస్థను రుపుమాపాలి” అని జైశంకర్ పేర్కొన్నారు. పాకిస్థాన్‌తో చర్చలు ఉగ్రవాదంపై మాత్రమే ఉంటాయని ప్రధాని చాలా స్పష్టంగా చెప్పారని జైశంకర్ గుర్తు చేశారు. ఉగ్రవాదంపై చర్చించడానికి తాము సిద్ధంగా ఉన్నామని జైశంకర్ చెప్పారు. కాగా, ఆపరేషన్ సిందూర్, పాకిస్తాన్‌తో తాజా ఉద్రిక్తతలు, నిఘా వర్గాల హెచ్చరికల నేపథ్యంలో మంత్రులు, సీనియర్ ఉన్నతాధికారుల భద్రతపై కేంద్రం నిశితంగా దృష్టి పెట్టింది. విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్‌కు భద్రతను మరింత కట్టుదిట్టం చేసింది. మంత్రి కాన్వాయ్‌లో మరో రెండు బుల్లెట్ ప్రూఫ్ వాహనాలను చేరుస్తూ కేంద్ర హోం శాఖ నిర్ణయం



తీసుకుంది. ఢిల్లీలోని ఆయన నివాసం చుట్టూ భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు. జైశంకర్‌కు భద్రతను 2023లో వై నుంచి జెడ్ కేటగిరీకి పెంచారు. ఇప్పటికే రెండో అత్యున్నత స్థాయి భద్రత. అందులో భాగంగా 33 మందితో కూడిన సీఆర్‌పీఎఫ్ కమాండోల బృందం 24 గంటలూ ఆయనను కంటికి రెప్పలా కాపాడుతూ ఉంటుంది. జెడ్ కేటగిరీలో నేషనల్ సెక్యూరిటీ గార్డ్ (ఎన్ఎస్‌జీ), 4 నుండి ఆరుగురు స్థానిక పోలీసు మంది కమాండోలతో సహా 22 మంది సిబ్బంది, ఒక బుల్లెట్ ప్రూఫ్ వాహనం, ఎస్కార్ట్ వాహనాలుంటాయి. సాధారణంగా ఉన్నత స్థాయి రాజకీయ నాయకులకు, ప్రముఖులకు, బెదిరింపులను ఎదుర్కొంటున్న వారికి ఈ స్థాయి భద్రత అందిస్తారు. కేంద్ర రక్షణ జాబితాలోని వీఐపీ భద్రతా కవర్ జెడ్%-%ప్లస్ (అడ్వాన్స్‌డ్ సెక్యూరిటీ లైజన్), జెడ్, వై, వై%-%ప్లస్, ఎక్స్ దాకా ఉంటుంది. ప్రస్తుతం కేంద్ర హోంమంత్రి అమిత్ షా, కాంగ్రెస్ అగ్ర నేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ వాద్రాతో సహా దాదాపు 200 మందికి సీఆర్‌పీఎఫ్ వీఐపీ భద్రతా సంరక్షణ ఉంది.

# రాష్ట్రపతికి సుప్రీంకోర్టు డెడ్‌లైన్ ఏంటి?

**ఢిల్లీ:** ఇటీవలి కాలంలో సుప్రీంకోర్టు ఇచ్చిన పలు తీర్పులను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తీవ్రంగా ఖండించారు. తమిళనాడు ప్రభుత్వం వర్సెస్ గవర్నర్ కేసులో, రాష్ట్ర బిల్లులపై గవర్నర్, రాష్ట్రపతి నిర్ణయం తీసుకోవడానికి గడువు విధిస్తూ సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది. గతంలో ఎన్నడూ లేనివిధంగా గవర్నర్‌తో పాటు రాష్ట్రపతికీ గడువు విధించడంపై తాజాగా ద్రౌపదీ ముర్ము స్పందించారు. ఈ క్రమంలో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము.. రాజ్యాంగంలో అలాంటి నిబంధనేదీ లేనప్పుడు.. సుప్రీంకోర్టు తీర్పు ఎలా ఇచ్చిందని ప్రశ్నించారు. రాజ్యాంగంలోని 143 ఆర్టికల్ కింద ఉన్న ప్రత్యేక అధికారాలను వినియోగించుకొని సుప్రీంకోర్టు తీర్పుపై రాష్ట్రపతి పలు పశ్నలు సంధించారు. ఈ ప్రశ్నలపై న్యాయస్థానం తమ అభిప్రాయాలను తెలియజేయాలని అడిగినట్లు సమాచారం. ఈ అంశంపై స్పందించేందుకు భారత ప్రధాన న్యాయమూర్తిగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన జస్టిస్ బీఆర్ గవాయ్ త్వరలోనే రాజ్యాంగ ధర్మాసనం ఏర్పాటు చేసే అవకాశం ఉంది.

అలాగే, రాజ్యాంగంలోని ఆర్టికల్ 200 గవర్నర్ అధికారాలను, బిల్లులకు ఆమోదం తెలపడం లేదా నిలిపివేయడం, రాష్ట్రపతి పరిశీలన కోసం బిల్లును రిజర్వ్ చేయడం వంటి విధానాలను వివరిస్తుందని రాష్ట్రపతి హైలైట్ చేశారు. అయితే, ఈ రాజ్యాంగ ఎంపికలను ఉపయోగించుకోవడానికి గవర్నర్‌కు ఎలాంటి గడువును ఆర్టికల్ 200లో పేర్కొనలేదని అన్నారు.

**సుప్రీంకోర్టును అడిగిన ప్రశ్నలివే..**

రాష్ట్రపతి, గవర్నర్‌కు కోర్టులు గడువు నిర్దేశిస్తాయా?.

రాజ్యాంగంలోని ఆర్టికల్ 200 కింద బిల్లును సమర్పించినప్పుడు గవర్నర్ ముందున్న రాజ్యాంగపరమైన



ఎంపికలేంటి?.

రాజ్యాంగంలోని 361వ అధికరణం, 200వ అధికరణం కింద గవర్నర్ చర్యలకు సంబంధించి న్యాయ సమీక్షపై పూర్తి నిషేధం విధిస్తుందా?

రాజ్యాంగంలోని ఆర్టికల్ 201 కింద రాష్ట్రపతి రాజ్యాంగ విచక్షణ వినియోగం న్యాయ సమ్మతమైనదా?

రాష్ట్రపతి లేదా గవర్నర్ అధికారాలను ఆర్టికల్ 142 కింద సుప్రీంకోర్టు తన సొంత అధికారాలతో ఎలా భర్తీ చేయగలదు?.

సుప్రీంకోర్టుకు ఉన్న ప్లీనరీ అధికారాలను రాష్ట్రాలు కేంద్రానికి వ్యతిరేకంగా దుర్వినియోగం చేస్తున్నాయా?.

ఆర్టికల్ 201 కింద రాష్ట్రపతి, ఆర్టికల్ 200 కింద గవర్నర్ రాజ్యాంగ విచక్షణాధికారం ఉపయోగించడం న్యాయబద్ధమేనా?.రాజ్యాంగంలో రాష్ట్రపతి అధికారాల మేరకు ఆర్టికల్ 143 కింద సుప్రీం కోర్టు సలహాను పొందడానికి లేదా గవర్నర్, రాష్ట్రపతి అనుమతి కోసం బిల్లును రిజర్వ్ చేయడం లేదా ఇతర విధంగా సుప్రీంకోర్టు అభిప్రాయం పొందడం అవసరమా? అని ప్రశ్నించారు.

# పాక్ దగ్గర ఉన్న అణుబాంబులను లాక్కోండి.. రాజ్‌నాథ్ సింగ్ విజ్ఞప్తి

**జమ్మూకాశ్మీర్:** ఆపరేషన్ సిందూర్ విజయవంతమైన తర్వాత రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ మొదటిసారి జమ్మూకాశ్మీర్‌కు వెళ్లారు. గురువారం అక్కడి పరిస్థితులను సమీక్షించారు. ఆర్మీకి సంబంధించిన 15 కాప్స్ హెడ్ క్వాటర్స్‌కు కూడా ఆయన వెళ్లారు. అక్కడ ఆర్మీ జవాన్లతో ముచ్చటించారు. ఈ సందర్భంగా ఉగ్రవాదంపై భారత్ చేస్తున్న పోరాటంపై కేంద్రమంత్రి మాట్లాడారు. బాధ్యత లేని.. మూర?మైన పాకిస్థాన్ లాంటి దేశం దగ్గర అణుబాంబులు ఉండటం మంచిది కాదని ఆయన అన్నారు. పాక్ దగ్గర ఉన్న అన్ని అణుబాంబులను



ఇంటర్ నేషనల్ అటామిక్ ఎనర్జీ ఏజెన్సీ స్వాధీనం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడుతూ.. ‘ఉగ్రవాదానికి.. ఉగ్రవాదులకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో అమరులైన జవాన్లకు శిరస్సు వంచి వందనం చేస్తున్నా. వారికి నివాళులు అర్పిస్తున్నా. గాయపడ్డ జవాన్లకు సెల్యూట్ చేస్తున్నా. వారు త్వరగా కోలుకోవాలని దేవుణ్ని ప్రార్థిస్తున్నా. పహల్గామ్ ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన అమయాకమైన పౌరులకూ నివాళులు అర్పిస్తున్నా. ఆపరేషన్ సిందూర్ ఉగ్రవాదులకు వ్యతిరేకంగా చేసిన అతి పెద్ద ఆపరేషన్. ఉగ్రవాదాన్ని అంతం చేయడానికి ఎంతవరకైనా వెళ్తాం. ఉగ్రవాదులకు ఆశ్రయం ఇవ్వడాన్ని పాకిస్థాన్ ఇకనైనా ఆపాలి. ఉగ్రవాదులే లక్ష్యంగా ఇండియన్ ఆర్మీ దాడులు చేసిందని ప్రపంచం మొత్తానికి తెలుసు. ఈ రోజుకూ ఉగ్రవాదానికి వ్యతిరేకంగానే పోరాటం చేస్తున్నాం. అణు బాంబు బెదిరింపులకు సైతం భయపడలేదు. పాకిస్థాన్ ఎంత చెత్తగా ఇండియాను బెదిరించిందో ప్రపంచం మొత్తం చూసింది. శ్రీనగర్ గడ్డమీద నుంచి ఓ ప్రశ్న లేవనెత్తుతున్నా. బాధ్యత లేని.. మూర?మైన దేశం చేతిలో అణుబాంబులు ఉండటం ఎంత వరకు మంచిది. ఇంటర్నేషనల్ అటామిక్ ఎనర్జీ ఏజెన్సీ ఆ బాంబులను స్వాధీనం చేసుకోవాలని’ అన్నారు.

## దేశ ప్రధానిని పొగిడితే తప్పేంటి?



**న్యూఢిల్లీ:** ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో భారత ప్రభుత్వం.. ఆపరేషన్ సిందూర్ తో పాకిస్తాన్ కు ముచ్చెమటలు పట్టించగా, దానిని కాంగ్రెస్ లోక్ సభ ఎంపీ శశిథరూర్ కొనియాడారు. ప్రత్యేకంగా ఇక్కడ ప్రధాని నరేంద్ర మోదీపై పొగడ్తల వర్షం కురిపించారు. దేశాన్ని మోదీ నడిపిస్తున్న తీరు అమోఘమంటూ కొనియాడారు. దీనిపై కాంగ్రెస్ మండిపడింది. శశిథరూర్ ‘లక్ష్మణ రేఖ’ దాటారంటూ విమర్శించింది. దీనిపై శశిథరూర్ తీవ్రంగా స్పందించారు. గురువారం ఆయన మాట్లాడుతూ.. ‘ ఇక్కడ భారత్, పాకిస్తాన్ ల మధ్య జరిగిన యుద్ధాన్ని ప్రత్యేక కోణంలో చూడాలి. నేను ఒక భారతీయుడిగా మాత్రమే ప్రధాని మోదీని పొగిడాను. ఇది నాకు చాలా గర్వంగా కూడా ఉంది. ఇది నా వ్యక్తిగతమైన అభిప్రాయం మాత్రమే. దీనికి పార్టీ నిర్ణయంతో పనేంటి?’ అంటూ ధ్వజమెత్తారు. ‘భారత్, పాకిస్తాన్ ల యుద్ధంపై నన్ను కొంతమంది అడిగారు. దీన్ని మీరు ఎలా చూస్తారు అని ప్రశ్నించారు. దీనిపై నాకు అవగాహన ఉంది కాబట్టి మాట్లాడా. ఇక్కడ నేను మాట్లాడింది అంతా క్లియర్ గానే ఉంది. ఒక భారతీయుడిగా నా వ్యక్తిగత అభిప్రాయాన్ని వ్యక్తం చేశాను. ఇక్కడ ప్రధాని మోదీని పొగిడితే పార్టీ అభిప్రాయం ఎలా అవుతుంది’ అని మీడియా అడిగిన ప్రశ్నకు సమాధానం చెప్పారు శశిథరూర్. కాగా, ఆపరేషన్ సిందూర్ లో భాగంగా ప్రధాని నరేంద్ర మోదీ చేపడుతున్న కార్యక్రమాలపై కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ పొగడ్తల వర్షం కురిపించారు. రెండు రోజుల క్రితం శశిథరూర్ మాట్లాడుతూ.. ప్రధాని మోదీ దేశాన్ని నడిపిస్తున్న తీరు అఘోఘమంటూ వ్యాఖ్యానించారు. ఆపరేషన్ సిందూర్ తో దాయాది పాకిస్తాన్ కు ఒక క్లియర్ మెస్సేజ్ పంపించారని అన్నారు. ఇక్కడ పాకిస్తాన్ ఏదో సాధించినట్లు చెప్పుకుంటున్న దానిని అస్సలు పట్టించుకోవాల్సి అవసరం లేదన్నారు. ఆపరేషన్ సిందూర్ తో పాకిస్తాన్ ఏం జరిగిందో అంతా చూశారన్నారు శశిథరూర్. భారత్, పాకిస్తాన్ ల మధ్య చోటు చేసుకున్న ఉద్రిక్తతను సమర్థవంతంగా తిప్పికొట్టారని, ఇందులో తమకు ఎటువంటి సందేహం లేదన్నారు శశిథరూర్. ఇక కోవిడ్ సమయంలో కూడా ప్రధాని మోదీ స్పందించిన తీరును ఈ సందర్భంగా శశిథరూర్ ప్రస్తావించారు.

## పీఓకేను అప్పగించకుంటే మరిన్ని యుద్ధాలు

పీఓకే అంశంపై కేంద్ర సామాజిక న్యాయ శాఖ మంత్రి రాందాస్ అథవాలే కీలక వ్యాఖ్యలు చేశారు. పీవోకేను భారత్‌లో విలీనం చేయాల్సిందేనని, ఒకవేళ పాకిస్థాన్ అందుకు అంగీకరించని పక్షంలో దానిని స్వాధీనం చేసుకునేందుకు మరిన్ని యుద్ధాలు తప్పవని ఆయన స్పష్టం చేశారు. ఆపరేషన్ సిందూర్



ను ప్రశంసించిన అథవాలే, ఈ ఆపరేషన్ ద్వారా భారత సైన్యం పాకిస్థాన్ ఆర్మీకి తగిన రీతిలో బుద్ధి చెప్పిందని అన్నారు. “పాకిస్థాన్ ను భారత్ గట్టిగా దెబ్బతీసింది. కాల్పుల విరమణ అనేది కొన్ని రోజులు మాత్రమే ఉంటుంది. మన సైన్యం దాయాది దేశానికి సరైన గుణపాఠం నేర్పింది. పాకిస్థాన్‌లో తలదాచుకున్న వంద మంది ఉగ్రవాదులను హతమార్చాం. ఈ ఆపరేషన్‌ను అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మధ్యవర్తిత్వంతో ముగించలేదు. పీవోకేను భారత్‌కు అప్పగించాలని, ఉగ్రవాద కార్యకలాపాలను తక్షణమే నిలిపివేయాలని పాకిస్థాన్ ముందు భారత్ స్పష్టమైన ప్రతిపాదనలు ఉంచింది” అని వివరించారు. కశ్మీర్ వివాదంలో మూడో వ్యక్తి ప్రమేయాన్ని అంగీకరించే ప్రసక్తే లేదని అథవాలే తేల్చిచెప్పారు. “తూటాకు తూటాతోనే సమాధానం చెప్పడమనేది భారత విధానం. పీవోకే భారత్‌లో అంతర్భాగమని గతంలో పార్లమెంటు వేదికగా కూడా నేను స్పష్టం చేశాను. ఒకవేళ పాకిస్థాన్ దానిని అప్పగించకపోతే, దాన్ని తిరిగి మన ఆధీనంలోకి తెచ్చుకోవడానికి మరిన్ని యుద్ధాలు చేయాల్సి ఉంటుంది” అని ఆయన పునరుద్ఘాటించారు. ప్రస్తుత సున్నితమైన పరిస్థితులను విపక్షాలు రాజకీయం చేయవద్దని కూడా అథవాలే హితవు పలికారు.

## టర్కీకి జామియా మిలియా ఇస్లామియా షాక్

పాకిస్థాన్‌కు టర్కీ బాహాటంగా మద్దతు తెలుపుతున్న నేపథ్యంలో భారత్?లో వ్యతిరేకత కొనసాగుతోంది. ఈ క్రమంలో ఢిల్లీలోని ప్రతిష్ఠాత్మక జామియా మిలియా ఇస్లామియా (జేఎంఐ) విశ్వవిద్యాలయం కీలక నిర్ణయం తీసుకుంది. టర్కీలోని వివిధ విద్యా సంస్థలతో గతంలో కుదుర్చుకున్న అవగాహన ఒప్పందాలను (ఎంఓయూ) నిలిపివేస్తున్నట్లు జేఎంఐ అధికారికంగా ప్రకటించింది. ఈ విషయాన్ని విశ్వవిద్యాలయ అధికార ప్రతినిధి ప్రొఫెసర్ సైమా సయీద్ జాతీయ మీడియాకు తెలియజేశారు. కొంతకాలం క్రితం, పాకిస్థాన్‌లోని ఉగ్రవాద స్థావరాలను లక్ష్యంగా చేసుకుని భారత్ చేపట్టిన ‘ఆపరేషన్ సిందూర్’ సమయంలో టర్కీ పాకిస్థాన్‌కు బహిరంగంగా మద్దతు పలికింది. ఈ చర్యపై భారతదేశంలో తీవ్ర ఆగ్రహం వ్యక్తమైంది. దీంతో ఢిల్లీలోని జేఎన్‌యూ టర్కీలోని ఇనొను యూనివర్సిటీతో కుదిరిన విద్యా ఒప్పందాన్ని తాత్కాలికంగా నిలిపివేసింది. ఇప్పుడు జేఎన్‌యూ బాటలోనే జామియా మిలియా ఇస్లామియా కూడా పయనించింది. ‘ఆపరేషన్ సిందూర్’ సమయంలో టర్కీ తన సైనిక విమానాలను, ఒక యుద్ధనౌకను పాకిస్థాన్‌కు పంపించిందని పెద్ద మొత్తంలో డ్రోన్లను కూడా సరఫరా చేసిందని వార్తలు వెలువడ్డాయి. ఈ ఆయుధాలను పాకిస్థాన్ భారత్‌పై ప్రయోగించినట్లు ఆధారాలు లభించాయి. భూకంపం సంభవించినప్పుడు మానవతా దృక్పథంతో భారత్ అందించిన సహాయాన్ని టర్కీ విస్మరించి పాకిస్థాన్‌కు మద్దతు పలకడం పట్ల దేశవ్యాప్తంగా తీవ్ర నిరసన వ్యక్తమైంది.

## అందుకే కులగణనకు ప్రధాని మోదీ అంగీకారం

**దర్భంగా:** దేశంలో అణగారిన వర్గాల నుంచి వ్యతిరేకత ఎదురవుతుందనే భయంతోనే ప్రధాని మోదీ కులగణనకు అంగీకరించారని లోక్‌సభలో ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ అన్నారు. వెనుకబడిన వర్గాల తరఫున పోరాడుతున్న ప్రతిపక్షానికి ప్రధాని భయపడ్డారని అన్నారు. బిహార్‌లోని దర్భంగాలో నిర్వహించిన సమావేశంలో మిథిలా యూనివర్సిటీ విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. తాను ఇక్కడికి రాకుండా అడ్డుకునేందుకు స్థానిక నేతలు, అధికారులు ఎంతో ప్రయత్నించారని అన్నారు. అన్ని అడ్డంకుల్నీ అధిగమించి వచ్చానని చెప్పారు. ఈ ఏడాది చివర్లో బిహార్ శాసనసభ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ఇప్పటి నుంచే ఎన్నికల వ్యూహాలను అమలు చేస్తోంది. అందులో భాగంగానే బిహార్‌లో యువతతో మమేకమయ్యేందుకు తలపెట్టిన ‘శిక్షా న్యాయ్ సంవాద్’ కార్యక్రమాన్ని రాహుల్ గాంధీ ప్రారంభించారు. ఈ సందర్భంగా మిథిలా యూనివర్సిటీ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. “ ఈ సమావేశాన్ని అడ్డుకునేందుకు అధికారపార్టీ నాయకులు, అధికారులు ఎంతో ప్రయత్నించారు. యూనివర్సిటీ గేటు బయటే నా కారును నిలిపివేశారు. అయినా, నేను వెనకడుగు వేయలేదు. నడుచుకుంటూ సభా వేదిక మీదికి చేరుకున్నాను. బిహార్ ప్రభుత్వం నన్ను ఎందుకు ఆపలేకపోయిందో తెలుసా? మీ అందరి అభిమానమే నన్ను ముందుకు నడిపించింది. ఇదే శక్తి నరేంద్ర మోదీని గద్దె దించుతుంది. ప్రతిపక్షాల డిమాండ్ మేరకే కులగణను మోదీ అంగీకరించారు. ఈ విషయం దేశ ప్రజలందరికీ తెలుసు” అని రాహుల్ అన్నారు. ఎన్డీయే ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం కాకుండా...అంబానీ, అదానీల కోసమే పని చేస్తోందని రాహుల్ విమర్శించారు.

Printed, Published & Owned by **SIRIKONDA MARIA,** Printed at ASHISH PUBLICATIONS H.No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020 and Published from H. No. 1-1-12/45/1, P.H.C. Colony, Adilabad - 504001, Telangana. Editor : **SIRIKONDA AUGUSTIN . RNI No.: APTEL/2013/52694.** E-mail: voodayam2007@gmail.com, Cell : 9247698676, 7075458621. Telefax. No. 040-27678676.